# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | TGTEL/25/A1737 | వాస్తవాలే వార్తలుగా..

04.11.2025 మంగళవారం Monday | సంపుటి (volume): 1 సంచిక (Issue): 132 | పేజీలు : 8 Pages : 8 | వెల రూ. 2.00 | Published from : Hyderabad Circulated to : Telangana



రిపోర్టర్లు కావలెను

జర్నలిజంలో ఆసక్తి ఉన్నవారికి నేటి సాక్షి ఆహ్వానం పలుకుతుంది.

తెలుగు రాష్ట్రాలలో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తి, అనుభవం ఉన్నవారు ఈ క్రింది నంబర్లకు కాల్ చేసి సంప్రదించగలరు.

9119949944

7897222788 - 7897222789




# రాజకీయ దురుద్దేశంతోనే ఎస్ఎల్‌బీసీ పడావు

- పదేళ్లలో పనులు చేయలేకపోయిన కేసీఆర్
- కమీషన్లు రావనే ప్రాజెక్టుపై అశ్రద్ధ
- ఇప్పుడేమో హరీష్ రావు అవాకులు చవాకులు
- ఎట్టి పరిస్థితుల్లోనూ టన్నెల్ పనులు పూర్తి చేస్తాం
- టన్నెల్ నిర్మాణపనులపై సీఎం రేవంత్ పరిశీలన

**రాజకీయ దురుద్దేశంతోనే కేసీఆర్ హయాంలో ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టు ను పక్కకు పెట్టారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తప్పులు చేసి.. అప్పులు చేసి దోపిడీ చేశారనే కారణంతోనే ప్రజలు బీఆర్ఎస్‌ని పక్కన బెట్టారని ఆరోపించారు. ఈ ప్రాజెక్టు పూర్తి చేయకపోతే తెలంగాణ ప్రజలు బీఆర్ఎస్ నేతలని క్షమించరని హెచ్చరించారు.**

**నాగర్‌కర్నూల్, నవంబర్ 3:** ఎట్టి పరిస్థితుల్లోనైనా ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌ని తమ ప్రభుత్వంలో పూర్తి చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఎస్ఎల్‌బీసీ విష యం లో తమ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్‌రావు చిల్లర మాటలు మానుకోవాలని హితవు పలికారు. నాగర్‌క ర్నూల్ జిల్లాలోని ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రాంతంపై సీఎం రేవంత్‌రెడ్డి జియో ఫిజికల్ సర్వే నిర్వహించారు. ఎస్ ఎల్‌బీసీ టన్నెల్‌ను పూర్తి చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని ముఖ్యమంత్రి అన్నారు. ఈ ప్రా జెక్టు 1983లో మంజూరైందని, ఇప్పటికీ పూర్తికాక పోవడం బాధాకరమని చెప్పారు. నాగర్‌కర్నూల్ జిల్లా మన్నేవారిపల్లెలో పర్యటించిన సీఎం..

మిగతా 2 లో

# మృత్యుఘోష

## చేవెళ్ల వద్ద ఆర్టీసీ బస్సును ఢీకొన్న టిప్పర్

## ప్రమాదంలో 20మంది మృతి

- పులువురికి తీవ్ర గాయాలు
- ఆస్పత్రికి క్షతగాత్రుల తరలింపు
- మృతుల సంఖ్య పెరిగే అవకాశం





**రంగారెడ్డి జిల్లాలో సోమవారం వేకువ జామున ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. చేవెళ్ల వద్ద ఆర్టీసీ బస్సును కంకర లోడ్‌తో వెళ్తున్న టిప్పర్ లారీ ఢీ కొట్టి బోల్తా పడిపోయింది. ఈ ఘటనలో 20 మంది మృతి చెందినట్లు తెలుస్తుండగా, 19మంది మరణించారని రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించారు. క్షతగాత్రులకు చికిత్స అందుతుండగా.. వాళ్లలో పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉండనున్నట్లు తెలుస్తున్నది.**

## ప్రమాద ఘటనపై సీఎం దిగ్భ్రాంతి

తక్షణ సహాయక చర్యలకు ఆదేశం



..2లో

**రంగారెడ్డి, నవంబర్ 3:** రంగారెడ్డి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. తాండూరు డిపోనకు చెందిన ఆర్టీసీ బస్సును కంకర లోడుతో వెళ్తున్న లారీ ఢీకొట్టింది. చేవెళ్ల మండలం మిర్జాగూడ సమీపంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో 20 మంది మృతి చెందగా.. 20 మంది తీవ్రంగా గాయడ్డారు. బస్సుపై కంకర లోడు పడిపోవడంతో పలువురు ప్రయాణికులు దానికింద కూరుకుపోయారు. మృతుల్లో 10 మంది మహిళలు, 8 మంది పురుషులు, ఒక చిన్నారి ఉన్నారు. ప్రమాద సమయంలో ప్రయాణికుల ఆర్తనాదాలతో ఆ ప్రాంతం హృదయ విదారకంగా మారింది. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని మూడు జేసీబీల సాయంతో సహాయక చర్యలు చేపట్టారు. కంకరలో కూరుకుపోయిన వారిని బయటకు తీసారు. క్షతగాత్రులను చేవెళ్ల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశముంది. 14 మృతదేహాలకు చేవెళ్ల ప్రభుత్వాసుపత్రిలో పోస్టుమార్టం పూర్తయినట్లు మంత్రి

మిగతా 2 లో

## రాజస్థాన్‌లో మరో ఘోర రోడ్డు ప్రమాదం

తాగి ట్రక్ నడిపిన డ్రైవర్ ప్రమాదంలో 10మంది దుర్మరణం



04

## దయనీయంగా పత్తిరైతుల పరిస్థితి

**తేమ పేరుతో మోసం చేస్తున్నారు**

**జిల్లా పర్యటనలో కవిత విమర్శలు**

రాష్ట్రంలో పత్తి రైతుల పరిస్థితి దయనీయంగా ఉందని.. తేమ పేరిట రైతులను మోసం చేస్తున్నారని తెలంగాణ జాగృతి అధ్య క్షురాలు కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు.



03

## పత్తి కొనుగోళ్లలతో నిబంధనలు మార్చాలి




కేంద్రమంత్రికి మంత్రి తుమ్మల నాగేశ్వరావు లేఖ

02



## స్థానిక సంస్థల ఎన్నికల కేసు 24కు విచారణ వాయిదా



## ఆదిలాబాద్‌లో ఎయిర్‌పోర్టు

- 700 ఎకరాల భూసేకరణకు ప్రభుత్వం అనుమతి
- ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ ఆదేశాలు

03

## తుపాకీతో కాల్చుకొని కానిస్టేబుల్ ఆత్మహత్య

**బెట్టింగ్ గేమ్స్ వ్యసనమే కారణం**

**సంగారెడ్డిలో విషాదం**

03

సంగారెడ్డి జిల్లా మహబూబ్ సాగర్ చెరువు కట్ట వద్ద సందీప్ అనే కానిస్టేబుల్ తుపాకీతో కాల్చుకొని బలవన్మరణానికి పాల్పడ్డారు. ఆయన ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్సే కారణంగా తెలుస్తోంది.





## సైబర్ నేరాల పట్ల సుప్రీంకోర్టు ఆందోళన

బాధితులు సుమారు 3000 కోట్లు కోల్పోవడం దారుణం

డిజిటల్ అరెస్టు కేసుల్లో కఠిన శిక్షలు విధించాల్సిందే

**డిజిటల్ అరెస్టు కేసుల్లో కఠిన శిక్షలు విధించాల్సిన అవసరం ఉందని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. చాలా విస్తృత స్థాయిలో జరుగుతున్న సైబర్ నేరాల పట్ల అత్యున్నత న్యాయస్థానం షాక్ వ్యక్తం చేసింది. డిజిటల్ అరెస్టు కేసుల్లో బాధితులు సుమారు 3000 కోట్లు కోల్పోవడం పట్ల కోర్టు ఆందోళన వ్యక్తం చేసింది.**

4



## భారత ఆడబిడ్డలు గెలిచి చూపారు

- వారిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా
- బాహుబలి ప్రయోగంతో ఇస్రో ఘనత
- ఇరువురికి అభినందనలు తెలిపిన మోడీ

5



# రాజకీయ దురుద్దేశంతోనే ఎస్ఎల్‌బీసీ పడావు

మొదటి పేజీ తరువాయి

హెలీ మాగ్నటిక్ సర్వేకు సిద్ధంగా ఉన్న సర్వే హెలికాప్టర్, అధునాతన పరికరాలను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. టన్నెల్ బోర్ మిషన్‌తో పనులు చేయడం కష్టంగా మారిందని, పనులపై భారత రాష్ట్ర సమితి నాయకులు రాజకీయం చేయడం తగదని అన్నారు. ఎన్ని అవాంతరాలు ఎదురైనా.. టన్నెల్ పనులు పూర్తి చేసి తీరుతామని స్పష్టం చేశారు. ప్రాజెక్టు మంజూరు చేసినప్పుడు టన్నెల్ పనుల అంచనా విలువ రూ.1,968 కోట్లు. రెండు దశాబ్దాలుగా సాగుతున్న టన్నెల్ పనుల్లో ఎన్నో అవాంతరాలు ఎదురయ్యాయి. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడేనాటికి 30 కిలోమీటర్ల టన్నెల్ నిర్మాణం పూర్తయింది. కేసీఆర్ ప్రభుత్వం పదేళ్లలో మిగతా 10కి.మీ టన్నెల్ పూర్తి చేయలేదు. పెద్దగా కమీషన్లు రావని ఈ ప్రాజెక్టును పక్కకు పెట్టారు. ఏపీలో జగన్ ప్రభుత్వం పోతిరెడ్డిపాడును విస్తరిస్తుంటే కేసీఆర్ చూస్తూ ఊరుకున్నారు. రూ.2 వేల కోట్లు ఖర్చు చేసి ఉంటే ఉమ్మడి నల్గొండ జిల్లాలకు నీరు అందేది. ఈ ప్రాజెక్టు పూర్తయితే.. కాంగ్రెస్ ప్రభుత్వానికి మంచిపేరు వస్తుందనే దురుద్దేశంతో పట్టించుకోలేదు. కృష్ణా నది మీద చేపట్టిన అన్ని ప్రాజెక్టులను కేసీఆర్ నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. గత పదేళ్లలో సాగునీటి ప్రాజెక్టు కాంట్రాక్టర్లకు కేసీఆర్ ప్రభుత్వం రూ.1.86 లక్షల కోట్లు చెల్లించింది. ఆ మొత్తంలో కాళేశ్వరం కాంట్రాక్టర్లకే రూ.1.06 లక్షల కోట్లు చెల్లించారు. గత పదేళ్లలో ఏపీ ప్రభుత్వం కృష్ణా నదిపై ఎన్నో ప్రాజెక్టులు చేపట్టి పూర్తి చేసింది. తెలంగాణలో మాత్రం కేసీఆర్ ప్రభుత్వం కృష్ణానదిపై ప్రాజెక్టులు పూర్తి చేయలేదని రేవంత్‌రెడ్డి అన్నారు.గత పదేళ్లలో ఏ ప్రాజెక్టునూ కేసీఆర్ పూర్తి చేయలేదని మండిపడ్డారు. ఇప్పుడు ఆయా ప్రాజెక్టులపై ఏపీ అభ్యంతరం చెబుతోందని పేర్కొన్నారు. కేసీఆర్ నిర్వాకం వల్లే ఆంధ్రప్రదేశ్‌కు అలుసైపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్‌కు చిత్తశుద్ధి ఉండి ఉంటే టన్నెల్ పనులు ఎప్పుడో పూర్తయ్యేవని చెప్పుకొచ్చారు. ఎస్ఎల్‌బీసీని గత కేసీఆర్ ప్రభుత్వం గాలికొదిలేసిందని ధ్వజమెత్తారు. కమిషన్లు రావని మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు ఎస్ఎల్‌బీసీని పట్టించుకోలేదని ఫైర్ అయ్యారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో 10 కిలోమీటర్లు కూడా టన్నెల్ పనులు పూర్తికాలేదని చెప్పుకొచ్చారు. టన్నెల్ పూర్తి చేస్తే కాంగ్రెస్‌కు పేరొస్తుందనే కారణంతోనే గాలికొదిలేశారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 30 టీఎంసీల తరలింపు, 3 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో 1983లో ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టు మంజూరైందని గుర్తుచేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2004లో దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఎస్ఎల్‌బీసీ టన్నెల్-1, టన్నెల్-2 పనులను ప్రారంభించారని చెప్పుకొచ్చారు. రూ.1968 కోట్లతో టెండర్లు పిలిచారని గుర్తుచేశారు. ఈ దేశంలోనే తొలిసారిగా ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌కు టన్నెల్ బోర్ మిషన్‌ని ఉపయోగించారని వివరించారు. 2014 వరకు కిలోమీటరు వరకు టన్నెల్ పనులు పూర్తి అయ్యాయని తెలిపారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత కేసీఆర్ హయాంలోని పదేళ్లలో పది కిలోమీటర్ల వరకు కూడా ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. ఇప్పుడు తమ ప్రభుత్వంలో గ్రావిటీ ద్వారా నల్గొండకు నీళ్లు తీసుకెళ్లాలను కుంటే అడ్డంకులు సృష్టిస్తున్నారని మండిపడ్డారు. ప్రపంచంలో 40 కిలోమీటర్ల టన్నెల్ ఎక్కడా లేదని చెప్పుకొచ్చారు. ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టు పూర్తయితే తెలంగాణకు ఆ రికార్డు దక్కుతుందని ఉద్ఘాటించారు. ఆనాడు రూ.2 వేల కోట్ల ఖర్చుతో ఈ ప్రాజెక్టు పూర్తయ్యేదని స్పష్టం చేశారు. ఇప్పుడు పెరిగిన అంచనాలతో రూ.4600 కోట్ల మేర ఖర్చవుతోందని తెలిపారు. కేసీఆర్ హయాంలో ఈ ప్రాజెక్టును పూర్తి చేయకపోవడమే కాదని.. కృష్ణా నదిపై ఏ ఒక్క ప్రాజెక్టును కూడా పూర్తి చేయకుండా నిర్లక్ష్యం చేశారని ధ్వజమెత్తారు. కేసీఆర్ పదేళ్లలో రూ.1.86 లక్షల కోట్లు కాంట్రాక్టర్లకు ఇచ్చారని ఫైర్ అయ్యారు. అందులో రూ.1.5 లక్షల కోట్లు కాళేశ్వరం కోసమే ఖర్చు చేశారని మండిపడ్డారు. కృష్ణాలో తెలంగాణ వాటాని మనం తీసుకోకపోవడం వల్ల ఆ నీటిని ఆంధ్రప్రదేశ్ తరలించుకుపోతోందని చెప్పుకొచ్చారు. 299 టీఎంసీలు చాలని ఆనాడు హరీశ్‌రావు సంతకం పెట్టి వచ్చారని ధ్వజమెత్తారు. తెలంగాణ వాటా మనకు దక్కాల్సిందేనని ట్రిబ్యునల్‌లో ఈ విషయంపై తాము వాదనలు వినిపిస్తూ ఒక కొలిక్కి తీసుకొస్తున్నామని వివరించారు. ఇంత తక్కువ ఖర్చుతో 30 టీఎంసీల నీటిని తీసుకెళ్లే ప్రాజెక్టు దేశంలో ఎక్కడా లేదని స్పష్టం చేశారు. తాము అధికారంలోకి వచ్చాక ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టు పనులు మొదలు పెట్టామని తెలిపారు. అయితే, ఈ పనుల నేపథ్యంలో దురదృష్టవశాత్తూ 8 మంది కార్మికులు చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు బాధ ఉన్నా.. ఆ కుటుంబాలను ఆదుకుని పనులు పూర్తి చేసేందుకు ప్రయత్నం చేస్తున్నామని చెప్పుకొచ్చారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఆర్మీలో ఉన్న పరిచయాలతో ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ముంపునకు గురవుతున్న మర్లపాడు, కేశ్యతండా, నక్కలగండి తండా ప్రజలను ఆదుకుని, డిసెంబర్ 31వ తేదీలోగా సమస్యలని పరిష్కరిస్తామని మాటిచ్చారు. ఇప్పుడు కాకపోతే ఈ ప్రాజెక్టును ఇంకెప్పుడూ పూర్తి చేసుకోలేమని చెప్పుకొచ్చారు. ఎన్ని అడ్డంకులు వచ్చినా పరిష్కరించి ఈ ప్రాజెక్టు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టు పూర్తి చేసుకోకపోతే నల్గొండ, మహబూబ్‌నగర్ జిల్లాల ప్రజలకు తీరని నష్టం కలుగుతుందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# పత్తి కొనుగోళ్లలతో సీసీఐ నిబంధనలు మార్చాలి

**హైదరాబాద్, నవంబర్ 3:** పత్తి కొనుగోళ్లలో సీసీఐ విధించిన నిబంధనలు మార్చాలని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్రాన్ని కోరారు. ఎకరాకు 7 క్వింటాళ్ల పత్తి మాత్రమే కొనుగోలు చేయాలన్న సీసీఐ కొత్త నిబంధన నేపథ్యంలో కేంద్ర జౌళిశాఖ మంత్రి గిరిరాజ్‌సింగ్, సీసీఐ సీఎండీ లలిత్‌కుమార్ గుప్తాకు లేఖ రాశారు. సాధారణంగా ఇప్పటి వరకు ఎకరాకు 12 క్వింటాళ్ల పత్తి కొనుగోలు చేస్తుండగా.. ఎకరాకు 11.74 క్వింటాళ్ల వరకు పత్తి దిగుబడులు ఉన్నట్లు జిల్లా కలెక్టర్ల నివేదిక ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం డిక్లరేషన్ ఇచ్చిందని ఆ లేఖలో ప్రస్తావించారు. ఈ ఏడాది అధిక వర్షాల వల్ల పత్తి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. ఈ నేపథ్యంలో సీసీఐ తీసుకొచ్చిన కొత్త నిబంధన పత్తి రైతులకు నష్టం చేసేలా ఉంది. తేమ శాతం విషయంలో 20శాతం వరకు ఉన్నా సరే పత్తి పంట సీసీఐ కొనుగోలు చేయాలి. కపాస్ కిసాన్ యాప్‌పై అవగాహన లేకపోవడం వల్ల కూడా పత్తి రైతులకు ఇబ్బందులు తలెత్తాయి. రాష్ట్ర రైతాంగ ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకుని 7 క్వింటాళ్ల నిబంధన ఎత్తి వేసి పాత పద్ధతిలో పత్తి కొనుగోళ్లు చేయాలి. జిన్నింగ్ మిల్లర్ల సమస్యలను కూడా వెంటనే పరిష్కరించాలని మంత్రి తుమ్మల కేంద్రానికి రాసిన లేఖలో పేర్కొన్నారు.

# చేవెళ్ల వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

మొదటి పేజీ తరువాయి

దామోదర రాజనర్సింహ వెల్లడించారు. క్షతగాత్రుల్లో ఐదుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు చెప్పారు. టీఎస్ 34 టీఏ 6354 నంబరు గల ఆర్టీసీ బస్సు తాండూరు నుంచి హైదరాబాద్ వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. తాండూరులో ఉదయం 4.40 గంటలకు బస్సు బయల్దేరింది. అక్కడ 30 మందికి పైగా ఉద్యోగులు, కళాశాలలకు వెళ్లే ఉద్యోగులు ఎక్కారు. మొత్తంపై బస్సులో సుమారు 72 మంది ప్రయాణికులు ఉన్నారు. విద్యార్థులు హైదరాబాద్‌లోని పలు కళాశాలల్లో చదువుతున్నట్లు సమాచారం. ఆదివారం సెలవు కావడంతో ఇళ్లకు వెళ్లి.. తిరిగి నగరానికి వస్తుండగా ఈ ఘటన జరిగింది. రోడ్డు ప్రమాదంతో హైదరాబాద్-బీజాపూర్ హైవేపై భారీగా ట్రాఫిక్‌జామ్ అయింది. ఈ ఘటనతో చేవెళ్ల-వికారాబాద్ మార్గంలో పెద్ద ఎత్తున వాహనాలు నిలిచిపోయాయి. ఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఇప్పటి వరకు 15 మంది ప్రయాణికులతో పాటు బస్సు కండక్టర్ రాధను పోలీసులు రక్షించారు. కండక్టర్‌కు గాయాలు కావడంతో ఆమెను ఆస్పత్రికి తరలించారు. సహాయక చర్యలు జరుగుతున్న సమయంలో చేవెళ్ల సీఐ భూపాల్ శ్రీధర్‌పైకి జేసీబీ ఎక్కడంతో ఆయన ఎడమ కాలికి గాయమైంది. సీఐను చేవెళ్ల ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. ఆర్టీసీ బస్సు, టిప్పర్ ఢీ కొనడంతో బస్సులోకి టిప్పర్ దూసుకెళ్ళింది. ఈ ప్రమాదంజరిగినప్పుడు బస్సులో 70 మంది ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. ప్రమాదం జరగటంతో సీట్లలోనే వీరు ఇరుక్కుపోయారు. టిప్పర్ లోని కంకర బస్సులో పడడంతో ముందు వరుసలో ఉన్న 5 సీట్లు డ్యామేజ్ అయ్యాయి. అయితే ఈ ప్రమాదంలో మృతి చెందిన వారి సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. కాగా ఇప్పటికే ఈ ప్రమాదంలో బస్సులో ఇరుక్కుపోయి.. గాయపడిన 15 మందిని స్థానిక ఆసుపత్రికి తరలించారు. ఇంకా సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ప్రమాదానికి గురైన బస్సు తాండూరు నుండి హైదరాబాద్ వెళ్తుండగా చేవెళ్ల మండలం మిర్జాగూడ దగ్గర రోడ్డు ప్రమాదం జరిగింది. దీంతో చేవెళ్ల-వికారాబాద్ మార్గంలో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఇటీవల జరిగిన కర్నూల్ బస్సు ప్రమాదంలో 19 మంది సజీవ దహనం అయిన ఘటన మరువకముందే.. ఈ ఘటన జరగడం రాష్ట్రంలో విషాదాన్ని నింపింది. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం మిర్జాగూడ సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాద దృశ్యాలు పలు హృదయాలను కలిచివేస్తున్నాయి. వాహనాలు వేగంగా ఒకదానికొకటి ఢీ కొనడంతో మృతదేహాలు చెల్లాచెదురుగా పడ్డాయి. ఈ ప్రమాదంలో ఇప్పటివరకు 20 మంది మృతి చెందారు. మరికొంత మంది తీవ్రంగా గాయపడ్డారు. మృతుల్లో బస్సు, లారీ డ్రైవర్లు సహా 10 మంది పురుషులు, 9 మంది మహిళలు, ఒక చిన్నారి ఉన్నారు. ఘటన సమయంలో ప్రయాణికుల ఆర్తనాదాలు చేయడం గుండెను పిండేసేవిగా ఉన్నాయి. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని మూడు జేసీబీల సాయంతో సహాయక చర్యలు చేపట్టారు.



## ప్రమాద ఘటనపై సీఎం రేవంత్ దిగ్భ్రాంతి

చేవెళ్ల మండలంలో జరిగిన రోడ్డు ప్రమాదంపై సీఎం రేవంత్ రెడ్డి విచారం వ్యక్తం చేశారు. ఘటనపై దిగ్భ్రాంతి చెందారు. అధికారులు వెంటనే అక్కడికి చేరుకొని, అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు ఎప్పటికప్పుడు తెలియజేయాలని రేవంత్ రెడ్డి తెలిపారు. బస్సు ప్రమాదంలో గాయపడిన వారందరినీ వెంటనే హైదరాబాద్‌కు తరలించి మెరుగైన వైద్య చికిత్స అందించేలా ఏర్పాట్లు చేయాలని డీజీపీలను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. అందుబాటులో ఉన్న మంత్రులు వెంటనే ప్రమాద సంఘటనకు చేరుకోవాలని పేర్కొన్నారు. సహాయక చర్యలను ముమ్మరం చేయాలని, అందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కు సీఎం సూచించారు. ప్రమాదంపై టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. చేవెళ్ళలో జరిగిన రోడ్డు ప్రమాదంపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. గాయపడ్డవారికి తగిన వైద్య చికిత్సలు చేయాలని సూచించారు. అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మృతులకు మహేష్ కుమార్ గౌడ్ ప్రగాఢ సంతాపం తెలియజేశారు.



## బస్సు ప్రమాద ఘటనపై కేసీఆర్ దిగ్భ్రాంతి

బస్సు ప్రమాద ఘటనపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వారి కుటుంబాలకు సంతాపాన్ని ప్రకటించారు. మరణించిన వారి కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవడంతో పాటు గాయపడిన ప్రయాణికులకు మెరుగైన వైద్య సదుపాయం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. మృతుల కుటుంబాలకు కేసీఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం ఖానాపూర్ స్టేజి వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై కేటీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తాండూర్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు, టిప్పర్ ఢీకొన్న ఈ దుర్ఘటనలో 20 మంది ప్రయాణికులు మృతి చెందడం, పలువురు తీవ్రంగా గాయపడటం పట్ల ఆయన సంతాపం తెలిపారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. గాయపడిన వారికి మెరుగైన వైద్య సాయం అందించాలని, మృతుల కుటుంబాలను, గాయపడిన వారిని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. చేవెళ్ల ఘోర రోడ్డు ప్రమాదంలో 20 మందికి పైగా మృతి చెందడం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని తెలిపారు. ప్రమాదంలో గాయపడిన ప్రయాణికులకు ప్రభుత్వం వెంటనే మెరుగైన వైద్యం అందించాలని.. మృతుల కుటుంబాలను ఆదుకోవాలని కోరారు.

## చంద్రబాబు, లోకేశ్ తీవ్ర సంతాపం

**అమరావతి,నవంబర్3:** రంగారెడ్డి జిల్లాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఐటీ,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన తమను కలచివేసిందన్నారు. ప్రమాదంపై స్పందిస్తూ... మృతులకు సంతాపం ప్రకటించారు. ఈ ప్రమాదం తీవ్రంగా కలిచివేసిందని.. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా సీఎం, మంత్రి తెలిపారు. 'తెలంగాణ రాష్ట్రం రంగారెడ్డి జిల్లాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో పలువురు ప్రయాణికుల మృతి తీవ్రంగా కలచివేసింది. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. తీవ్ర గాయాలతో ఆస్పత్రిలో చేరిన ప్రయాణికులు త్వరగా కోలుకోవాలని భగవంతుణ్ని ప్రార్థిస్తున్నాను' అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు ట్వీట్ చేశారు.

# ప్రమాద ఘటనపై ప్రజల ఆగ్రహం

## ఎమ్మెల్యే కాలె యాదయ్యను నిలదీసిన జనం

**రంగారెడ్డి, నవంబర్ 3:** చేవెళ్ల మండలంలో భారీ రోడ్డు ప్రమాదం జరిగిన విషయం తెలిసిన వెంటనే స్థానిక ఎమ్మెల్యే కాలయ్య సంఘటనా స్థలానికి చేరుకున్నారు. అయితే ఎమ్మెల్యే కాలె యాదయ్యకు నిరసన సెగ తగిలింది. బస్సు ప్రమాదం జరిగిన చాలా సమయం తరువాత ఎమ్మెల్యే ఘటనా స్థలానికి చేరుకోవడంతో.. ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్డు విస్తరణ పనులు ఎందుకు చేపట్టడం లేదని ఎమ్మెల్యేను నిలదీశారు. అనేకసార్లు రోడ్డు విస్తరణ చేయాలని చెప్పినా నిర్లక్ష్యం చేశారని స్థానిక ప్రజలు ఆందోళనకు దిగారు. స్థానికులు నిరసన తెలపడంతో ఘటన స్థలం నుంచి ఎమ్మెల్యే కాలె యాదయ్య వెళ్లిపోయారు. ఈ రోడ్డు ప్రమాదం హృదయాలను కలిచివేస్తుంది. బస్సు, టిప్పర్ వేగంగా ఒకదానికొకటి ఢీ కొనడంతో మృతదేహాలు చెల్లాచెదురుగా పడ్డాయి. ఈ ప్రమాదంలో ఇప్పటివరకు 20 మంది మృతి చెందారు. మరికొంత మంది తీవ్రంగా గాయపడ్డారు.



మృతుల్లో బస్సు, లారీ డ్రైవర్లు సహా 10 మంది పురుషులు, 9 మంది మహిళలు, ఒక చిన్నారి ఉన్నారు. ఘటన సమయంలో ప్రయాణికుల ఆర్తనాదాలు చేయడం గుండెను పిండేసేవిగా ఉన్నాయి. పోలీసులు, అధికారులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.

# ముగ్గురు అక్కాచెల్లెళ్లు ప్రమాదంలో దుర్మరణం

## ఎల్లయ్యగౌడ్ కుటుంబంలో తీవ్ర విషాదం

**రంగారెడ్డి, నవంబర్ 3:** రంగారెడ్డి జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదం ఓ కుటుంబంలో అంతులేని విషాదం నింపింది. వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలోని గాంధీనగర్‌కు చెందిన ఎల్లయ్య గౌడ్ ముగ్గురు కుమార్తెలు ఈ ప్రమాదంలో మృతిచెందారు. అక్కాచెల్లెళ్లు



తనూష, సాయి ప్రియ, నందిని మృతిచెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. హైదరాబాద్‌లోని కోఠి మహిళా కళాశాలలో చదువుతున్న ముగ్గురూ.. గత నెల 15న జరిగిన ఓ పెళ్లివేడుకలో సందడిగా గడిపారు. తల్లిదండ్రులతో పాటు బంధువులు ఘటనాస్థలికి చేరుకుని కన్నీరుమున్నీరయ్యారు. ఎల్లయ్యగౌడ్ డ్రైవర్‌గా పనిచేస్తూ పిల్లల్ని చదివించారు. ఆయనకు నలుగురు కుమార్తెలు. ఒక కుమార్తెకు వివాహం కాగా.. మిగిలిన ముగ్గురు కుమార్తెలు సోమరవాం జరిగిన రోడ్డు ప్రమాదంలో విగత జీవులుగా మారడంతో ఆ కుటుంబం, బంధువులు శోకసంద్రంలో మునిగిపోయారు. మరోవైపు యాలాల మండలం లక్ష్మీనారాయణపూర్‌కు చెందిన అఖిలరెడ్డి అనే యువతి కూడా ఇదే ప్రమాదంలో చనిపోయారు. ఎంబీఏ చదువుతున్న కుమార్తె మృతితో అఖిల తల్లి, కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు. ఘటనాస్థలానికి వచ్చి బోరున విలపించారు.

# అంతా క్షణాల్లో జరిగిపోయి

## బస్సు ప్రమాద ఘటనపై కండక్టర్ రాధ

**రంగారెడ్డి, నవంబరు 3:** చేవెళ్ల బస్సు ప్రమాదంలో ప్రాణాలతో బయటపడ్డ బస్సు కండక్టర్ రాధ ఆ భయానక ఘటనను కన్నీళ్లతో గుర్తుచేసుకున్నారు. కండక్టర్ రాధ మాట్లాడుతూ.. అంతా క్షణాల్లో జరిగిపోయిందన్నారు. టిప్పర్ చాలా వేగంగా వస్తున్నదని నేను, మా డ్రైవర్ గమనించాము. డ్రైవర్ బస్సును కిందకు తిప్పే ప్రయత్నం చేశాడు.. అలా చేయకపోయి ఉంటే ఇంకా ఎక్కువ మంది ప్రాణాలు కోల్పోయేవారని చెప్పారు. చిట్టేపల్లి దగ్గర ఒక మహిళ బస్సులో ఎక్కింది. వికారాబాద్ దగ్గర ముగ్గురు పోలీసులు ఎక్కారు, తరువాత వారు దిగిపోయారు. అందరూ సంతోషంగా తమ పనులకెళ్లడానికి బయల్దేరారు. ఒక్క క్షణంలోనే అంతా చిధ్రం అయిపోయింది. ఆ తర్వాత ఏమైందో గుర్తులేదని అన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే వెనుక వస్తున్న వాహనాలు, జేసీబీ బృందాలు సహాయ చర్యల్లో పాల్గొన్నాయని, బస్సు, టిప్పర్ వాహనాలను పక్కకు తొలగించి గాయపడిన వారిని బయటకు తీయడం జరిగినట్లు రాధ వివరించారు.

# రాష్ట్రపతి, ప్రధాని సంతాపం

## మృతుల కుటుంబాలకు 2లక్షల సాయం ప్రకటన

**న్యూఢిల్లీ, నవంబరు 3:** తెలంగాణలోని చేవెళ్లలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. క్షతగ్రాతులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. మృతుల కుటుంబాలకు రూ.2 లక్షలు, గాయపడిన వారికి రూ.50 వేల చొప్పున ఆర్థిక సాయం అందించనున్నట్లు ప్రధాని తెలిపారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం మిర్జాగూడ సమీపంలో చోటుచేసుకున్న ఘోర రోడ్డు ప్రమాదంలో 19 మంది మృతి చెందారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
మంగళవారం
4 నవంబర్ 2025
కరీంనగర్


# స్పీడ్ కంట్రోల్ అమలుపై దృష్టి సారించాలి

- చేవెళ్ల ప్రమాదంలో ఇరుకు రోడ్డు కూడా ఓ కారణం
- అతివేగం కూడా ప్రమాదాలకు కారణం అవుతోంది
- అధికారులతో సమీక్షించిన మత్రి పొన్నం



**హైదరాబాద్,నవంబరు 3:** చేవెళ్ల వద్ద జరిగిన బస్సు ప్రమాదంలో రెండు వాహనాలకు ఫిట్‌నెస్ సర్టిఫికెట్ ఉన్నప్పటికీ.. ఇరుకు రోడ్డు, డివైడర్ లేకపోవడం ప్రమాదానికి ఒక కారణంగా తోస్తున్నదని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ప్రమాద. తీవ్రత కూడా అధికంగా ఉందన్నారు. అలాగే వాహనాల స్పీడ్ లాక్ ఎంత వరకు అమలవుతుందో చూడాలని అధికారులకు సూచించారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్లలో బస్సు దుర్ఘటన నేపథ్యంలో తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. వరుస ప్రమాదాలు, నివారణా చర్యలపై జూమ్ వేదికగా నిర్వహించిన ఈ కీలక భేటీలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, రవాణా శాఖ కమిషనర్ ఇలంబర్తి , జేటీసీలు, డీటీసీలు, ఇతర రవాణాశాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులకు ఆయన పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. వాహనదారులు నిబంధనలు ఉల్లంఘిస్తే ట్రిపుల్ పెనాల్టీ వేయాలి. రవాణాశాఖ అధికారులు ఎన్‌ఫోర్స్‌మెంట్ సీరియస్‌గా, క్రియాశీలంగా ఉండాలి. లారీలు ఇసుక, దస్టును తరలిస్తే.. టార్పాలిన్లు కప్పి ఉంచాలి. రైతులు ధాన్యం తరలింపు వాహనాలపై వేధింపులకు పాల్పడొద్దు. వాణిజ్య, సరుకు రవాణా, ప్రయాణికుల వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని అధికారులకు సూచించారు. ఘటన జరిగినప్పుడే దాడులు చేయడం కాదు.. నిరంతరం కార్యాచరణ ప్రణాళిక ఉండేలా కఠినంగా వ్యవహరించాలి. రవాణాశాఖ పట్ల ప్రజలు, ప్రభుత్వంలో గౌరవం పెంపొందించేలా ఉద్యోగులు పనిచేయాలి. సమర్థంగా పనిచేయండి.. నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు. అధికారులు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికతో ప్రతి జిల్లాలో కఠినంగా వ్యవహరిస్తే రోడ్డు ప్రమాదాలను నియంత్రించవచ్చు. డీటీసీ, ఆర్టీవోలు ఇతర రవాణా శాఖ అధికారులు ఒక్కో జిల్లాలో మూడు బృందాలుగా ఏర్పాటు చేసుకొని నిరంతరం పర్యవేక్షించాలి. నిబంధనలు పాటించని స్లీపర్ బస్సులు, అందులో కార్గో సరుకులు తరలిస్తే కఠినంగా వ్యవహరించండి. స్కూల్ బస్ ఫిట్‌నెస్, హైర్ బస్ ఫిట్‌నెస్, ట్రక్కులు, టిప్పర్‌లు, లారీలు.. వాటి ఫిట్‌నెస్ పర్మిట్‌లపై యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలి. రాబోయే రోడ్డు భద్రతా మాసంలో మరింత అవగాహన కల్పించాలని ఆదేశించారు.

# ఆదిలాబాద్‌లో ఎయిర్‌పోర్టు

- 700 ఎకరాల భూసేకరణకు ప్రభుత్వం అనుమతి
- ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ ఆదేశాలు



**హైదరాబాద్, నవంబరు 3:** ఆదిలాబాద్‌లో విమానాశ్రయం కోసం భూసేకరణకు ప్రభుత్వం అనుమతులు జారీ చేసింది. ఎయిర్ పోర్టు కోసం భూసేకరణ చేయాలని ఆదేశించింది. ఆదిలాబాద్‌లో 700 ఎకరాలు సేకరించాలని కలెక్టర్‌ను ఆదేశించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటికే ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టుకు ప్రభుత్వం ఆమోదించింది. కేంద్రవిమాన యాన సంస్థ కూడా మొగ్గుచూపింది. రాష్ట్రంలోని వరంగల్, ఆదిలాబాద్‌లలో బ్రౌన్‌ఫీల్డ్ విమానాశ్రయాలను రానున్న రెండేళ్లలో అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా కసరత్తు చేస్తున్న విషయం తెలిసిందే. భూసేకరణకు సంబంధించిన అన్ని పక్రియలు పూర్తి కాగానే పనులు ప్రారంభించడానికి ఏఏఐ సిద్ధమవుతోంది. ఇప్పటికే వరంగల్‌లోని మామునూరు విమానాశ్రయ అభివృద్ధికి కావాల్సిన భూసేకరణ పూర్తి కావొచ్చింది. ఇక్కడ అవసరమైన 253 ఎకరాల భూసేకరణకు రూ.205 కోట్లను ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. ఆదిలాబాద్‌లోనూ బ్రౌన్‌ఫీల్డ్ విమానాశ్రయానికి భారత వాయుసేన అంగీకారం తెలుపడంతో ఏఏఐ రాబోయే రెండేళ్లలో ఎయిర్‌పోర్ట్‌ను అభివృద్ధి చేయడానికి సిద్ధమవుతోంది. ఈ రెండు విమానాశ్రయాలను 2027 జూన్ నాటికి అందుబాటులోకి తేవాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి విజ్ఞప్తి చేసింది. కాగా, స్థానిక పరిస్థితులను బట్టి 2027 డిసెంబరులోగా అందుబాటు లోకి తెస్తామని కేంద్రం గతంలో తెలిపినట్లు సమాచారం. ఈ రెండు విమానాశ్రాయాలకు అనుమతులు ఇచ్చామని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు కూడా తెలిపారు. దీంతో వేగంగా అడుగులు పడనున్నాయి. ఇది పూర్తయితే మహారాష్ట్ర ప్రజలకు కూడా అందుబాటులోకి రాగలదు.

# గ్రీన్ ఫీల్డ్ కిచెన్ ప్రారంభోత్సవానికి రండి

## సీఎం రేవంత్‌రెడ్డికి అక్షయపాత్ర ఫౌండేషన్ ఆహ్వానం

**కొడంగల్ మున్సిపల్, నవంబర్ 3:** కొడంగల్ నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించేందుకు అక్షయపాత్ర ఫౌండేషన్ ముందుకొచ్చింది. అక్షయపాత్ర పౌండేషన్ ప్రతినిధులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి నవంబర్ 14వ తేదీన కొడంగల్ లో నిర్మించ తలపెట్టిన గ్రీన్‌ఫీల్డ్ కిచెన్ ప్రారంభోత్సవానికి రావాలని ఆహ్వానించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం అందించేందుకు వీలుగా కొడంగల్ సమీపంలోని ఎన్కేపల్లిలో రెండెకరాల విస్తీర్ణంలో అక్షయ-పాత్ర ఫౌండేషన్ గ్రీన్‌ఫీల్డ్ కిచెన్ నిర్మించనుంది. ప్రస్తుతం రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్న మధ్యాహ్న భోజనానికి ఒక్కో విద్యార్థికి రూ.7 చొప్పున ప్రభుత్వం చెల్లిస్తోంది. నాణ్యమైన భోజనం తయారు చేసి అందించేందుకు అక్షయ ఫౌండేషన్ దాదాపు రూ.25 వరకు ఖర్చు పెడుతుంది.ప్రభుత్వం చెల్లించే నిధులకు అదనంగా అయ్యే ఖర్చును అక్షయ పాత్ర ఫౌండేషన్ భరిస్తుంది. కార్పోరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ (సీఎస్ఆర్) నిధుల సాయంతో ఈ పథకం అమలుకు ఏర్పాట్లు చేసుకుంటోంది.గత ఏడాది డిసెంబర్ నుంచి ఈ నియోజకవర్గంలోని అన్ని పాఠశాలల్లో పిల్లలకు బ్రేక్‌ఫాస్ట్ అందించే పథకం విజయవంతంగా అమలవుతుంది. 312 పాఠశాలల్లో దాదాపు 28 వేల మంది విద్యార్థులకు ప్రతి రోజు ఉదయాన్నే అల్పాహారం అందిస్తున్నారు.అన్ని గ్రామాల్లో పిల్లలు, తల్లిదండ్రుల నుంచి ఈ పథకానికి మంచి స్పందన వచ్చింది. ఈ పథకం దేశంలోనే అందరికీ ఆదర్శంగా నిలుస్తోంది.



# ధర్మపురి ఆలయాన్ని అభివృద్ధి చేస్తాం

## గోదావరి పుష్కరాలకు సకల ఏర్పాట్లు ● మాస్టర్ ప్లాన్ రివ్యూలో మంత్రి కొండా



**హైదరాబాద్, నవంబర్ 3 :** జగిత్యాల జిల్లాకు చెందిన ధర్మపురి లక్ష్మీనరసింహ స్వామి ఆలయాన్ని సమగ్రంగా అభివృద్ధి చేస్తామని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. గోదావరి పుష్కరాలకు కూడా సంపూర్ణ ఏర్పాట్లు చేయాలని సూచించారు. ధర్మపురి ఆలయ మాస్టర్ ప్లాన్ పై రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ రివ్యూ సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్‌సెక్రటరీ శైలజా రామయ్యర్, ఎండోమెంటు డైరెక్టర్ హరీష్, డిపార్టుమెంటు ఉన్నతాధికారులు, ఆలయ ఈవో తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.. వందలాది సంవత్సరాలు చరిత్ర గల ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధి పనులు ఆగమశాస్త్రం, వేద పండితులు, స్థానికుల, భక్తులు మనోభావాలకు అనుగుణంగా పునర్నిర్మాణ పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ధర్మపురిలో కొలువైన లక్ష్మీనరసింహస్వామి స్వయంభు మూర్తి, రుషులు, దేవతలు సంచరించిన పవిత్ర ప్రాంతం, ఈ అంశం దృష్టిలో ఉంచుకొని అభివృద్ధి పనులు చేపట్టాలని సూచించారు. దాంతోపాటు, 2027 జూలై లో రానున్న గోదావరి పుష్కరాలను దక్షిణ భారత కుంభమేళాగా ఘనంగా నిర్వహించేందుకు ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని చెప్పారు. గోదావరి పుష్కరాలకు శాశ్వత ప్రాతిపదికన ఏర్పాట్లు చేయడానికి అవసరమైన ప్రణాళికలు తయారు చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ధర్మపురిలోని గోదావరి తీరం వెంట ఉన్న ప్రధాన ఆలయాల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యతనివ్వాలని మంత్రి ఆదేశించారు. పుష్కర స్నానాలు ఆచరించేందుకు వచ్చే లక్షలాది భక్తులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా తగు సదుపాయాలు కల్పించేందుకు ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని చెప్పారు. మాస్టర్ ప్లాన్ కు అవసరమైన స్థల సేకరణ వివరాలు మంత్రి, అధికారులను అడిగి సంపూర్ణంగా తెలుసుకున్నారు. స్థల పురాణం ఆధారంగా చర్యలు తీసుకోవాలన్నారు. మొత్తం రూ. 50 కోట్లతో చేపట్టే నిర్మాణాల్లో ఎక్కడా రాజీ పడకుండా చూడాలని చెప్పారు. తన సొంత నియోజకవర్గంలో కొలువై ఉన్న స్వామివారి ఆలయాన్ని విస్తృతంగా అభివృద్ధి పరుస్తున్న దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు ప్రత్యేకంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ధన్యవాదాలు తెలిపారు.

# 85శాతం లోకల్ విద్యార్థులకే

**హైదరాబాద్, నవంబరు 3:** రాష్ట్రంలో మెడికల్ పీజీ విద్య యాజమాన్య కోటాలో 85 శాతం సీట్లు ఇక తెలంగాణ విద్యార్థులకే దక్కనున్నాయి. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం సోమవారం నాడు రెండు జీవోలు జారీ చేసింది. ఈ జీవో కారణంగా ఈ ఏడాది రాష్ట్ర విద్యార్థులకు అదనంగా 318 మెడికల్ పీజీ, 70 డెంటల్ పీజీ సీట్లు దక్కనున్నాయి. ప్రస్తుతం రాష్ట్రంలోని ప్రభుత్వ పీజీ వైద్య కాలేజీల్లో 50 శాతం సీట్లను అఖిల భారత కోటాలో, మిగతా 50 శాతం సీట్లను కన్వీనర్ కోటాలో స్థానికులతో భర్తీ చేస్తున్నారు. తెలంగాణలో ఉన్న 19 ప్రైవేటు పీజీ మెడికల్ కాలేజీల్లో 1511 వరకు సీట్లు అందుబాటులో ఉన్నాయి. వీటిలో సగం సీట్లను కన్వీనర్ కోటా కింద స్థానికులకు కేటాయిస్తున్నారు. మిగతా సీట్లను ఎంక్యూ1, ఎంక్యూ2 (ఎన్ఆర్ఐ), ఎంక్యూ3 (ఇన్‌స్టిట్యూషనల్) కోటా కింద భర్తీ చేస్తారు. వీటిలో ఎంక్యూ 1 కింద 25 శాతం సీట్లు ఉండగా.. వీటన్నింటిని ఆలిండియా కోటాకే కేటాయించేవారు. అయితే ఎంక్యూ1లోని 85 శాతం సీట్లను స్థానికులతోనే భర్తీ చేయాలని ప్రభుత్వం తాజాగా నిర్ణయించింది.



# దయనీయంగా పత్తిరైతుల పరిస్థితి

## తేమ పేరుతో మోసం చేస్తున్నారు ● జిల్లా పర్యటనలో కవిత విమర్శలు

**ఆదిలాబాద్, నవంబర్ 3:** రాష్ట్రంలో పత్తి రైతుల పరిస్థితి దయనీయంగా ఉందని.. తేమ పేరిట రైతులను మోసం చేస్తున్నారని తెలంగాణ జాగృతి అధ్య క్షురాలు కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో రైతులను ఇబ్బంది పెడుతున్నారని మండిపడ్డారు. వేరే దిక్కు లేక రైతులు ప్రైవేటుకు అమ్ముకుంటు న్నారని చెప్పారు. తెలంగాణ జాగృతిబాటలో భాగంగా ఆమె జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ .. ఇక్కడ బీజేపీ ఎమ్మెల్యే, ఎంపీలు ఉండి కూడా రైతులకు ప్రయోజనం లేకుండా పోయిందని ఫైర్ అయ్యారు. సీఎం రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ ప్రచారం ఆపేసి రైతుల సమస్యలపై దృష్టి సారించాలన్నారు. తేమతో సంబంధం లేకుండా గిట్టుబాటు ధరకు సీసీఐ పత్తి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కవిత జాగృతి జనం బాట కార్యక్రమం ఆదిలాబాద్‌కు చేరుకుంది. షెడ్యూల్ ప్రకారం ఇవాళ ఆమె ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో పర్యటించారు. ఈ మేరకు కవితకు సంప్రదాయ వాయిద్యాలు, గుస్సాడీ నృత్యాలతో ఆదివాసీలు, తెలంగాణ జాగృతి నాయకులు ఘన స్వాగతం పలికారు. జిల్లా కేంద్రంలో ఆదివాసీల ఆరాధ్య దైవం కొమురం భీం విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె ఆదివాసీల, రైతుల సమస్యలపై మాట్లాడారు.

# స్థానిక సంస్థల ఎన్నికల కేసు

## 24కు విచారణ వాయిదా : హైకోర్టు

**హైదరాబాద్, నవంబర్3 :** రాష్ట్రంలో స్థానిక ఎన్నికల నిర్వహణకు సంబంధించి విడుదల చేసిన నోటిఫికేషన్‌ను స్టేట్ ఎలక్షన్ కమిషన్ సస్పెండ్ చేస్తూ అక్టోబర్ 9న ఉత్తర్వులు జారీ చేసి విషయం తెలిసిందే. అయితే, ఆ ఉత్తర్వులను సస్పెండ్ చేయడానికి సవాలు చేస్తూ సురేందర్ అనే న్యాయవాది తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ మేరకు ఆ పిటిషన్‌పై మరోసారి విచారణ చేపట్టిన ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. రాష్ట్రంలో స్థానిక ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారో చెప్పాలని ప్రభుత్వంతో పాటు, రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని ధర్మాసనం ప్రశ్నించింది. అయితే, వాదనల సందర్భంగా ప్రభుత్వం తరఫు న్యాయవాది ఎన్నికల నిర్వహణపై బెంచ్‌కు తమ అభిప్రాయం తెలిపేందుకు మరింత గడువు కావాలని కోరారు. మరోవైపు ఎన్నికలు నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని రాష్ట్ర ఎన్నికల సంఘం కూడా తెలిపింది. దీంతో కేసులో తదుపరి విచారణకు ధర్మాసనం ఈ నెల 24కు వాయిదా వేసింది.

# తుపాకీతో కాల్చుకొని కానిస్టేబుల్ ఆత్మహత్య

## బెట్టింగ్ గేమ్స్ వ్యసనమే కారణం ● సంగారెడ్డిలో విషాదం

**సంగారెడ్డి, నవంబర్ 3:** సంగారెడ్డి జిల్లా మహబూబ్‌సాగర్ చెరువు కట్ట వద్ద సందీప్ అనే కానిస్టేబుల్ ఆత్మహత్యకు పాల్పడ్డారు. తుపాకీతో కాల్చుకొని బలవన్మరణానికి పా ల్పడ్డారు. నారాయణఖేడ్ నియోజకవర్గం కల్హేర్‌కి చెందిన ఆయన ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్సే కారణంగా తెలుస్తోంది. సంగారెడ్డి రెండో పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఏఆర్ కానిస్టే బుల్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకొని వివరాలు సేకరించారు. విషయం తెలిసిన వెంటనే ఎస్పీ పరితోష్ పంకజ్ హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. ఆన్‌లైన్ బెట్టింగ్ గేమ్స్ ఆడి కానిస్టేబుల్ సందీప్ భారీగా డబ్బులు నష్టపోయినట్లు తెలుస్తోంది. బెట్టింగ్ ఆడేందుకు తన సహచర కానిస్టేబుళ్ల దగ్గర భారీగా అప్పులు చేసినట్లు సమాచారం. అయితే, అప్పుగా ఇచ్చిన నగదు తిరిగి ఇవ్వాలని సహచర కానిస్టేబుళ్లు ఒత్తిడి చేయడంతో సందీప్ ఆత్మహత్యకు పాల్పడినట్లు వార్తలు వస్తున్నాయి. కానిస్టేబుల్ సందీప్ ఆత్మహత్యపై ఎస్పీ పరితోష్ పంకజ్ కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. మృతికి గల కారణాలపై విచారణ చేపట్టనున్నట్లు ఎస్పీ పరితోష్ పంకజ్ తెలిపారు.

# నేటి నుంచి పరీక్షలు బహిష్కరణ

## ప్రైవేట్ విద్యా సంస్థల సమాఖ్య మరో కీలక నిర్ణయం

**హైదరాబాద్, నవంబర్3:** ప్రైవేట్ ఉన్నత విద్యాసంస్థల సమాఖ్య మరో కీలక నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఇంజినీరింగ్, ఫార్మసీ, మేనేజ్‌మెంట్, బీఈడీ తదితర వృత్తి విద్యా, డిగ్రీ కళాశాలలు బంద్‌కు ప్రైవేట్ ఉన్నత విద్యాసంస్థల సమాఖ్య పిలుపునిచ్చింది. తాజాగా సమాఖ్య మరో నిర్ణయం తీసుకుంది. నేటి(మంగళవారం) నుంచి పరీక్షలను బహిష్కరిస్తున్నామని ప్రకటించింది. ఈ నెల 8న హైదరాబాద్‌లో కాలేజీల సిబ్బందితో సమావేశం అవుతున్నట్లు తెలిపింది. ఈ నెల 11 వ తేదీన 10 లక్షల మంది విద్యార్థులతో సభ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపింది. మా డిమాండ్స్‌ను నెరవేర్చేవరకు బంద్ జరుగుతుందని ప్రైవేట్ విద్యా సంస్థల సమాఖ్య చైర్మన్ రమేష్ బాబు తెలిపారు. బాకాయిల్లో 50 శాతం ఇస్తేనే బంద్ విరమిస్తామని, రూ.5 వేల కోట్లు ఇచ్చే వరకు సమ్మె కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు. కాగా, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలని గత రెండు నెలలుగా ప్రభుత్వాన్ని ప్రైవేట్ విద్యా సంస్థల సమాఖ్య డిమాండ్ చేస్తోంది. ప్రభుత్వానికి మొత్తం రూ. 9 వేల కోట్ల బకాయిలు ఉన్నాయి. గతంలో జరిగిన చర్చల్లో దీపావళిలోగా రూ.1,200 కోట్లు విడుదల చేస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హామీ ఇచ్చారు. అయితే ఇందులో ప్రభుత్వం రూ.300 కోట్లు మాత్రమే విడుదల చేసింది. మిగతా రూ.900 కోట్లు వెంటనే విడుదల చేయాలని పలుమార్లు కోరినా ప్రభుత్వం సానుకూల స్పందన లేకపోవడంతో ప్రైవేట్ విద్యా సంస్థల సమాఖ్య సమ్మె నోటీసు ఇచ్చింది.




సంపాదకీయం

# జూబ్లీహిల్స్ గెలుపోటములతో ఒరిగేదేమిటి?

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఇప్పుడు దూడు పార్టీలకు సవాల్‌గా మారింది. ఈ రాష్ట్రంలో రెండు పార్టీల పాలన ముచ్చటను ప్రజలు చూశారు. ఇక బిజెపి పాలన ఎలా ఉంటుందో పెద్దగా చెప్పనక్కరలేదు. అయినా జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ఎవరు గెలిచినా పెద్దగా పొడిచేదేమీ లేదు. కాకపోతే రాజకీయ పార్టీలు ఈ ఎన్నికను సవాల్‌గా తీసుకుంటున్నాయి. దీంతో ఇక్కడ పోటీ ప్రతిష్టాతకంగా మారింది. గెలవాలని కాంగ్రెస్, మళ్లీ గెలవాలని బిఆర్ఎస్, గెలిస్తే సత్తా చాటొచ్చని బిజెపిలు తహతహలాడుతున్నాయి. ఈ ఉప ఎన్నిక ఫలితం తో ప్రజల జీవితాల్లో పెద్దగా మార్పు ఉండదు. అలాగే రాజకీయంగా కూడా పెద్దగా వచ్చే మార్పుల ఏవీ ఉండకపోవచ్చు. ఈ ఉపఎన్నికలో ఇచ్చే తీర్పు మీద యావత్ తెలంగాణ రకరకాలుగా విశ్లేషణలు చేయడానికి ఉపయోగపడుతుంది. ఫలితం తరవాత ఎవరి విశ్లేషణలు వారికి ఉంటాయి. ముఖ్యంగా బిఆర్ఎస్ పదేండ్ల పాలనకు, రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న రెండేండ్ల కాంగ్రెస్ పాలనకు మధ్య తేడాను విశ్లేషించే అవకాశం వస్తుంది. అలాగే జూబ్లీహిల్స్ ఓటర్లు విజ్ఞత ప్రదర్శించినా ఈ ముగ్గురిలో ఎవరో ఒకరికి ఓటేయక తప్పదు. తెలంగాణ సమాజం కూడా ఈ ఉప ఎన్ని ఫలితంలో ఏదో జుగుతుందని ఆశించడం లేదు. ఇది కేవలం రాజకీయ పార్టీలు తమ బలాబలాలను విశ్లేషించుకోవడానికి, పరస్పరం దుమ్మెత్తి పోసుకోవడానికి పనికివస్తుంది. ఈ ఉప ఎన్నిక కేవలం జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి మాత్రమే పరిమితమైన ఎన్నికగా గుర్తించాలి.. మొత్తం తెలంగాణ రాజకీయాలను మలుపుతిప్పే ఎన్నిక అస్సలు కాదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వ రెండేండ్ల పాలన మీద జూబ్లీహిల్స్ ప్రజల తీర్పు ఉండబోతుందన్న వాదనల్లో నిజం కడా లేదు. ఎందుకంటే అక్కడున్న మూడు పార్టీల్లో ఒకరిని గెలపించక తప్పదు. ప్రభుత్వ విధానాన్ని తెలియజెప్పే ఎన్నికగా అస్సలు చూడడానికి లేదు. పేద, ధనిక, మధ్య తరగతి ప్రజలు ప్రభుత్వం మీద ఆగ్రహం ఉంటేగింటే రోడ్ల మీదికి వచ్చి నిరసన తెలియజేయడం చూస్తున్నాం. అలా నిరసనలు తెలియ చేస్తున్న వారికి ఈ ఎన్నికల్లో ఓటేసే వారికి మధ్య సారూప్యం ఉండదు. ఉపఎన్నికలు లేదా ఇతర ఎన్నికల్లో తమ ఓటు ద్వారా ఒక బలమైన సందేశం ఇచ్చే అవకాశం అన్నది గతం. ఇప్పుడు ప్రజలు కూడా మారారు. ఎవరు డబ్బులు ఇస్తే వారికి ఓటేస్తున్నారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనకు, రెండేండ్ల కాంగ్రెస్ పాలనకు మధ్య ఉన్న తేడా ఏమిటనే దానిమీద ఈ ఉప ఎన్నిక ఫలితాన్ని చూపి నిర్ణయించలేదం. తెలంగాణ రాజకీయాలపై ఇప్పటికే ప్రజల్లో ఆసక్తికరమైన చర్చ కొనసాగుతున్నది. కాంగ్రెస్ అయినా, బిజెపి అయినా ప్రజల్ల గణనీయమైన మార్పులు తెచ్చే అవకాశాలు కనిపించడం లేదు. తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయింది. దుబరా ఖర్చులతో రాష్ట్రాన్ని దివాలా తీయించారు. అనేక పథకాలతో డబ్బుల పందేరం చేశారు. సంక్షేమం, వ్యవసాయం, విద్యుత్తు సహా అన్ని రంగాల్లో పంపకాల మీద కేసీఆర్ ప్రత్యేక దృష్టిసారించారు. తన పాలన కాలంలో తెలంగాణను పూర్తిగా దోపిడీ చేసయడంపైనే ఫోకస్ చేశారు. ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాలను గుదిబండగా మార్చారు. డబ్బుల సకాలంలో చెల్లించకపోవడంతో ఇప్పుడు వారు ఆందోళనకు దిగారు. కాళేశ్వరం, పాలమూరు, సీతారామ వంటి అనేక సాగునీటి ప్రాజెక్టులను నిర్మించి కంట్రాక్టర్లకు దోఇపెట్టారు. తద్వారా సొంత లాభం చూసుకున్నారు. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, గురుకుల విద్యాలయాలు, కేసీఆర్ కిట్, బతుకమ్మ చీరలు, గొర్రెలు, చేప పిల్లల పంపిణీ వంటి పథకాలు దుబరాఅ పథకాలుగా, దోపిడీ పథకాలుగా నిలిచాయి. ఇక ఇవన్నీ గమనించే ప్రజలు బిఆర్ఎస్‌ను దూరం పెట్టారు. కాంగ్రెస్ వచ్చి కూడా పెద్దగా ఒరగబెట్టిందేమీ లేదు. ఆరు గ్యారెంటీల పేరుతో అలవికాని హామీలివ్వడంతో గత ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీసుకుంటున్న నిర్ణయాలు కూడా పెద్దగా ప్రజల జీవితాలను మార్చలేకపోతున్నాయి. అప్పనంగా దోచిపెట్టే నగదు బదిలీ పథకాలతో ఓట్ల వేటలో పడ్డారు. కేసీఆర్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం విచారణ పేరుతో కాలయాపన చేస్తోంది. కాంగ్రెస్, బిఆర్ఎస్ ఇద్దిర పాలనలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, పేద విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన గురుకుల విద్యాలయాల నిర్వహణలో ఘోర వైఫల్యాలను చూస్తున్నాం. కాంగ్రెస్ హయాంలో ఆర్థిక శాఖలో బిల్లుల మంజూరు విషయంలో పర్సంటేజీల గురించి కథలు కథలుగా చెప్పుకునే పరిస్థితి వచ్చింది. ఇక కాంగ్రెస్ అభ్యర్థి నేపథ్యం గురించి పలు విమర్శలు ప్రచారంలో ఉన్నయి. బీజేపీ అభ్యర్థి పోటీలో ఉన్నా వారు గెలిచి చేసేదేమీ లేదు. ప్రధానంగా ఈ రెండేండ్ల కాంగ్రెస్ పాలన చూసిన తర్వాత, అద్భుతంగా నడుస్తున్న కేసీఆర్ పాలనను దూరం చేసుకున్నామనే భావన తెలంగాణ ప్రజల్లో కలుగుతున్నదని, అందువల్ల తమకే మళ్లీ ఓటాయని బిఆర్ఎస్ నేతలు ప్రచారం చేసుకుంటున్నారు. అయితే జూబ్లీహిల్స్ ఓటర్లు ఇంకా చైతన్యాన్ని ప్రదర్శించి ఓటేయాల్సి ఉంది. ఎవరికి వేసినా ముగ్గురు మాత్రమే కనిపిస్తున్నారు. ఈ మూడు పార్టీలు చెల్లని పార్టీలని తేలిపోయింది. అందువల్ల ఇక్కడ ఎవరు గెలిచినా, ఆయా పార్టీలకు తప్ప ప్రజలకు లాభం లేదు.




# అమెరికా అణ్వస్త్ర ప్రయోగాలు

- సమర్థించుకున్న అధ్యక్షుడు ట్రంప్
- పాక్ కూడా పరీక్షలు చేసిందంటూ వ్యాఖ్యలు





**వాషింగ్టన్, నవంబర్ 3:** మూడు దశాబ్దాల విరామం తర్వాత అణ్వాయుధ పరీక్షలను తిరిగి ప్రారంభించి ప్రపంచానికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కొత్త స వాల్ విసిరారు. ఈ నిర్ణయాన్ని సమర్థించుకున్న అగ్ర రా జ్యాధినేత తాజాగా సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రపంచంలో చాలా దేశాలు చురుగ్గా అణ్వాయుధాలను పరీక్షిస్తున్నాయ న్నారు. ఈ జాబితాలో పాకిస్థాన్ కూడా ఉందని పేర్కొన్నా రు. సీబీఎస్ న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. రష్యా, చైనా, ఉత్తరకొరియా, పాకిస్థాన్ వంటి దేశాలు అణు పరీక్షలను నిర్వహిస్తున్నాయి. కానీ, వీటి గురించి ఆయా దేశాలు మాట్లాడట్లేదు. మేం అలా కాదు. ఏదైనా బహిరంగంగానే చేస్తాం. దాని గురించి మాట్లాడతాం. ఇన్నాళ్లూ ఎన్ని దేశాలు అణు పరీక్షలు చే పట్టినా మేం వాటి జోలికి వెళ్లలేదు. ఇకపై అలా మిగిలి పోవాలనుకోవట్లేదు. ఇతర దేశాల మాదిరిగానే మేమూ ఈ పరీక్షలు నిర్వహిస్తాం అని ట్రంప్ వెల్లడించారు. ర ష్యా, చైనా వద్ద చాలా అణ్వాయుధాలు ఉండి ఉంటాయి. మా దగ్గర అంతకంటే ఎక్కువే ఉన్నాయి. మావద్ద ఉన్న అణ్వాయుధాలతో ఈ ప్రపంచం మొత్తాన్ని 150 సార్లు పేల్చేయొచ్చు. కానీ, అణ్వస్త్రాల నిరాయుధీకరణ గురించి రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌తో చర్చించా అని ట్రంప్ తెలిపారు. అమెరికా అణ్వాయుధ పరీక్షలకు ఇప్పటికే ఏర్పాట్లు ప్రారంభమైనట్లు ఆయన పేర్కొన్నారు. అయితే, ఎప్పుడు, ఎక్కడ ఈ పరీక్షలు నిర్వహించనున్నారన్న విషయాన్ని మాత్రం ట్రంప్ వెల్లడించలేదు. దక్షిణ కొరియాలోని బుసాన్‌లో ఇటీవల చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో భేటీకి ముందు 'ట్రూత్ సోషల్'లో దీనిపై పోస్ట్ చేసిన సంగతి తెలిసిందే. అణ్వాయుధాలకు ఉన్న విధ్వంసకర శక్తి కారణంగా ఆ పరీక్షలు చేయకూడదని గతంలో అధికారంలో ఉన్నప్పుడు నిర్ణయించుకున్నా. కానీ ఇప్పుడు పరిస్థితులు మారాయి. రష్యా, చైనా సహా ఇతర దేశాలు వేగంగా తమ అణు సామర్థ్యాలను పెంచుకుంటున్నాయి. అణ్వాయుధాల విషయంలో అమెరికా, రష్యా, చైనా ఐదేళ్లలోపు సమాన స్థాయికి చేరుకునే అవకాశముంది. అందుకే మన దేశం మళ్లీ అణ్వాయుధ పరీక్షలు ప్రారంభించాల్సిన సమయం వచ్చింది. డిపార్ట్‌మెంట్ ఆఫ్ వార్‌కు దీనికి సంబంధించిన ఆదేశాలు జారీ చేశానని ట్రంప్ తెలిపారు.

# బార్క్ నకిలీ శాస్త్రవేత్తపై లోతైన విచారణ

**కీలక అంశాలు రాబట్టిన అధికారులు**

**సమాచారాన్ని చేరవేసి బాగా సంపాదించిన దుడగుడు**



**న్యూఢిల్లీ, నవంబర్ 3:** ప్రస్తుతం దేశవ్యాప్తంగా కలకలం రేకెత్తిస్తున్న బార్క్ నకిలీ శాస్త్రవేత్త కేసులో మరిన్ని కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. బార్క్ శాస్త్రవేత్తనని చెప్పుకుంటున్న నిందితుడు అక్తర్ కుతుబుద్దీన్ హుస్సైన్‌ను ఇటీవల ముంబై పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. నిందితుడిది ఝార్ఖండ్‌లోని జంషెడ్‌పూర్ అని పోలీసులు గుర్తించారు. అతడి సోదరుడు అదిల్‌ను ఢిల్లీలో అదుపులోకి తీసుకున్నారు. హుస్సైన్ సోదరులకు 1995 నుంచే అనుమానాస్పద రీతిలో వివిధ మార్గాల్లో నిధులు అందాయని ముంబై క్రైం బ్రాంచ్ పోలీసులు గుర్తించినట్టు తెలుస్తోంది. మొదట్లో లక్షల్లో చెల్లింపులు జరిగాయని, ఆ తరువాత ఇవి కోట్లకు చేరుకున్నాయని కూడా గుర్తించారు. భారత న్యూక్లియర్ వ్యవస్థలకు సంబంధించి సీక్రెట్ సమాచారం చేర వేసినందుకు నిందితులు ఈ డబ్బులు పుచ్చుకున్నట్టు అనుమానిస్తున్నారు. అక్తర్‌కు చెందిన ఓ ప్రైవేటు బ్యాంకు అకౌంట్‌లో అనేక అనుమానాస్పద లావాదేవీలు బయటపడ్డాయి. తానో సైంటిస్టు అని చెప్పుకున్నందుకు అతడిని 2004 దుబాయ్‌ను బహిష్కరించినట్టు కూడా వెలుగులోకి వచ్చింది. ఝార్ఖండ్‌లో తనకు తెలిసిన వారి ద్వారా ఆ సోదరులు పలు ఫేక్ ఐడీలను కూడా సమకూర్చుకున్నట్టు తెలిసింది. తమ పేరిట ఉన్న పలు బ్యాంకు అకౌంట్లను కూడా వారు క్లోజ్ చేసినట్టు దర్యాప్తులో తేలింది. ఇద్దరికీ ఐఎస్ఐతో లింకు ఉండొచ్చని కూడా పోలీసులు అనుమానిస్తున్నారు. నిందితులిద్దరూ పాకిస్థాన్‌కు వెళ్లివచ్చినట్టు కూడా అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. తన ఐడీలు మార్చుకుంటూ అక్తర్ సీక్రెట్ జీవితాన్ని గడుపుతున్నట్టు పోలీసులు గుర్తించారు. వీటి సాయంతోనే విదేశీ పర్యటనలు చేశాడని అనుమానిస్తున్నారు. అరెస్టు సమయంలో అతడి నుంచి స్వాధీనం చేసుకున్న డాక్యుమెంట్స్‌తో పాటు పాత బ్యాంకు అకౌంట్‌ల వివరాలను పోలీసులు సేకరిస్తున్నారు. నిందితులకు ఏయే మార్గాల్లో నిధులు వస్తున్నాయో తెలుసుకునేందుకు విస్తృత స్థాయిలో దర్యాప్తు చేస్తున్నారు.

# రాజస్థాన్‌లో మరో ఘోర రోడ్డు ప్రమాదం

**తాగి ట్రక్ నడిపిన డ్రైవర్ • ప్రమాదంలో 10మంది దుర్మరణం**



**జయపుర, నవంబర్ 3:** వరుస రోడ్డు ప్రమాదాలతో దేశం ఉక్కిరిబిక్కిరి అవుతోంది. రెండు రోజుల వ్యవధిలో దేశ వ్యాప్తంగా మూడు ఘోర రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. ఆదివారం రాజస్థాన్‌లోని ఫలోడి జిల్లాలో ఓ టెంపో కారు రోడ్డు పక్కన ఆగి ఉన్న వాహనాన్ని ఢీకొంది. ఈ ప్రమాదంలో 18 మంది చనిపోయారు. సోమవారం తెలంగాణ రంగారెడ్డి జిల్లాలో బస్సు ప్రమాదానికి గురైంది. దీంతో 20మంది మృతిచెందగా.. పదుల సంఖ్యలో తీవ్రంగా గాయపడ్డారు. ఈ రెండు సంఘటనల నుంచి తేరుకోక ముందే మరో ప్రమాదం సంచలనం సృష్టిస్తోంది. రాజస్థాన్‌లోని జైపూర్‌లో ఓ ట్రక్ డ్రైవర్ తాగిన మత్తులో బీభత్సం సృష్టించాడు. ట్రక్కుతో ఆగి ఉన్న వాహనాలను ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో 10 మంది వరకూ ప్రాణాలు కోల్పోగా.. మరో 50 మంది తీవ్రంగా గాయపడ్డారు. సోమవారం మధ్యాహ్నం ఈ సంఘటన చోటుచేసుకుంది. ఇక, ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలు ప్రమాదం జరిగిన లోహమండి రోడ్‌లోని ఓ షాపులో రికార్డు అయ్యాయి. ఆ సీసీటీవీ ఫుటేజీ వీడియోలో భీకర దృశ్యాలు ఉన్నాయి. ఆ ట్రక్ అడ్డం వచ్చిన వాహనాన్ని వాయు వేగంతో ఢీకొట్టుకుంటూ వెళ్లి పలువురి ప్రాణాలు తీసింది. ప్రమాదం గురించి సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. సహాయక చర్యలు చేపట్టారు. పోలీసుల ప్రాథమిక దర్యాప్తులో ఓ దారుణమైన విషయం బయటపడింది. ట్రక్ అదుపు తప్పిన తర్వాత ఆ డ్రైవర్ అర కిలోమీటర్ వరకు బ్రేకులు వెయ్యలేదు. అడ్డం వచ్చిన వాహనాలను ఢీకొట్టుకుంటూనే వెళ్లిపోయాడు. పోలీసులు డ్రైవర్‌ను అరెస్ట్ చేశారు. అతడ్ని విచారిస్తున్నారు.



# మాజీ మంత్రి హరీష్ రావుకు పరామర్శించిన అంజద్ ఉల్లా ఖాన్

**ఉద్యమ కెరటం, హైదరాబాద్ :** మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ రావు ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా మంజ్లిస్ బచావో తహరిక్ (ఎంబీటీ ) స్పోక్స్ మెన్ అంజద్ ఉల్లా ఖాన్ పార్టీ యూత్ నాయకులతో కలిసి సోమవారం హైదరాబాద్ లోని కోకాపేట కు వెళ్ళి ఎమ్మెల్యే హరీష్ రావును పరామర్శించారు. సత్యనారాయణ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది సఖిబ్ ఉల్లా ఖాన్ ,ఎంబీటీ యూత్ నాయకుడు ఆఫ్ఫాన్ ఉల్లా ఖాన్ తదితరులు ఉన్నారు.

# గంజాయి ముఠా పట్టివేత

**ద్విచక్రవాహనాలు తనిఖీలో పట్టుబడ్డ ముఠా**

**మహబూబ్‌నగర్, నవంబర్ 3:** దాడులు చేస్తున్నా గంజాయి తరలింపు ఆగడం లేదు. వరుసగా పలు జిల్లాల్లో గంజాయి రవాణా సాగుతూనే ఉంది. తాజాగా నారాయణపేట జిల్లాలో అంతరాష్ట్ర గంజాయి ముఠా పట్టుబడింది. ఈ ముఠాను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు నారాయణపేట జిల్లా ఎస్పీ వెల్లడించారు. కేసుకు సంబంధించిన వివరాలను ఎస్పీ వినీత్ మీడియాకు వివరించారు. కృష్ణ మండల పోలీసులు కున్సి వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా రెండు ద్విచక్రవాహనాలపై అనుమానాస్పదంగా వెళ్తున్న వారిని తనిఖీ చేశారు. వారి వద్ద నుంచి 2 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. వారిని ఇచ్చిన సమాచారంతో కృష్ణ మండలం రైల్వేస్టేషన్‌లో మరో 10 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. గంజాయి సరఫరా చేస్తున్న వారితో పాటు ఓ మహిళ, మరో తొమ్మిది మందిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు. అరెస్టు అయిన వారిలో గంజాయి విక్రయిస్తున్న వారు, సేవిస్తున్న వారు ఉన్నారన్నారు. వారందరూ తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్రకు చెందిన వారిగా గుర్తించినట్లు చెప్పారు. ఎక్కడైనా గంజాయి అమ్ముతున్నట్లు, తీసుకున్నట్లు తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్పీ సూచించారు. గంజాయి వాడినా, రవాణా చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# రోజూ ఒక నారింజ పండును తప్పనిసరిగా తినాల్సిందే..





నారింజ పండ్లు మనకు ఏడాది పొడవునా అన్ని సీజన్లలోనూ అందుబాటులో ఉంటాయి. చలికాలం సీజన్ లో ఇవి మనకు మార్కెట్‌లో ఎక్కువగా దర్శనమిస్తాయి. ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాల్లో అత్యధిక మొత్తంలో లభించే పండ్లలో నారింజ పండు కూడా ఒకటి. నారింజ పండ్లను అనేక రకాలుగా తీసుకోవచ్చు. వీటిని నేరుగా అలాగే తినవచ్చు. లేదా జ్యూస్ చేసి తాగవచ్చు. ఇతర పండ్లతో కలిపి సలాడ్ రూపంలోనూ తినవచ్చు. అనారోగ్య సమస్యలు ఉన్నవారికి నారింజ పండ్లను తినాలని వైద్యులు చెబుతుంటారు. ఈ పండ్లలో అనేక పోషకాలు ఉంటాయి. ఇవి మనకు అనేక లాభాలను అందిస్తాయి. రోజూ కచ్చితంగా ఒక నారింజ పండును తినాలని, దీంతో అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని పోషకాహార నిపుణులు సైతం సూచిస్తున్నారు. చిన్నారుల నుంచి పెద్దల వరకు ప్రతి ఒక్కరు ఈ పండ్లను కచ్చితంగా రోజూ తినాలని వారు చెబుతున్నారు.



### విటమిన్ సి..


నారింజ పండ్లలో అధిక మొత్తంలో విటమిన్ సి ఉంటుంది. విటమిన్ సి అధికంగా లభించే పండ్లలో నారింజ పండు ముందు వరుసలో నిలుస్తుంది. ఒక మీడియం సైజు నారింజ పండును తింటే మనకు రోజుకు కావల్సిన విటమిన్ సిలో 100 శాతం లభిస్తుంది. విటమిన్ సి వల్ల రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారుతుంది. రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. వ్యాధులు, ఇన్‌ఫెక్షన్లు తగ్గుతాయి. ముఖ్యంగా సీజనల్ వ్యాధులకు చెక్ పెట్టవచ్చు. దగ్గు, జలుబు తగ్గుతాయి. విటమిన్ సి వల్ల చర్మానికి సైతం ఎంతో మేలు జరుగుతుంది. ఇది శరీరంలో కొల్లాజెన్ ఉత్పత్తి అయ్యేలా చేస్తుంది. దీని వల్ల చర్మం సాగే గుణాన్ని పొందుతుంది. చర్మం కాంతివంతంగా మారి మెరుస్తుంది. వృద్ధాప్య ఛాయలు తగ్గుతాయి. యవ్వనంగా కనిపిస్తారు. విటమిన్ సి శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్‌గా కూడా పనిచేస్తుంది. ఇది ఫ్రీ ర్యాడికల్స్‌ను తొలగిస్తుంది. క్యాన్సర్ కణాలను నాశనం చేస్తుంది. దీని వల్ల పెద్ద పేగు క్యాన్సర్ రాకుండా అడ్డుకోవచ్చు.

### గుండె ఆరోగ్యానికి..

నారింజ పండ్లను తినడం వల్ల విటమిన్ బి6 అధికంగా లభిస్తుంది. ఇది హిమోగ్లోబిన్ ఉత్పత్తి అయ్యేలా చేస్తుంది. దీంతో ఎర్ర రక్త కణాలు వృద్ధి చెందుతాయి. రక్తం తయారవుతుంది. రక్తహీనత తగ్గుతుంది. అలాగే శరీరంలో రక్త సరఫరా మెరుగు పడుతుంది. దీంతో బీపీ తగ్గుతుంది. హైబీపీ ఉన్నవారికి నారింజ పండ్లు ఎంతో మేలు చేస్తాయి. రోజూ ఒక నారింజ పండును తింటుంటే ఎంతో మేలు జరుగుతుంది. ఈ పండ్లను తింటుంటే కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. రక్తనాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. నారింజ పండ్లలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణశక్తి పెరిగేలా చేస్తుంది. దీని వల్ల ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. అజీర్తి ఉండదు. మలబద్దకం తగ్గుతుంది. జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది.

### డయాబెటిస్ ఉన్నవారు కూడా..

డయాబెటిస్ ఉన్నవారు సైతం నారింజ పండ్లను తినవచ్చు. ఇందులో భయం చెందాల్సిన పనిలేదు. నారింజ పండ్లను తింటే షుగర్ పెరుగుతుందని అనుకుంటారు. కానీ ఇది అపోహే. ఇందులో నిజం లేదు. ఎందుకంటే నారింజ పండు గ్లైసీమిక్ ఇండెక్స్ విలువ 40గా ఉంటుంది. అందువల్ల ఈ పండును తింటే షుగర్ లెవల్స్ అమాంతం పెరగవు. పైగా ఈ పండ్లలో ఉండే విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు, ఫైబర్ షుగర్ లెవల్స్‌ను తగ్గించేందుకు సహాయం చేస్తాయి. కనుక డయాబెటిస్ ఉన్నవారు కూడా నిరభ్యంతరంగా ఈ పండ్లను రోజూ తినవచ్చు. ఇందులో సందేహించాల్సిన పనిలేదు. ఇక ఈ పండ్లలో సిట్రేట్స్ అధిక మొత్తంలో ఉంటాయి. ఇవి కిడ్నీల్లో స్టోన్లు ఏర్పడకుండా చూస్తాయి. అందువల్ల కిడ్నీ స్టోన్లు ఉన్నవారికి మేలు జరుగుతుంది. అలాగే మూత్రం పీహెచ్ స్థాయిలు సరైన రీతిలో ఉంటాయి. దీని వల్ల మూత్రాశయం, కిడ్నీలు ఆరోగ్యంగా ఉంటాయి. ఇలా నారింజ పండును రోజుకు ఒకటి చొప్పున తింటుంటే అనేక లాభాలను పొందవచ్చు.



# రోజూ 30 నిమిషాల పాటు స్కిప్పింగ్ చేస్తే..

## ఎన్ని అద్భుతమైన లాభాలు కలుగుతాయో తెలుసా..?

ఆరోగ్యంగా ఉండాలంటే రోజూ వ్యాయామం చేయాలన్న విషయం అందరికీ తెలిసిందే. ఒకప్పుడు ప్రజలు శారీరక శ్రమ ఎక్కువగా చేసేవారు. రోజూ ఏదో ఒక పనిలో నిమగ్నమై ఉండేవారు. దీంతో వారికి చక్కని వ్యాయామం జరిగేది. దీని వల్ల వారు ఆరోగ్యంగా ఉండేవారు. వృద్ధాప్యం వచ్చినా శారీరక దారుఢ్యం ఉండేది. కానీ ప్రస్తుతం యుక్త వయస్సులోనే అన్ని రోగాలను కొని తెచ్చుకుంటున్నారు. ఇందుకు ప్రధాన కారణం వ్యాయామం లేదా శారీరక శ్రమ లేకపోవడమే అని చెప్పవచ్చు. కనుక ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలంటే కచ్చితంగా రోజూ వ్యాయామం చేయాల్సి ఉంటుంది. అయితే మనకు అనేక రకాల వ్యాయామాలు అందుబాటులో ఉన్నాయి. వాటిల్లో చాలా మంది తమకు సౌకర్యవంతంగా ఉండే వ్యాయామాలను చేస్తుంటారు. ఇక అలాంటి వ్యాయామాల్లో స్కిప్పింగ్ కూడా ఒకటి. దీన్నే రోప్ జంపింగ్ లేదా స్కిప్పింగ్ రోప్స్ అని కూడా పిలుస్తారు. ఈ వ్యాయామాన్ని చాలా మంది చేస్తుంటారు. అయితే దీన్ని రోజూ చేయడం వల్ల మనకు అనేక లాభాలు కలుగుతాయి.

### గుండెకు చక్కని వ్యాయామం..

స్కిప్పింగ్ ను రోజూ కనీసం 30 నిమిషాల పాటు చేస్తే ఎన్నో లాభాలు ఉంటాయని ఫిట్ నెస్ నిపుణులు చెబుతున్నారు. అయితే స్కిప్పింగ్ అసలు అలవాటు లేని వారు రోజుకు 30 నిమిషాలు చేయడం కష్టం అవుతుంది. కనుక ముందుగా 5 నిమిషాలతో ప్రారంభించాలి. క్రమంగా ఆ సమయాన్ని పెంచుతూ పోవాలి. దీని వల్ల రోజూ 30 నిమిషాల పాటు స్కిప్పింగ్ చేసే సామర్థ్యం వస్తుంది. ఇలా ఈ వ్యాయామం చేస్తే అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. స్కిప్పింగ్ వల్ల గుండెకు చక్కని వ్యాయామం అవుతుంది. దీన్ని అత్యుత్తమ, ఖర్చు లేని కార్డియో వ్యాయామంగా చెప్పవచ్చు. దీని వల్ల శరీరంలోని అన్ని అవయవాలకు రక్తం, ఆక్సిజన్ సరఫరా సక్రమంగా అవుతాయి. రక్త సరఫరా మెరుగు పడుతుంది. బీపీ నియంత్రణలో ఉంటుంది. గుండె ఆరోగ్యం మెరుగు పడుతుంది. హార్ట్ ఎటాక్ రాకుండా చూసుకోవచ్చు.

### కొవ్వు కరుగుతుంది..

స్కిప్పింగ్ వల్ల శ్వాసకోశ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. శరీరంలోని అన్ని భాగాలకు ఆక్సిజన్ సరఫరా పెరుగుతుంది. కార్బన్ డయాక్సైడ్ సులభంగా బయటకు వెళ్లిపోతుంది. స్కిప్పింగ్ చేయడం వల్ల శరీరంలోని అన్ని అవయవాలకు చక్కని వ్యాయామం అవుతుంది. ముఖ్యంగా పొట్ట, తొడలు, పిరుదులకు చక్కని వ్యాయామం అవుతుంది. దీంతో ఆయా భాగాల్లో ఉండే కొవ్వు కరుగుతుంది. శరీరం సన్నగా నాజూగ్గా మారుతుంది. కండరాలు దృఢంగా మారి చక్కని దేహ దారుఢ్యం సొంతమవుతుంది. శరీరంలో శక్తి సామర్థ్యాలు పెరుగుతాయి. యాక్టివ్‌గా ఉంటారు. ఉత్సాహంగా పనిచేస్తారు. నీరసం, అలసట ఉండవు. బద్ద కం పోతుంది. ఈ వ్యాయామం చేయడం వల్ల శరీరం లోని కొవ్వు సులభంగా కరిగిపోతుంది. రోజూ 30 నిమి షాల పాటు స్కిప్పింగ్ చేస్తే శరీరం సుమారుగా 300 క్యాలరీల వరకు శక్తిని ఖర్చు చేస్తుంది. దీంతో ఎంతో మేలు జరుగుతుంది. అధిక బరువు సులభంగా తగ్గుతారు.

### ఎముకల ఆరోగ్యానికి..

స్కిప్పింగ్ చేయడం వల్ల చర్మం సైతం సురక్షితంగా ఉంటుంది. చర్మానికి రక్త సరఫరా పెరుగుతుంది. పోషకాలు లభిస్తాయి. వ్యర్థాలు సులభంగా బయటకు వెళ్లిపోతాయి. చర్మం శుభ్రంగా మారుతుంది. ఆరోగ్యంగా ఉంటుంది. కాంతివంతంగా మారి మెరుస్తుంది. వృద్ధాప్య ఛాయలు తగ్గుతాయి. యవ్వనంగా కనిపిస్తారు. సాధారణంగా వయస్సు మీద పడే కొద్దీ ఎముకలు బలహీనంగా మారుతాయి. దీనికి క్యాల్షియం లోపం తోడైతే ఎముకలు పెళుసుగా మారి త్వరగా విరిగిపోయేందుకు అవకాశాలు ఉంటాయి. అయితే రోజూ స్కిప్పింగ్ చేస్తే వృద్ధాప్యంలో ఎముకల సంబంధిత సమస్యలు వచ్చే అవకాశాలు చాలా తక్కువగా ఉంటాయని సైంటిస్టులు తమ పరిశోధనల్లో తేల్చారు. స్కిప్పింగ్ చేయడం వల్ల వృద్ధాప్యంలో ఎముకలు చాలా బలంగా మారుతాయి. ఇలా ఈ వ్యాయామం మనకు ఎంతో మేలు చేస్తుంది. కనుక రోజూ స్కిప్పింగ్ చేయడం మరిచిపోకండి.

# అధిక బరువుతో అవస్థలు పడుతున్నారా..?

## అయితే ఈ పండ్లను రోజూ తినండి, ఎంతో మేలు జరుగుతుంది..!

ప్రస్తుతం చాలా మంది అధిక బరువు సమస్యతో ఇబ్బందులు పడుతున్నారు. శరీరంలో అధికంగా చేరిన కొవ్వును కరిగించుకునేందుకు నానా అవస్థలు పడుతున్నారు. అధికంగా బరువు పెరిగేందుకు అనేక కారణాలు ఉంటాయి. శారీరక శ్రమ లేకపోవడం, గంటల తరబడి ఒకే చోట కూర్చుని పనిచేయడం, వేళకు భోజనం చేయకపోవడం, అతిగా తినడం, జంక్ ఫుడ్ ఎక్కువగా తినడం, థైరాయిడ్ వంటి దీర్ఘకాలిక అనారోగ్యాలు ఉండడం వంటివి అధికంగా బరువు పెరిగేలా చేస్తాయి. బరువు అధికంగా ఉన్నవారు కచ్చితంగా తగిన జాగ్రత్తలను పాటించాల్సి ఉంటుంది. రోజూ వ్యాయామం చేయాలి. వేళకు భోజనం చేయాలి. తగినన్ని గంటలపాటు నిద్రించాలి. జంక్ ఫుడ్ తినడం తగ్గించాలి. అలాగే ఆహారం విషయంలో అనేక మార్పులు చేసుకోవాలి. ముఖ్యంగా కొన్ని రకాల పండ్లను తింటుండాలి. దీని వల్ల శరీరంలోని కొవ్వు కరిగి బరువు తగ్గుతారు.



### బెర్రీలు, యాపిల్..

అధిక బరువు తగ్గేందుకు గాను బెర్రీ పండ్లు ఎంతో దోహదం చేస్తాయి. స్ట్రాబెర్రీలు, బ్లూబెర్రీలు, రాస్ప్ బెర్రీల వంటి బెర్రీ పండ్లను రోజూ తింటుంటే ఎంతగానో ఉపయోగం ఉంటుంది. ఈ పండ్లలో ఫైబర్ అధికంగా ఉంటుంది. అందువల్ల వీటిని తింటే కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు ఎంతో సహాయం చేస్తుంది. ఈ పండ్లలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు సైతం బరువు తగ్గేందుకు దోహదం చేస్తాయి. రోజూ ఒక యాపిల్ పండును తింటుంటే డాక్టర్ వద్దకు వెళ్లాల్సిన అవసరమే రాదు అని అంటుంటారు. ఆ ప్రకారమే రోజూ ఒక యాపిల్ పండును తింటుంటే శరీరంలోని కొవ్వును కరిగించుకుని అధిక బరువును తగ్గించుకోవచ్చు. బరువు తగ్గేలా చేయడంలో యాపిల్స్ ఎంతో మేలు చేస్తాయి. వీటిల్లో ఉండే ఫైబర్ బరువును నియంత్రణలో ఉంచుతుంది.

### గ్రేప్ ఫ్రూట్, పుచ్చకాయలు..

అధిక బరువు సమస్యతో బాధపడుతున్నవారికి గ్రేప్ ఫ్రూట్ కూడా ఎంతో మేలు చేస్తాయి. వీటిల్లో క్యాలరీలు చాలా తక్కువగా ఉంటాయి. అందువల్ల వీటిని తింటే బరువు తగ్గేందుకు అవకాశాలు ఉంటాయి. ఈ పండ్లను తినడం వల్ల మెటబాలిజం సైతం పెరుగుతుంది. దీంతో క్యాలరీలు ఖర్చవుతాయి. కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. ఈ పండ్లలో అధికంగా ఉండే విటమిన్లు సి, ఎ బరువు తగ్గేందుకు సహాయం చేస్తాయి. పుచ్చకాయలు మనకు కేవలం వేసవిలోనే కాదు, ప్రస్తుతం అన్ని సీజన్లలోనూ అందుబాటులో ఉంటున్నాయి. అందువల్ల పుచ్చకాయలను తింటే ఎంతో మేలు జరుగుతుంది. ముఖ్యంగా ఈ పండ్లను తింటే కడుపు నిండిన భావన కలిగి ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. ఆహారం తక్కువగా తినేలా చేస్తాయి. దీని వల్ల బరువు తగ్గడం తేలికవుతుంది.

### పియర్స్, కివి, అవకాడో..

పియర్స్ పండ్లను రోజువారి ఆహారంలో భాగం చేసుకున్నా కూడా మేలు జరుగుతుంది. ఈ పండ్లు కూడా బరువును తగ్గించడంలో అద్భుతంగా పనిచేస్తాయి. ఈ పండ్లలోనూ ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. బరువు తగ్గేలా చేస్తుంది. ఈ పండ్లలో ఉండే విటమిన్ సి రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. శరీరం ఆరోగ్యంగా ఉండేలా చూస్తుంది. రోజూ ఒక కివి పండును తింటున్నా కూడా ఎంతో ఉపయోగం ఉంటుంది. కివి పండ్లను తింటే ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. అజీర్తి ఉండదు. శరీరంలో కొవ్వు పేరుకుపోకుండా చూసుకోవచ్చు. దీని వల్ల అధిక బరువు తగ్గుతారు. రోజూ ఒక అవకాడోను తింటున్నా కూడా అధిక బరువును తగ్గించుకోవచ్చు. ఈ పండ్లలో ఉండే ఆరోగ్యకరమైన కొవ్వులు గుండెను ఆరోగ్యంగా ఉంచడమే కాకుండా బరువు తగ్గేందుకు కూడా దోహదం చేస్తాయి. ఇలా ఆయా రకాల పండ్లను తరచూ తింటుంటే అధిక బరువును సులభంగా తగ్గించుకోవచ్చు. ఆరోగ్యంగా ఉండవచ్చు. ప్రస్తుతం చాలా మంది అధిక బరువు సమస్యతో ఇబ్బందులు పడుతున్నారు. శరీరంలో అధికంగా చేరిన కొవ్వును కరిగించుకునేందుకు నానా అవస్థలు పడుతున్నారు. అధికంగా బరువు పెరిగేందుకు అనేక కారణాలు ఉంటాయి. శారీరక శ్రమ లేకపోవడం,

గంటల తరబడి ఒకే చోట కూర్చుని పనిచేయడం, వేళకు భోజనం చేయకపోవడం, అతిగా తినడం, జంక్ ఫుడ్ ఎక్కువగా తినడం, థైరాయిడ్ వంటి దీర్ఘకాలిక అనారోగ్యాలు ఉండడం వంటివి అధికంగా బరువు పెరిగేలా చేస్తాయి. బరువు అధికంగా ఉన్నవారు కచ్చితంగా తగిన జాగ్రత్తలను పాటించాల్సి ఉంటుంది. రోజూ వ్యాయామం చేయాలి. వేళకు భోజనం చేయాలి. తగినన్ని గంటలపాటు నిద్రించాలి. జంక్ ఫుడ్ తినడం తగ్గించాలి. అలాగే ఆహారం విషయంలో అనేక మార్పులు చేసుకోవాలి. ముఖ్యంగా కొన్ని రకాల పండ్లను తింటుండాలి. దీని వల్ల శరీరంలోని కొవ్వు కరిగి బరువు తగ్గుతారు.

# రైతులకు అండగా ప్రజా ప్రభుత్వం

- అందుబాటులో సీసీఐ కొనుగోలు కేంద్రాలు
- పత్తి రైతులు సద్వినియోగం చేసుకోవాలి
- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- హాజరైన ఇన్‌చార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్
- హన్మాజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జడ్పీ ఉన్నత పాఠశాలలో ఆకస్మిక తనిఖీ



**నేటి సాక్షి, వేములవాడ/ కోనరావుపేట:** రైతులకు అండగా ప్రజా ప్రభుత్వం నిలుస్తుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. వేములవాడ అర్బన్ మండలం నాంపల్లిలోని లక్ష్మీ నరసింహ కాటన్ ఇండస్ట్రీస్, సంకేపల్లిలోని లక్ష్మీ ఇండస్ట్రీస్, కోనరావుపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో శ్రీ కావేరి కాటన్ ఇండస్ట్రీస్ సీసీఐ కొనుగోలు కేంద్రాలను సోమవారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఇన్‌చార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. జిల్లాలోని పత్తి రైతులకు ఇబ్బందులు కలుగకుండా, మద్దతు ధర వచ్చేలా వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో మాట్లాడడంతో స్థానికంగా సీసీఐ కొనుగోలు కొనసాగిస్తున్నారని స్పష్టం చేశారు. జిల్లాలో సీసీఐ ఆధ్వర్యంలో ఐదు జిన్నింగ్ మిల్లుల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారని, వేములవాడ పరిధిలో రెండు, కోనరావుపేట మండలంలో ఒకటి, ఇల్లంతకుంట మండలంలో రెండు ఉన్నాయని తెలిపారు. రైతులు తమ సమీపంలోని ఆయా సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో పత్తి విక్రయించి మద్దతు పొందాలని పిలుపు నిచ్చారు.పత్తి నాణ్యత ఆధారంగా క్వింటాలుకు రూ. 7689 నుంచి 8110 మద్దతు ధర ఉందని వెల్లడించారు. ప్రజా ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తుందని, వారి సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేస్తుందని తెలిపారు. 20 నెలల కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా రూ. లక్ష కోట్లకు పైగా రైతు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు వెచ్చించిందని వెల్లడించారు. 20 వేల కోట్లకు పైగా రుణమాఫీ రైతులకు చేసిందని తెలిపారు. సన్న వడ్లు పండించే రైతులకు క్వింటాలుకు అదనంగా రూపాయల 500 అందజేస్తుందని వివరించారు. ఇప్పటికే జిల్లాలోని ఆయా మండలాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధరకు దాన్యం కొనుగోలు చేస్తుందని స్పష్టం చేశారు. రైతులకు ఇబ్బందులు కలుగకుండా కొనుగోళ్లు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. ఈ ఏడాది 46 వేల ఎకరాల్లో పత్తి సాగు చేశారని, జిల్లాలో 5 లక్షలకు పైగా క్వింటాళ్ల పత్తి దిగుబడి వస్తుందని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారని తెలిపారు. 'కపాస్ కిసాన్'లో రైతులు స్లాట్ బుక్ చేసుకోవాలని సూచించారు. సీసీఐ, మార్కెటింగ్, ఇతర శాఖల అధికారులు సమన్వయంతో రైతులకు వసతులు కల్పించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్లు రొండి రాజు, కచ్చకాయల ఎల్లయ్య, వేములవాడ ఆర్డీవో రాధాభాయ్, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి ప్రకాష్, సీసీఐ సీపీఓ రఘురామ్ తహసీల్దార్లు విజయ్ ప్రకాశ్ రావు, వరలక్ష్మీ, ఎంపీడీఓలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



తన అభిమానికి విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ బైక్‌ను బహూకరించారు. వేములవాడ పట్టణం నాంపల్లి కి చెందిన కదురు బాలయ్య గత ఎన్నికల్లో తాను నిత్యం అమ్మే కూరగాయల బండిని తన ప్రచార సాధనంగా చేసుకొని మైక్ లో జననేత ఆది శ్రీనన్నను గెలిపించాలని ఊరూరు తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఆ సమయంలో అతని బైక్ పాడైపోయిన విషయం ప్రభుత్వ విప్ కు తెలియగా, ఆయన వెంటనే బాలయ్య ఇంటికి వెళ్లి, దంపతులకు నూతన వస్త్రాలు అందజేశారు. వెంటనే బాలయ్యకు నూతన బైక్(ఎక్స్ఎల్) ను కొనిచ్చి సోమవారం అందజేశారు.

\- నేటి సాక్షి, వేములవాడ

# ప్రజావాణి అర్జీలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

ఇన్‌చార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ • ప్రజావాణికి 149 దరఖాస్తులు



**నేటి సాక్షి, సిరిసిల్ల:** ప్రతి సోమవారం ప్రజావాణికి వచ్చే అర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఇన్‌చార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించగా, ఇంచార్జి కలెక్టర్ హాజరై ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. మొత్తం 149 అర్జీలు రాగా, వాటిని పరిశీలించి సంబంధిత శాఖల అధికారులకు అందజేసి, గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. ఇప్పటివరకు ఆయా శాఖల వారీగా వచ్చిన దరఖాస్తులు ఎన్ని పరిష్కారమయ్యాయి? తదితర వివరాలపై ఆరా తీశారు. అన్ని దరఖాస్తులు ఆన్లైన్లో పూర్తిగా పరిష్కరించాలని పెండింగ్ పెట్టవద్దని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు బాధ్యులు తప్పనిసరిగా ప్రజావాణికి హాజరుకావాలని స్పష్టం చేశారు. మండలాల ప్రత్యేక అధికారులు ఇందిరమ్మ ఇండ్లు, ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఇతర అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు అమలు పరిశీలించాలని సూచించారు. రెవెన్యూ కు 58, డీఆర్డీఓ కు 20, హౌసింగ్ కు 14, ఎస్డీసీకి 11, డీపీఓ కు 7, డీఈఓ 6, డీఎంహెచ్ఓ, సెస్ కు ఐదు చొప్పున, మున్సిపల్ కమిషనర్ సిరిసిల్ల, ఉపాధి కల్పన అధికారికి మూడు చొప్పున, డీసీఎస్ఓ, ఎక్సైజ్ ఆఫీసు కు రెండు చొప్పున, డీసీఓ, ఫారెస్ట్ అధికారి, రిజిస్ట్రార్, డీఎస్సీడీఓ, డీవీహెచ్ఓ, డీ ఎం ఆర్టీసీ సిరిసిల్ల, జిల్లా సంక్షేమ అధికారి, ఆర్ అండ్ బీ, ఇరిగేషన్, ఎల్ డీ ఎం కు ఒకటి చొప్పున వచ్చాయి. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు రాధాభాయ్, డీఆర్డీఓ శేషాద్రి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత తదితరులు పాల్గొన్నారు.

# దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి



**నేటి సాక్షి, మంచిర్యాల:** ప్రజావాణిలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావులతో కలిసి అర్జీదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మత్స్య కార్మిక కుటుంబాల అభ్యున్నతే లక్ష్యం

- జిల్లాలో 1కోటి48 లక్షల పిల్లలు విడుదల చేస్తాం
- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



**నేటి సాక్షి, కోనరావుపేట:** మత్స్య కార్మిక కుటుంబాల ఆర్థిక అభ్యున్నతే లక్ష్యమని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. మత్స్యశాఖ ఆధ్వర్యంలో మల్కపేట రిజర్వాయర్ లో ఉచితంగా చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించగా, ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మత్స్యకారులకు 100% సబ్సిడీతో ఉచిత చేప బిల్లలను పంపిణీ చేసే కార్యక్రమాన్ని యజ్ఞంలా నిర్వహిస్తున్నారని తెలిపారు. చేపలను తినడం వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. మత్స్యకారులు అన్ని అవకాశాలను అందిపుచ్చుకోనికి ముందుకు పోవాలని పిలుపునిచ్చారు. జిల్లాలోని 456 చెరువుల్లో రూ. కోటి 78 లక్షల విలువైన 1కోటి 48 లక్షల చేప పిల్లల విడుదల కార్యక్రమాన్ని జిల్లాలోని అన్ని ప్రాజెక్టులు, రిజర్వాయర్లు, చెరువుల్లో నిర్వహించనున్నామని తెలిపారు. మల్కపేట రిజర్వాయర్లో మొత్తం 7 లక్షల 50 వేల చేపపిల్లలు పోసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని వెల్లడించారు. 80 నుంచి 100 ఎం ఎం సైజ్ ఉన్న 1,74, 674 చేప పిల్లలు పోశారు. మత్స్య కారులకు ఉపాధి కల్పించేందుకు కేజ్ కల్చర్, ఇతర విధానాలు అమలు చేస్తామని వివరించారు. ఈ ప్రాంత అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రోడ్లు, బ్రిడ్జిల నిర్మాణ పనులు త్వరలో ప్రారంభిస్తామని వెల్లడించారు. మల్కపేట రిజర్వాయర్ పనులను పూర్తి చేసి ఎల్లారెడ్డిపేట, కోనరావుపేట మండలంలోని గ్రామాల పొలాలకు సాగు నీరు విడుదల చేశామని గుర్తు చేశారు. మల్కపేట రిజర్వాయర్ పైకి వెళ్లే సీసీ రోడ్డు పనులను త్వరగా పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వేములవాడ ఆర్డీఓ రాధాభాయ్, జిల్లా మత్స్య శాఖ అధికారి సౌజన్య, జిల్లా నీటి పారుదల శాఖ అధికారి కిశోర్ కుమార్, డీఏఓ అఫ్జల్ బేగం తదితరులు పాల్గొన్నారు.

# బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యం

గ్రీవెన్స్ డేలో 23 ఫిర్యాదులు స్వీకరణ

సిరిసిల్ల ఎస్పీ మహేష్ బి.గితే

**నేటి సాక్షి, సిరిసిల్ల:** ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఎస్పీ మహేష్. బి.గితే తెలిపారు. సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్‌డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 23 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్‌కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.



నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
మంగళవారం 4 నవంబర్ 2025 కరీంనగర్


# ఉమెన్ ఇండియా క్రికెటర్స్‌కు బీసీసీఐ భారీ నజరానా



మహిళ క్రికెట్ లో విశ్వ విజేతగా నిలిచిన క్రికెట్ టీమ్ కు రూ.51 కోట్ల రూపాయలు ప్రైజ్ మనీ ఇవ్వబోతోంది. ఇంతటి మొత్తాన్ని పురుషుల జట్లకు కూడా ఇప్పటివరకూ బీసీసీఐ ఇవ్వలేదు. అటు, గత ఎడిషన్‌తో పోలిస్తే ఈసారి ఐసీసీ కూడా ప్రైజ్ మనీనీ దాదాపు మూడు రెట్లు పెంచింది. దీంతో మన మహిళా క్రికెటర్లు పండుగ చేసుకోబోతున్నారు. ఇదే కాదు, భారత మహిళల విజయానికి ఇంకా ఎన్నో సంస్థలు భారీగా క్యాష్ రివార్డులు అందించేందుకు ముందుకు వస్తున్నాయి. ఈ టోర్నీలో విజేత, రన్నరప్, ఇతర జట్ల కోసం మొత్తంగా ఐసీసీ 13.88 మిలియన్ డాలర్లు (రూ.123 కోట్లు) ప్రైజ్ మనీ పూల్‌ను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. అంతకుముందు, వరల్డ్ కప్ టోర్నీతో పోలిస్తే ఇది 297 శాతం ఎక్కువ. ఇక విజేతకు ఇచ్చే ప్రైజ్ మనీ కూడా గతంతో పోలిస్తే 239 శాతం మేర పెరిగింది. 2023 వరల్డ్ కప్ విజేతగా నిలిచిన పురుష జట్టుకు ఇచ్చిన ప్రైజ్ మనీ కంటే ఇది అధికం. ఇక ఐసీసీ మహిళల ప్రపంచకప్ ఫైనల్‌లో భారత జట్టు చరిత్ర సృష్టించింది. శఫాలీ వర్మ అద్భుత ఆల్‌రౌండ్ ప్రదర్శనతో భారత్‌కు తొలి వరల్డ్‌కప్ టైటిల్ అందించింది. నాకౌట్ దశకు ముందు జట్టులోకి చివరి వేళ చేర్చబడిన శఫాలీ, ఫైనల్‌లో 87 పరుగులు సాధించి, తర్వాత కీలక వికెట్లు తీసి మ్యాచ్‌ను భారత్ వైపు తిప్పింది. ఆమెతో పాటు దీప్తి శర్మ కూడా అద్భుత ఆల్‌రౌండ్ ప్రదర్శన కనబర్చింది. ఫలితంగా భారత్ దీర్ఘ కాలంగా ఎదురుచూస్తున్న తొలి ప్రపంచకప్ ట్రోఫీని గెలుచుకుంది. లారా వోల్వార్డ్ శతకంతో పోరాడిన దక్షిణాఫ్రికా మరోసారి రన్నరప్‌గా ముగిసింది. భారత్ తొలి బ్యాటింగ్‌లో 7 వికెట్ల నష్టానికి 298 పరుగులు చేసింది. శతకం లేకుండా జట్టు సాధించిన మూడవ అతిపెద్ద స్కోరు ఇది. ఓపెనర్ స్మృతి మంధాన హిస్టరీ క్రియేట్ చేసింది. ఫైనల్‌లో చేసిన 45 పరుగులతో మరో అరుదైన మైలురాయిని చేరుకుంది. ఒక వరల్డ్ కప్ ఎడిషన్‌లో అత్యధిక పరుగులు చేసిన భారత బ్యాటర్‌గా రికార్డు సృష్టించింది. ఆమె ఈ సీజన్‌లో 434 పరుగులు చేసింది. ఇంతకుముందు ఈ రికార్డు లెజెండరీ బ్యాటర్ మిథాలీ రాజ్ పేరిట ఉండేది. 2017 ఎడిషన్‌లో మిథాలీ 409 పరుగులు చేసింది.

## ప్రపంచ విజేతలపై ప్రశంసల వర్షం

భారత్ ప్రపంచ ఛాంపియన్?గా నిలిచింది. ఫైనల్?లో సౌతాఫ్రికాను ఓడించి సగర్వంగా కప్పును ముద్దాడంది. దీంతో ప్రపంచ కప్ గెలిచిన భారత మహిళాల జట్టుపై ప్రశంసల జల్లు కురుస్తుంది. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ టీమ్?ఇండియాకు అభినందనలు తెలిపారు. మహిళల జట్టు అసమాన ప్రతిభ, అద్వితీయ ప్రదర్శనకు తగిన ఫలితం లభించిందని మోదీ అన్నారు. విశ్వవిజేతగా నిలిచిన భారత జట్టుకు అభినందనలు తెలిపిన రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము భారత అమ్మాయిలు చరిత్ర సృష్టించారని ఎక్స్ వేదికగా కొనియాడారు. 'మహిళల అసమాన ప్రతిభ, అద్వితీయ ప్రదర్శనకు తగిన ఫలితం లభించింది. ఈ గెలుపు మహిళల క్రికెట్‌ను మరింత ఉన్నతస్థాయికి తీసుకెళుతుంది. ఫైనల్‌లో గొప్ప నైపుణ్యం, ఆత్మవిశ్వాసంతో ప్రదర్శన చేశారు. ప్లేయర్లందరికీ శుభాకాంక్షలు. ఈ చరిత్రాత్మక విజయం భవిష్యత్ తరాలను క్రీడలవైపు మళ్లిస్తుంది' అని మోదీ ట్వీట్ చేశారు. 'టోర్నీ ఆసాంతం ఆటగాళ్లు అసాధారణ సమష్టి కృషి, పట్టుదలను ప్రదర్శించారని మెచ్చుకున్నారు. ఈ చారిత్రాత్మక విజయం భవిష్యత్తు ఛాంపియన్లకు స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. భారత జట్టుకు శుభాకాంక్షలు' తెలిపిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా. "ఈ విజయం లక్షలాది మంది అమ్మాయిలకు స్ఫూర్తిదాయక మార్గాన్ని సుగమం చేస్తుందన్నారు. ఉమెన్ ఇన్ బ్లూ చరిత్ర సృష్టించింది"- లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. 'అమ్మాయిల తెగువ, పోరాటం భారత్‌కు కీర్తిని తెచ్చిపెట్టాయని, వారు కేవలం ట్రోఫీని మాత్రమే పొందలేదని జాతీయ స్ఫూర్తిని రగిల్చారని ప్రశంసించారు. అమ్మాయిలు కేవలం కప్పును గెలుచుకోవడమే కాదు ప్రతి భారతీయుడి హృదయాన్ని గెలుచుకున్నారని' కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కొనియాడారు. భారత మహిళా క్రికెట్ ప్రయాణంలో ఇదోక అద్భుతమైన క్షణమని క్రికెట్ దిగ్గజం సచిన్ తెందుల్కర్ అన్నాడు. దేశంలోని యువతులకు ఈ విజయం ప్రేరణగా నిలుస్తుందన్నారు. నిర్భయంగా, నమ్మకంతో ఆడిన ఆట ప్రతి భారతీయుడిని గర్వపడేలా చేసిందని స్టార్ ఆటగాడు విరాట్ కోహ్లీ అన్నాడు. ప్రశంసలకు వారంతా పూర్తి అర్హులు అని ఈ విజయం రాబోయే తరాలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందన్నారు. రెండు దశాబ్దాల కలను హర్మన్‌ప్రీత్ బృందం నిజం చేసిందని భారత మహిళ క్రికెట్ దిగ్గజం మిథాలీ రాజ్ అన్నారు. చారిత్రాత్మక విజయం సాధించిన భారత జట్టుకు ఐసీసీ ఛైర్మన్ జై షా అభినందనలు తెలిపారు. భారత మహిళల క్రికెట్ ప్రయాణం అద్భుతంగా సాగుతోందన్నారు. విజేతగా నిలిచిన భారత జట్టుకు గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్ అభినందనలు తెలిపారు. హర్మన్ బృందం భారత మహిళ క్రికెట్‌లో సరికొత్త అధ్యాయాన్ని లిఖించిందని మైక్రోసాఫ్ట్ సత్య నాదేళ్ల కొనియాడారు. మ్యాచ్‌ను ఆస్ట్రేలియాలో సిరీస్ ఆడుతున్న భారత పురుషుల జట్టు చాలా ఆసక్తికరంగా వీక్షించింది. కోచ్ గౌతమ్ గంభీర్, పేసర్ బుమ్రా, రింకు సింగ్ తదితరులు మ్యాచ్ చూస్తున్న దృశ్యాన్ని బీసీసీఐ షేర్ చేసుకున్నారు.

## భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిగా నిలిచారు

**ట్వీట్ చేసిన టీమిండియా క్రికెటర్ కోహ్లీ**



మహిళల వన్డే ప్రపంచకప్ 2025లో విజేతగా నిలిచిన భారత మహిళల జట్టుపై టీమిండియా మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ ప్రశంసల జల్లు కురిపించాడు. ఈ విజయంతో ఎన్నో తరాలకు స్ఫూర్తిగా నిలిచారని కొనియాడాడు. ఈ గెలుపుతో ప్రతీ భారతీయుడు గర్వ పడుతున్నాడని, ఈ విజయానికి భారత అమ్మాయిలు పూర్తి అర్హులని పేర్కొన్నాడు. ఈ మేరకు కోహ్లీ సోషల్ మీడియా వేదికగా ఓ పోస్ట్‌ను షేర్ చేశాడు. ప్రపంచకప్‌తో ఉన్న మహిళల జట్టు ఫొటోను కూడా పంచుకున్నాడు.'భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిగా నిలిచారు. మీ ఫియర్‌లెస్ క్రికెట్, ఆత్మ విశ్వాసంతో ప్రతి భారతీయుడి గర్వించేలా చేశారు. మీరు అన్ని ప్రశంసలకు అర్హులు. ఈ క్షణాన్ని పూర్తి స్థాయిలో ఆస్వాదించండి. హర్మన్ సేన అద్భుత ప్రదర్శన కనబర్చింది. జై హింద్.'అని విరాట్ కోహ్లీ ట్వీట్ చేశాడు. విరాట్ కోహ్లీతో పాటు క్రీడా, సినీ, రాజకీయ ప్రముఖులు కూడా భారత విజయాన్ని సోషల్ మీడియా వేదికగా కొనియాడారు.'1983 సంవత్సరం ఒక తరాన్ని పెద్ద కలలు కనడానికి, వాటిని నెరవేర్చుకునేందుకు స్ఫూర్తినిచ్చింది. నేడు మన మహిళల క్రికెట్ అద్భుతమైన విజయాన్ని అందుకుంది. దేశవ్యాప్తంగా ఉన్న యువతులు బ్యాట్, బాల్ పట్టి మైదానంలో అడుగుపెట్టడానికి, తాము కూడా ఒక రోజు ట్రోఫీని గెలవగలమనే నమ్మకం కలిగిలే ఈ విజయం స్ఫూర్తినిచ్చింది. భారత మహిళల క్రికెట్ ప్రయాణంలో ఇది ఒక చారిత్రాత్మక ఘట్టం. టీమిండియా చాలా బాగా ఆడింది. దేశం మొత్తం గర్వపడేలా చేసింది.'అని సచిన్ ట్వీట్ చేశాడు. భారత మహిళల జట్టు కేవలం చరిత్ర సృష్టించలేదని, భవిష్యత్తులో ఆడపిల్లలకు స్ఫూర్తినిచ్చే ఒక మహత్తర వారసత్వాన్ని నెలకొల్పారని టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నాడు. 'భారత క్రికెట్‌కు ఇదో చారిత్రక ఘట్టం. మన మహిళల జట్టు పట్టుదల, ఓర్పు, విశ్వాసంతో ఏదైనా సాధిస్తుందని ప్రపంచానికి చూపించారు. వారికి నా అభినందనలు'అని టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ట్వీట్ చేశాడు. 'ఈ జట్టు చూపిన అసాధారణ ధైర్యం, విశ్వాసం అద్భుతం. మీరు దేశం మొత్తాన్ని గర్వపడేలా చేశారు. ఛాంపియన్స్, మీకు హృదయపూర్వక అభినందనలు'అని టీమిండియా వన్డే, టెస్ట్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ పేర్కొన్నాడు.

## యువరాజ్ సింగ్ నా ఆరాధ్య క్రికెటర్

**లెఫ్టార్మ్ స్పిన్నర్ నల్లపురెడ్డి శ్రీచరణి**



దిగ్గజ ఆల్‌రౌండర్ యువరాజ్ సింగ్ తన ఆరాధ్య క్రికెటర్ అని టీమిండియా మహిళల జట్టు లెఫ్టార్మ్ స్పిన్నర్ నల్లపురెడ్డి శ్రీచరణి తెలిపింది. యువరాజ్ సింగ్ కొట్టిన 6 బంతుల్లో 6 సిక్స్‌ల వీడియోను లెక్కలేనన్ని సార్లు చూశానని చెప్పింది. యువరాజ్ సింగ్‌లా సిక్స్‌లు కొట్టడం తన కోరిక అని ఈ కడప అమ్మాయి తన మనసులోని మాటను బయట పెట్టింది. మహిళల వన్డే ప్రపంచకప్ 2025 గెలిచిన హర్మన్‌ప్రీత్ కౌర్ సారథ్యంలోని భారత జట్టులో నల్లపు రెడ్డి శ్రీచరణి కీలక సభ్యురాలు. ఈ లెఫ్టార్మ్ స్పిన్నర్ అద్వితీయమైన ప్రదర్శనతో భారత విజయంలో కీలక పాత్ర పోషించింది. 9 మ్యాచ్‌ల్లో 4.96 ఎకానమీతో 14 వికెట్లు పడగొట్టింది. అత్యుత్తమ ప్రదర్శన(3/41). దీప్తి శర్మ(19) తర్వాత భారత తరఫున సెకండ్ హయ్యెస్ట్ వికెట్ టేకర్‌గా నిలిచింది. ప్రత్యర్థికి పరుగులివ్వకుండా కట్టడి చేయడం శ్రీచరణి ప్రత్యేకత. ఫైనల్లో కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ పూర్తిగా శ్రీచరణిపైనే ఆధారపడింది. ఒక ఎండ్‌లో శ్రీ చరణితో కట్టడిగా బౌలింగ్ చేయించి.. మరో ఎండ్‌లో వికెట్ల కోసం హర్మన్ ప్రయత్నించింది. సౌతాఫ్రికా బ్యాటర్ బోష్‌ను శ్రీ చరణి డకౌట్‌గా పెవిలియన్ చేర్చిన తీరు అద్భుతం. 21 ఏళ్ల వయసులోనే ఎలాంటి ఒత్తిడి లేకుండా సరైన లైన్ అండ్ లెంగ్త్‌లో బౌలింగ్ చేసిన శ్రీ చరణి అందర్నీ ఆశ్చర్యపరిచింది. ఈ టోర్నీ ప్రారంభానికి ముందు ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో శ్రీ చరణి తన ఆరాధ్య క్రికెటర్ ఎవరో చెప్పింది. యువరాజ్ సింగ్‌తో పాటు స్మృతి మంధాన, హర్మన్‌ప్రీత్ కౌర్, జెమీమా తన ఫేవరేట్ క్రికెటర్లని తెలిపింది. 'క్రికెట్‌లో యువరాజ్ సింగ్, స్మృతి మంధాన, హర్మన్, జెమీమా అంటే నాకు చాలా ఇష్టం. యువరాజ్ సింగ్ ఆరు బంతుల్లో ఆరు సిక్సులు కొట్టిన వీడియో అయితే ఇప్పటివరకు ఓ లక్ష సార్లు చూడొచ్చు. ఎప్పటికైనా యువరాజ్ సింగ్‌లా సిక్సర్లు కొట్టాలనేది నా కోరిక. ప్రస్తుతానికైతే బౌలింగ్ పైనే ఫోకస పెట్టాను. జట్టు అవసరానికి తగ్గట్టు బ్యాటింగ్‌లోనూ సత్తా చాటడానికి ప్రయత్నిస్తాను.'అని చెప్పుకొచ్చింది. ఆంధ్రప్రదేశ్, కడప జిల్లాలోని యర్రంపల్లి గ్రామానికి చెందిన శ్రీచరణి అనూహ్యంగా క్రికెట్‌వైపు అడుగులు వేసింది. ఆమె జీవిత ప్రయాణం గురించి వింటే ప్రపంచకప్ గెలిపించడానికే ఆమె క్రికెట్‌ను కెరీర్‌గా ఎంచుకుందా అనిపిస్తోంది. శ్రీ చరణి తొలుత ఖోఖోలో జాతీయస్థాయిలో రాణించింది. అథ్లెటిక్స్‌లోనూ అవకాశం అందుకుంది. కానీ పదోతరగతి చదువుతున్న సమయంలో క్రికెట్‌పై ఉన్న మక్కువతో ఈ ఆటను కెరీర్‌గా ఎంచుకుంది. ముందుగా తన నిర్ణయాన్ని తండ్రి చంద్రశేఖర రెడ్డి, తల్లి రేణుక వ్యతిరేకించారు. కానీ కూతురు పట్టుదల చూసి ఆ దిశగా ప్రోత్సహించారు.



## గేమ్‌ఛేంజర్ దీప్తి శర్మ

భారత మహిళా క్రికెట్ జట్టు చిరకాల స్వప్నం సాకారమైంది. ఆల్‌రౌండర్ దీప్తి శర్మ అద్భుత ప్రదర్శనతో భారత్ తొలిసారిగా మహిళల ప్రపంచకప్ కిరీటాన్ని కైవసం చేసుకుంది. ఆదివారం నవీ ముంబయిలో జరిగిన ఫైనల్లో భారత్, దక్షిణాఫ్రికాను ఓడించి సరికొత్త చరిత్ర లిఖించింది.? ఫైనల్‌లో ఆల్?రౌండర్ ఆటతీరుతో రాణించిన దీప్తి శర్మ ఆటను ఎంత మెచ్చుకున్నా తక్కువే అవుతుంది. టోర్నీ మొత్తంలో అద్భుతమైన ప్రదర్శన కనబర్చి గేమ్ ఛేంజర్‌గా నిలిచింది. దీప్తి టోర్నమెంట్ మొత్తంలో 215 పరుగులు చేసి, 22 వికెట్లు పడగొట్టింది. ఈ అసాధారణ ప్రదర్శనకు గాను ఆమెకు 'ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్' పురస్కారం లభించింది. ఈ క్రమంలోనే ఆల్ రౌండర్ ప్రదర్శనతో దీప్తి కొన్ని అరుదైన రికార్డులను సొంతం చేసుకుంది. పురుషుల వరల్డ్ కప్‌లోనూ సాధ్యం కాని రికార్డును దీప్తి శర్మ సాధించి ప్రపంచ క్రికెట్ యవనికపై కొత్త చరిత్రను లిఖించింది. దీప్తి శర్మ పురుషులు, మహిళల ప్రపంచ కప్‌ల చరిత్రలో ఒకే ఎడిషన్‌లో 200కు పైగా పరుగులు, 20కిపైగా వికెట్లు సాధించిన మొట్టమొదటి క్రీడాకారిణిగా నిలిచింది. దీంతో ప్రపంచ క్రికెట్‌లో సరికొత్త బెంచ్‌మార్క్‌ను సెట్ చేసింది. బౌలింగ్‌లో దీప్తి ప్రత్యర్థులను ఓ ఆటాడేసింది. కీలకమైన ఫైనల్?లో దక్షిణాఫ్రికా బ్యాటింగ్ ఆర్డర్‌ను కూల్చింది. ఏకంగా 5/39 గణాంకాలతో అదరగొట్టింది. దీంతో ప్రపంచ కప్ ఫైనల్లో ఐదు వికెట్లు తీసిన భారత తొలి మహిళగా రికార్డు సృష్టించింది. ఈ టోర్నమెంట్‌లో దీప్తి 22 వికెట్లు తీసి, ప్రపంచకప్ సింగిల్ ఎడిషన్?లో అత్యధిక వికెట్లు తీసిన భారత బౌలర్?గా రికార్డు కొట్టింది. ఈ క్రమంలోనే శుభాంగి కులకర్ణి, నీతూ డేవిడ్ (20 వికెట్లు) రికార్డును బద్దలు కొట్టింది. అలాగే, ఓవరాల్‌గా భారత తరఫున ప్రపంచ కప్‌లో అత్యధిక వికెట్లు తీసిన వారిలో జులన్ గోస్వామి (43) తర్వాత 36 వికెట్లతో రెండో స్థానంలో నిలిచింది. ఫైనల్‌లో భారత జట్టు విశ్వవిజేత కావడంలో దీప్తి శర్మ కీలక పాత్ర పోషించింది. ఫైనల్ మ్యాచ్‌లో ఎలాంటి ఒత్తిడి లేకుండా ఒకవైపు స్కోర్‌బోర్డ్‌ను పరిగెట్టిస్తూ మరోవైపు భాగస్వామ్యాలను నిర్మిస్తూ తమ మైండ్‌తో గేమ్ ఆడింది. బ్యాటింగ్‌లో జట్టు కష్టాల్లో ఉన్నప్పుడు జట్టుకు అండగా నిలిచి, 58 పరుగులు చేసి స్కోరు బోర్డును పటిష్టం చేసింది. టోర్నీ మొత్తంలో 215 పరుగులు చేసింది. అందులో మూడు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ముఖ్యంగా ఫైనల్లో ఒత్తిడిని తట్టుకొని ఆమె చేసిన 58 పరుగులు ఎంతో అమూల్యమైనవి. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన భారత జట్టులో స్మృతి మంధాన (45), షఫాలీ వర్మ (87) శుభారంభం ఇచ్చారు. ఆ తర్వాత, దీప్తి శర్మ (58), రిచా ఘోష్ (34) మెరుపు ఇన్నింగ్స్‌లతో భారత్ 298/7 భారీ స్కోరు సాధించింది. అనంతరం 299 పరుగుల లక్ష్య ఛేదనలో దక్షిణాఫ్రికా కెప్టెన్ లారా వోల్వార్ట్ (101) అద్భుత సెంచరీతో పోరాడింది. సెమీఫైనల్లో 169 పరుగులు చేసిన వోల్వార్ట్, ఇక్కడ కూడా అదే ఫామ్‌ను కొనసాగించింది. అయితే, ఆమె సెంచరీ సాధించిన వెంటనే దీప్తి శర్మ తన 'గేమ్ ఛేంజింగ్' స్పెల్‌తో వోల్వార్ట్‌ను, ఆనర్ డెర్క్‌సెన్ (37)ను అవుట్ చేసింది. ఈ దెబ్బతో దక్షిణాఫ్రికా 246 పరుగులకే ఆలౌట్ అయింది. ఫలితంగా, భారత జట్టు తమ క్రీడా చరిత్రలో సరికొత్త అధ్యాయాన్ని లిఖించి, తొలి మహిళల ప్రపంచ కప్ ట్రోఫీని గెలుచుకుంది. ఈ విజయంలో దీప్తి శర్మ ప్రదర్శన చిరస్మరణీయంగా నిలిచింది.



## షెఫాలీ వర్మ అరుదైన రికార్డులు

మహిళల వన్డే ప్రపంచ కప్ 2025 ఫైనల్లో అరుదైన రికార్డును టీమిండియా ఓపెనర్ షఫాలీ వర్మ చేజార్చుకుంది. నవంబర్ 2న నవీ ముంబైలోని డివై పాటిల్ స్పోర్ట్స్ అకాడమీలో దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచులో ఇండియా స్టార్ ఓపెనర్ షెఫాలీ వర్మ ఫైనల్‌లో సెంచరీ చేయడంలో విఫలమైంది. అయితే షఫాలీ 87 పరుగులు చేసి మహిళల వన్డే ప్రపంచ కప్ ఫైనల్‌లో అత్యధిక వ్యక్తిగత స్కోరు రికార్డు తన ఖాతాలో వేసుకుంది. ఫైనల్‌లో సెంచరీ చేసింటే ఈ ఘనత సాధించిన తొలి భారతీయ క్రికెటర్ రికార్డు ఆమె ఖాతాలో చేరేది. ఉత్కంఠ భరితంగా సాగిన ఫైనల్లో దక్షిణాఫ్రికాపై 52 పరుగుల తేడాతో భారత్ విజయం సాధించింది. 2017 వన్డే వరల్డ్ కప్ ఫైనల్లో భారత ఓపెనర్ పూనం రౌత్ చేసిన 86 పరుగులే ఇప్పటివరకూ అత్యధికం. తాజాగా షఫాలీ వర్మ 87 పరుగులతో వన్డే వరల్డ్ కప్ ఫైనల్లో అత్యధిక వ్యక్తిగత పరుగులు చేసిన భారత బ్యాటర్‌గా నిలిచింది. ఈ మ్యాచులో షఫాలీ వర్మ బంతితోనూ అద్భుతం చేసింది. కీలక సమయంలో బౌలింగ్ చేసి రెండు వికెట్లు పడగొట్టింది. వరల్డ్ కప్ ఫైనల్లో రెండో వేగవంతమైన హాఫ్ సెంచరీ చేసింది. వన్డే వరల్డ్ కప్ ఫైనల్లో హాఫ్ సెంచరీ చేసిన యంగెస్ట్ ఉమెన్ బ్యాటర్‌గా షఫాలీ వర్మ రికార్డులు క్రియేట్ చేసింది. భారత విధ్వంసకర ఓపెనర్ షెఫాలీ వర్మ దక్షిణాఫ్రికాతో జరిగిన ప్రపంచ కప్ ఫైనల్ మ్యాచ్‌లో 78 బంతుల్లోనే 7 ఫోర్లు, 2 సిక్సర్లతో 87 పరుగులు చేసింది. షెఫాలీ దూకుడుగా ఆడుతూ ఇండియాకు మంచి ఆరంభం ఇచ్చింది. మరో ఓపెనర్ స్మృతి మంధానాతో కలిసి మొదటి వికెట్‌కు 104 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పింది. షెఫాలీ తన దూకుడైన బ్యాటింగ్‌తో దక్షిణాఫ్రికాను ఒత్తిడిలోకి నెట్టింది. ఈ క్రమంలో షఫాలీ.. అయాబోంగా ఖాకా బౌలింగ్‌లో సునే లూస్‌కు క్యాచ్ ఇచ్చి ఔటైంది.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా...



# మనశంకర వరప్రసాద్ బిజీ

సంక్రాంతి బరిలో 'మన శంకరవరప్రసాద్‌గారు'గా సందడి చేయనున్నారు కథానాయకుడు చిరంజీవి. ఈ మూవీ షూటింగ్ శరవేగంగా సాగుతోంది. ఇప్పటికే చాలా పార్ట్ పూర్తయ్యింది. పాటలు కూడా మంచి రెస్పాన్స్ క్రియేట్ చేస్తున్నాయి. ఆయన టైటిల్ పాత్ర పోషిస్తున్న ఈ సినిమాని అనిల్ రావిపూడి తెరకెక్కిస్తున్నారు. సాహు గారపాటి, సుస్మిత కొణిదెల నిర్మిస్తున్నారు. నయనతార కథానాయిక. ముగింపు దశలో ఉన్న ఈ సినిమా ఆదివారం నుంచి హైదరాబాద్‌లో క్లైమాక్స్ యాక్షన్ సీక్వెన్స్‌ను ప్రారంభించుకుంది. చిరుతో పాటు టైర్స్ బృందంపై తెరకెక్కిస్తున్న ఈ భారీ పోరాట ఘట్టానికి యాక్షన్ కొరియోగ్రాఫర్ వెంకట్ నేతృత్వం వహిస్తున్నారు. ఈ ÷–లక్లైమాక్స్ యాక్షన్ సీక్వెన్స్ ప్రేక్షకులకు మరిచిపోలేని అనుభూతిని అందిస్తుందని చిత్ర వర్గాలు తెలిపాయి. ఆద్యంతం వినోదాత్మకంగా సాగే ఈ ఫ్యామిలీ యాక్షన్ డ్రామాలో హీరో వెంకటేశ్ ఓ కీలక పాత్ర పోషిస్తున్నారు.







# మహేశ్‌బాబు యవ్వన రహస్యం ఏమిటో: రష్మిక

మహేశ్‌బాబు యవ్వన రహస్యం ఏమిటో తెలుసుకోవాలని ఉందని నటి రష్మిక ఆసక్తిని వ్యక్తం చేసింది. రష్మిక కథానాయికగా రూపొందిన తాజా చిత్రం 'ది గర్ల్‌ఫ్రెండ్' రాహుల్ రవీంద్రన్ దర్శకత్వం వహిస్తున్నారు. ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి నిర్మాతలు. అల్లు అరవింద్ సమర్పకులు. దీక్షిత్‌శెట్టి కీలక పాత్ర పోషిస్తున్నారు. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ నవంబరు 7న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా రష్మిక సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా అభిమానులతో ముచ్చటించారు. వారు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానమిచ్చారు. ప్రస్తుతం పాన్ ఇండియా ఫిల్మ్స్ చేస్తున్నా. నేరుగా తమిళ మూవీ చేయడానికి కొంత సమయం పడుతుంది. ప్రస్తుతం చాలా వరకూ చర్చల దశలోనే ఉన్నాయి. త్వరలోనే ఇది కార్యరూపం దాల్చుతుందని భావిస్తున్నా. నాకంటూ కొంతమంది బెస్టీస్ ఉన్నారు. పబ్లిక్‌లో వాళ్ల పేరు చెబితే నన్ను చంపేస్తారని అంటూ సరదాగా కామెంట్ చేశారు. మహేశ్‌బాబులో మీకు నచ్చేది ఏదని అడిగితే.. సర్‌కి ఎప్పటికీ వయసు అయిపోవడం లేదు. పైగా నానాటికీ వయసు తగ్గుతోంది. అది నాకు బాగా ఇష్టం. అదెలా సాధ్యమో నాకు తెలుసుకోవాలని ఉందని చిలిపిగా చెప్పింది. ది గర్ల్‌ఫ్రెండ్, థామా వీటిల్లో ఏ సినిమా చేయటం మీకు అత్యంత కష్టంగా అనిపించిందని అడగ్గా ది గర్ల్‌ఫ్రెండ్ మూవీయే అంటూ తెలిపింది.

# కియారా చెప్పేసింది కాస్కోండిక!

అలనాటి అందాల బాలీవుడ్ తార మీనా కుమారి బయోపిక్ కి రంగం సిద్ధమవుతోన్న సంగతి తెలిసిందే. సిద్దార్ధ్ పి. మల్హోత్రా ఈ సినిమా బాధ్యతలు తీసుకున్నారు. ప్రస్తుతం స్టోరీ సహా ప్రీ ప్రొడక్షన్ పనులు వేగంగా జరుగు తున్నాయి. అన్ని పనులు పూర్తి చేసి ఈ ఏడాదిలోనే పట్టాలెక్కించడానికి రెడీ అవుతున్నారు. అయితే మీనా కుమారి పాత్రలో బాలీవుడ్ నుంచి ఏ నటి రంగంలోకి దిగుతుంది? అన్నది ఇంత వరకూ సరైన స్పష్టత లేదు. తొలుత కృతి సనన్ పేరు తెరపైకి వచ్చింది. అటుపై కియారా అద్వాణీ వెలుగులోకి వచ్చింది. కానీ అధికారికంగా ఎలాంటి కన్ఫర్మేషన్ లేకపోవడంతో నటి ఎవరు? అన్నది క్లారిటీ లేకుండా పోయింది. అటు మేకర్స్ గానీ..ఇటు నటీమణులు గానీ ఎవరూ స్పందించలేదు. తాజాగా ఈ ప్రచారంపై కియారా పూర్తి క్లారిటీ ఇచ్చేసింది. మీనా కుమారి పాత్రలో తానే నటిస్తున్నట్లు అధికారికంగా వెల్లడించింది. %-%కమల్ ఔర్ మీనా%-% టైటిల్ తో ఈ సినిమా తెరకెక్కనుంది. ఇందులో మీనా కుమారి భర్త కమల్ పాత్ర ఏ నటుడు పోషిస్తారు? అన్నది ఆసక్తికరం. ఇంత వరకూ ఆ పాత్రకు సంబంధించి ఎంపిక కూడా పూర్తి కాలేదు. కొంత మంది యువ నటుల పేర్లు పరిశీలిస్తున్నారు. ఈ పని మనిహా ప్రీ ప్రొడక్షన్ పనులు పూర్తయ్యాయి.అయితే ఈ సినిమా మాత్రం వచ్చే ఏడాది ఆరంభంలోనే ప్రారంభించాలని మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. ఈ లోగా మిగతా పనులు కూడా పూర్తి చేయనున్నారు. ఒక్కసారి మీనా జీవితంలోకి వెళ్తే... బాలీవుడ్లో ట్రాజెడీ క్వీన్ మీనా కుమారి కి పేరు గాంచారు. వృత్తి, వ్యక్తిగత జీవితం తెరిచిన పుస్తకం లాంటింది. నటిగా ఎన్నో క్లాసిక్ హిట్స్ తో తనకంటూ బాలీవుడ్ చరిత్రలో కొన్ని పేజీలు రాసిపెట్టారు.







# శివలో మోహన్‌బాబును రిజెక్ట్ చేసిన వర్మ

తెలుగు సినిమా చరిత్రను రాయాల్సి వస్తే, 'శివ'కు ముందు తర్వాత అంటూ పేర్కొంటారు సినీ విశ్లేషకులు. కేవలం తెలుగు మూవీపైనే కాదు, భారతీయ సినిమాలో ఒక ట్రెండ్‌ను సృష్టించింది. రాంగోపాల్‌వర్మ దర్శకత్వంలో నాగార్జున కథానాయకుడిగా నటించిన ఈ చిత్రం కల్ట్ మూవీగా బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని అందుకుంది. అత్యాధునిక హంగులతో, 4కె విజువల్స్‌తో నవంబరు 14న ఈ మూవీ మరోసారి ప్రేక్షకులకు ముందుకు రానున్న సందర్భంగా ఈ ఆసక్తికర విషయాలు మీకోసం.. 'శివ' సినిమాలో నటించిన నాగార్జున, రఘువరన్, అమల ఇలా ఓ నలుగురైదుగురు మినహాయిస్తే, అందరూ కొత్తవారు. ఇందులోని ఓ పాత్ర కోసం విలక్షణ నటుడు మోహన్‌బాబు పేరును చిత్ర బృందం పరిశీలించింది. అటు దర్శకత్వశాఖతో పాటు, ఇతర టెక్నీషియన్స్ కూడా అప్పుడే ఇండస్ట్రీకి వచ్చారు. ఈ సినిమా కథా చర్చలు జరుగుతుండగా, రఘువరన్ దగ్గర రౌడీగా పనిచేసే గణెశ్ పాత్రకు ఎవరిని తీసుకోవాలా?అని చర్చిస్తుండగా, నిర్మాత అక్కినేని వెంకట్ మోహన్‌బాబు పేరును సూచించారు. హీరోకు వార్నింగ్ ఇచ్చే స్థాయి ఉండాలంటే అందరికీ తెలిసిన నటుడు అయితే బాగుంటుందని సలహా ఇచ్చారు. పైగా అప్పటికే ఆయన ప్రతినాయకుడిగా పలు పాత్రల్లో నటించి మెప్పించారు. ఆయనతో తనకున్న పరిచయంతో సులభంగా ఒప్పిస్తానని కూడా చెప్పారు. అయితే, ఇందుకు రాంగోపాల్‌వర్మ ససేమిరా అన్నారు. ఆ పాత్రలో మోహన్‌బాబును పెట్టుకుంటే ఆ సీన్ ఎఫెక్ట్‌వ్‌గా ఉండదని అన్నారట. అందుకు కారణం కూడా వర్మ చెప్పారు. 'తెలుగు ప్రేక్షకులకు మోహన్‌బాబు సుపరిచితులు. ఆయన నటన, డైలాగ్ డిక్షన్ ప్రత్యేకంగా ఉంటుంది. అలాంటి వ్యక్తి 'శివ' పాత్రకు వార్నింగ్ ఇస్తుంటే, ఆ పాత్రలో ప్రేక్షకుడికి మోహన్‌బాబు కనపడతారు తప్ప, కరుడుగట్టిన రౌడీ కనిపించదని వర్మ అన్నారట. దీంతో ఆ పాత్రలో విశ్వనాథ్ అనే నటుడుని తీసుకున్నారు. ఇక 'శివ'లో ఎలాంటి డూప్ లేకుండా నాగార్జున ఒక స్టంట్ చేశారు. లారీని పట్టుకుని సైకిల్‌పై వెళ్లడం. తనని చంపడానికి వచ్చిన రౌడీల నుంచి తప్పించుకునే క్రమంలో పాపను సైకిల్‌పై ఎక్కించుకుని నాగార్జున వెళుంటారు. అప్పట్లో అది అంత డేంజరస్ షాట్ అని వర్మకు అనిపించలేదట. సైకిళ్లపై వెళ్లేవాళ్లు చాలా మంది లారీ చైన్‌లు, బస్సులను పట్టుకుని వెళ్లడం గమనించిన ఆయన అలాంటి సన్నివేశాన్నే ఇందులోనూ తీశారు. నాగార్జున కూడా ఎలాంటి భయం లేకుండా ఆ షాట్ చేశారు. ఇక క్లైమాక్స్‌లో భవంతిపై జరిగే ఫైట్ సీన్‌లో గాలి ఎఫెక్ట్ కోసం పెద్ద ప్రొఫెల్లర్‌ను మోసుకుంటూ పది అంతస్తులు ఎక్కింది చిత్ర బృందం. ఈ ÷ట్ సీక్వెన్స్‌లో నాగార్జున, రఘువరన్ ఒకరి మెడను మరొకరు నొక్కుకుంటూ కనిపిస్తారు. ఈ సన్నివేశం తీసే సమయానికి రఘువరన్‌కు డేట్స్ కుదరలేదు. దీంతో నాగార్జున కనిపించే సీన్‌లో డూప్‌ను పెట్టి, హైదరాబాద్‌లో షూట్ చేయగా, రఘువరన్ కనిపించే సీన్‌ను చెన్నైలో తీశారు.



# నానికి తల్లిగా సోనాలి

సోనాలి కులకర్ణికి జాతీయ స్థాయిలో మంచి పేరుంది. మరాఠీ, హిందీ, గుజరాతీ, తమిళ, ఇంగ్లీష్ చిత్రాలలో నటించిన సోనాలీ కులకర్ణి ఏ పాత్ర చేసినా అందులోకి పరకాయ ప్రవేశం చేస్తుంది. నేచురల్ స్టార్ నాని హీరోగా శ్రీకాంత్ ఓదెల తెరకెక్కిస్తున్న 'ది ప్యారడైజ్' మూవీలో సోనాలి కులకర్ణి కీలక పాత్రను పోషిస్తోంది. నవంబర్ 3 సోనాలి కులకర్ణి పుట్టిన రోజు. ఈ సందర్భంగా 'ది ప్యారడైజ్' మేకర్స్ ఆమెకు శుభాకాంక్షలు తెలియచేస్తూ ఓ పోస్టర్ ను విడుదల చేశారు. ఈ సినిమా నుండి వచ్చిన 'రా స్టేట్ మెంట్' గ్లింప్స్ కు సోనాలి కులకర్ణి ఇచ్చిన వాయిస్ నూ ఎవ్వరూ అంత తేలికగా మర్చిపోరు. ఓ పెక్యులర్ మాడ్యుల్ లో సోనాలి కులకర్ణి 'రా' గా చెప్పిన డైలాగ్స్ డైనమేట్ మాదిరి పేలాయి. ఆ గ్లింప్స్ లోని వాయిస్ ను వింటే... నాని తల్లి పాత్రను సోనాలి కులకర్ణి చేస్తోందనే విషయం బోధపడుతుంది. ఇందులో ఆమె పాత్ర కూడా అద్భుతంగా ఉంటుందని మేకర్స్ చెబుతున్నారు. చాలామంది సోనాలి కులకర్ణి నటిస్తున్న తొలి తెలుగు సినిమా 'ది ప్యారడైజ్' అనుకుంటారు కానీ ఆమె చాలా కాలం క్రితమే తెలుగులో మోహన్ కోడా స్వీయ దర్శకత్వంలో నిర్మించిన 'ఎల్లమ్మ' అనే చిత్రంలో నటించింది. ఆ సినిమాలో నాజర్, రేవతి కీలక పాత్రలు పోషించారు.ఇక 'ది ప్యారడైజ్' విషయానికి వస్తే... ఎస్.ఎల్.వి. సినిమాస్ పతాకంపై సుధాకర్ చెరుకూరి ప్రొడ్యూస్ చేస్తున్న ఈ మూవీలో మరో కీలక పాత్రను విలక్షణ నటుడు మోహన్ బాబు చేస్తున్నాడు. అవినాశ్ కొల్లా ప్రొడక్షన్ డిజైనర్ గా వ్యవహరిస్తున్న ఈ సినిమా వచ్చే యేడాది మార్చి 26న తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ, బెంగాలీ, ఇంగ్లీష్, స్పానిష్ భాషల్లో విడుదల కానుంది.

Printed, Published and Owned by **SHAIK FAREED,** and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 6-1-303, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: **SHAIK FAREED.** RNI NO : **TGTEL/25/A1737** Email: netisakshinews@gmail.com. Phone No: 9119949944, 966605221

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
మంగళవారం
4 నవంబర్ 2025



# తెలంగాణ రాష్ట్రంలో స్థానిక ఎన్నికలను అడ్డుకుంటాం

- **42% బీసీ రిజర్వేషన్లు అమలు చేసి నైన్త్ షెడ్యూల్లో చేర్చకపోతే తెలంగాణ రాష్ట్రంలో స్థానిక ఎన్నికలను అడ్డుకుంటాం**



**నేటి సాక్షి,నారాయణపేట, నవంబర్ 3 :** తెలంగాణ రాష్ట్రంలో 50% పైబడి ఉన్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ప్రత్యేక చట్టం ద్వారా అమలు చేసి 9వ షెడ్యూల్లో చేర్చి రక్షణ కల్పించకపోతే తెలంగాణ రాష్ట్రంలో స్థానిక ఎన్నికలను అడ్డుకుంటామని మరికల్ మండల బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ నాయకులు కస్తుల ఆంజనేయులు ముదిరాజు గారు డిమాండ్ చేశారు, కాంగ్రెస్,బిజెపి, బిఆర్ఎస్ అగ్రవర్ణ పార్టీలు బీసీలకు 42% రిజర్వేషన్లు ఇవ్వకుండా కుట్ర చేస్తున్నాయని ఆరోపించారు బీసీలకు స్థానిక ఎన్నికలలో 42% రిజర్వేషన్లతో పాటు విద్యలోనూ ఉపాధిలోను 42 శాతం రిజర్వేషన్లకు చట్టం చేసి ఆ చట్ట రక్షణకై 9వ షెడ్యూల్లో చేర్చాలని బీసీ ఎస్సీ ఎస్టీ – జేఏసీ మరియు ధర్మ సమాజ్ పార్టీ సంయుక్తంగా ఆధ్వర్యంలో మరికల్ మండల అధికారి గారికి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ జిల్లా కో కన్వీనర్ నరేష్ ముదిరాజు ,బిసి ఐక్యవేదిక నాయకులు సీతారాం ముదిరాజు , దుంప రాజు ముదిరాజు జిల్లా నాయకులు మరియు ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు పొర్ల దేవిడ్ , మల్లికార్జున్ మహారాజ్ గారు మరియు ధన్వాడ మండల ధర్మ సమాజ్ పార్టీ అధ్యక్షుడు నరేష్, ఊట్కూరు మండల ధర్మ సమాజ్ పార్టీ నాయకులు వేణు, ఊట్కూరు మండల జేఏసీ నాయకులు, అంజి, కనకం శ్రీనివాసులు, బాలరాజ్, నరేష్, గణేష్ మహారాజ్ అంజి, కొండాపురం రాజు మహారాజ్ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్ రాష్ట్ర గంజాయి సరఫరా చేస్తున్న ముఠా అరెస్టు




## పేట జిల్లా ఎస్పీ శ్రీ డాక్టర్ వినీత్....

**నేటి సాక్షి, నారాయణపేట, నవంబర్ 3 :** నారాయణపేట జిల్లా పోలీస్ ప్రత్యేక చర్యలో భాగంగా, గంజాయి సరఫరా చేస్తున్న అంతర్ రాష్ట్ర ముఠాను అరెస్టు చేసి, 12.4 కిలోల గంజాయి, రూ.10,000 నగదు, 10 మొబైల్ ఫోన్లు, 2 మోటార్సైకిళ్లు స్వాధీనం చేసుకుని 10 మంది నిందితులను రిమాండ్ కు తరలించడం జరిగిందని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ IPS గారు పత్రిక సమావేశంలో నిందితుల వివరాలు వెల్లడించారు.కృష్ణ పోలీస్ స్టేషన్ పరిధిలో తేది:02-11-2025న మధ్యాహ్నం 3:00 గంటల సమయంలో కృష్ణ మండలంలోని కున్సి గ్రామ శివారులో ఎస్ఐ SM నవీద్, కృష్ణ పోలీసులు వాహనల తనిఖీల చేస్తుండగా ఈ తనిఖీల్లో రెండు బైకులపై ఐదుగురు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించడంతో వారిని అదుపులోకి తీసుకొని క్షుణ్ణంగా పరిశీలించగా, వారి వద్ద సంచిలో గంజాయిని అక్రమంగా నారాయణపేట జిల్లాకు రవాణా చేస్తున్నట్లు తెలిసిందని అట్టి వారిని విచారంగా కొంత సమాచారం మేరకు వెంటనే పోలీసు బృందం కృష్ణ రైల్వే స్టేషన్ వద్ద మరో ఐదుగురు వ్యక్తులను గుర్తించి అరెస్టు చేయడం జరిగిందని అట్టి విచారణలో నిందితులు మహారాష్ట్ర రాష్ట్రంలోని సోలాపూర్ మరియు కర్ణాటక రాష్ట్రంలోని యాదగిర్ జిల్లాల నుండి గంజాయిని రవాణా చేసి తెలంగాణ రాష్ట్రంలో చిన్న ప్యాకెట్లలో విక్రయిస్తున్నట్లు అంగీకరించారు. తదుపరి విచారణలో, నిందితులంతా గత రెండు సంవత్సరాలుగా అంతర్ రాష్ట్ర ముఠాగా ఏర్పడి గంజాయి అక్రమ రవాణా చేస్తున్నట్లు తేలిందనీ నిందితుల్లో ఒకరైన సుఫియాన్ షాకు నారాయణపేటలో గతంలో నమోదైన కేసులో ప్రమేయం ఉన్నట్లు తెలిసిందని అట్టి నిందితులను విచారించగా వారి వద్ద నుండి 12.4 కిలోల గంజాయి, 2 మోటార్సైకిళ్లు, 10,000 వేల రూపాయల నగదు,10 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకోవడం జరిగిందని అట్టి నిందితులందరినీ న్యాయస్థానం ముందు హాజరుచేసి జ్యుడీషియల్ రిమాండ్కు తరలించడం జరిగిందని ఎస్పీ గారు తెలిపారు.

**నిందితుల వివరాలు:**

1. సయ్యద్ అజార్ అలీ – నారాయణపేట 2. మొహమ్మద్ సుఫియాన్ షా –నారాయణపేట 3. కనిగిరి విశాల్ – నారాయణపేట 4. ఉమేష్ – యాదగిర్, కర్ణాటక. 5. సోనియా. యాదగిరి, కర్ణాటక. 6. లల్లన్ – యాదగిర్, కర్ణాటక 7. సమీర్ సయ్యద్ –యాదగిర్, కర్ణాటక 8. తుకారాం – సోలాపూర్, మహారాష్ట్ర 9. సమీర్ – సోలాపూర్, మహారాష్ట్ర 10. అక్షయ్ – సోలాపూర్, మహారాష్ట్ర. "గంజాయి స్మగ్లింగ్, రవాణా, విక్రయం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలలో ఎవరైనా పాల్గొన్న అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాంమని ఎస్పీ గారు హెచ్చరించారు. తెలంగాణ ప్రభుత్వం గంజాయి, డ్రగ్స్ పై జీరో టాలరేన్స్ విధానాన్ని అమలు చేస్తుందని గంజాయి సాగు, రవాణా, విక్రయంవంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలలో పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ గారు హెచ్చరించారు. యువత భవిష్యత్తు చెడగొట్టే మాదకద్రవ్యాల నుండి సమాజాన్ని రక్షించడం పోలీసుల ప్రధాన బాధ్యతని ప్రజలు కూడా ఇలాంటి చర్యలను గమనిస్తే వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1908 లేదా డయల్ 100 కు సమాచారం ఇవ్వాలని ఎస్పీ గారు తెలిపారు.

**ఈ ఆపరేషన్లో పాల్గొన్న అధికారులు:**

డీఎస్పీ నల్లపు లింగయ్య పర్యవేక్షణలో మక్తల్ సిఐ రామ్ లాల్, కృష్ణ SI SM నవీద్, టాస్క్ ఫోర్స్ SI పురుషోత్తం, టాస్క్ ఫోర్స్ పోలీసులు గోప్య నాయక్ , టి. రాఘవేంద్ర గౌడ్, ఎం. రామస్వామి, ఎన్. అశోక్ కుమార్, శ్రీకాంత్ లను ఎస్పీ గారు అభినందించి త్వరలో రివార్డు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

# 42 శాతం అమలు చేయుటకై ఎమ్మార్వోకి మెమోరాండం

- **డిఎస్పి పార్టీ ఆధ్వర్యంలో బీసీ రిజర్వేషన్లు 42 శాతం అమలు చేయుటకై ఎమ్మార్వో కి మెమోరాండం.**



**నేటి సాక్షి వికారాబాద్ :**వికారాబాద్ మండల పరిధిలో నీ ఎమ్మార్వో కి 42 శాతం రిజర్వేషన్ల సాధన సమితి నాయకులు ఆధ్వర్యంలో మాజీ జస్టిస్ ఈశ్వరయ్య ఎమ్మార్వో మాజీ రిటైర్డ్ అధికారి చిరంజీవిలు డా " విశారదన్ మహారాజ్ బాలరాజు గౌడ్ ఆదేశాల మేరకు వికారాబాద్ ఎమ్మార్వో కి 42 శాతం రిజర్వేషన్లను రాజ్యాంగంలోని 9 షెడ్యూల్లో చేర్చి అన్ని రంగాల్లో బీసీలకు రిజర్వేషన్లు అమలుపరిచే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ యొక్క రిజర్వేషన్లను బీసీలకు అమలుపరచాలని రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం మీద పార్లమెంట్లో ఒత్తిడి చేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించకపోతే రాష్ట్రంలో పెద్ద ఎత్తున నిరసనలు, రిలే నిరాహార దీక్షలు, ఆమరణ నిరాహార దీక్షలు పెద్ద ఎత్తున రాష్ట్ర రోకోలు, ధర్నా కార్యక్రమాలు ఉంటాయి. ఈ రిజర్వేషన్లు సాధించే వరకు బీసీ ఎస్సి ఎస్ టీ జేఏసీ 42 శాతం రిజర్వేషన్ సాధన సమితి పెద్ద ఎత్తున ఈ తెలంగాణ రాష్ట్రంలో పోరాటం చేస్తుందని దీనికి తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బీసీలు కలిసి ఎస్సీ ఎస్టీలు మద్దతుతో ఈ యొక్క ఉద్యమం కొనసాగుతుందని రిప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ ఎస్సి ఎస్ టీ జేఏసీ నాయకులు రవీందర్ మహారాజ్, వెంకటేష్ రాజు, మల్లికార్జున్, పద్మశాలి సంఘం నాయకులు వనంపల్లి ఆంజనేయులు, శేఖర్, నాయి బ్రాహ్మణ సంఘం సంతోష్, ముదిరాజ్ సంఘం నాయకులు గోపాల్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# శివయ్య ఆశీస్సులు అందరిపై ఉండాలి



## మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్

**నేటి సాక్షి, బాపట్ల జిల్లా, (బాపట్ల టౌన్) :** పరమశివుడు ఆశీస్సులు అందరి పై ఉండాలని భారతీయ జనతా పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యులు, ఉమ్మడి గుంటూరు జిల్లా మాజీ శాసనమండలి సభ్యులు అన్నం సతీష్ ప్రభాకర్ అన్నారు. బాపట్ల పట్టణంలోని ఎస్ ఎన్ పి అగ్రహారంలో ఉన్న శ్రీ గంగా పార్వతీ వర్ధిని సమేత రామలింగేశ్వర స్వామి దేవస్థానం శతాబ్ది ఉత్సవాలు సందర్భంగా అన్నం సతీష్ దేవస్థానంలో ప్రత్యేక పూజలు చేశారు.స్వామి వారికి అభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవస్థానం కమిటీ సభ్యులు భక్తుల సహాయ సహకారాలతో దేవస్థానం 100 సంవత్సరాల వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించడం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్నారన్నారు. స్వామివారి సేవలో తన వంతు సేవా అందించడానికి ఐదు రోజులపాటు జరిగే పూజా కార్యక్రమాలకు వచ్చే భక్తులకు అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించడం సంతోషంగా ఉందని ఆ శివయ్య ఆశీస్సులతో సేవ చేసుకునే అదృష్టం వచ్చిందన్నారు. ఈ ఐదు రోజులు పాటు జరిగే కార్యక్రమాలు ఎంతో విజయవంతం కావాలని భక్తులందరూ భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి స్వామి వారి తీర్థప్రసాదాలు సేకరించాలని ఆయన కోరారు. ఈ పూజా కార్యక్రమాలకు పీఠాధిపతులు, వివిధ ప్రముఖులు హాజరవుతున్నారని ఎటువంటి సమస్యలు తలెత్తకుండా కమిటీ సభ్యులు పర్యవేక్షణ చేయాలని చెప్పారు.పోలీసులు, ఫైర్,విద్యుత్ శాఖ అధికారుల సూచనలు పాటించాలని కమిటీ సభ్యులకు వివరించారు.

# సూర్యా మోహన్ రెడ్డికి ఘన సన్మానం



**నేటి సాక్షి,నారాయణపేట, నవంబర్ 3 :** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలోని, స్థానిక బీసీ కాలనీలో గూరకొండ ఈదమ్మ గారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడంతో, ఈరోజు నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు సూర్య మోహన్ రెడ్డి గారు భూమి పూజ కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది. ఈ సందర్భంగా సూర్య మోహన్ రెడ్డి గారు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు విడుతలవారీగా అందరికీ కూడా మంజూరయ్యే విధంగా చూస్తానని తెలియజేయడం జరిగినది. ఇందిరమ్మ ఇల్లు మంజూరైన ప్రతి ఒక్కరు కూడా ఇండ్ల నిర్మాణాన్ని తొందరగా పూర్తి చేసి ప్రభుత్వానికి సహకరించాలని కోరడం జరిగినది. వీరి వెంట స్థానిక మండల నాయకులు పోలేమోని రామకృష్ణ, మధు రెడ్డి, జి శేఖర్, సద్దాం, బొంత.మోహన్, బోయ రఘు, జి ఎల్లప్ప, పి లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పేటలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం



**నేటి సాక్షి నారాయణపేట నవంబర్ 3 :** ఐకెపి అయ్యవారిపల్లి వరి కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవానికి ఏఎంసీ చైర్మన్ సదాశివరెడ్డి పి ఎస్ సి ఎస్ సి చైర్మన్ పుట్టి ఈదప్ప కాంగ్రెస్ పార్టీ మండల ప్రెసిడెంట్ బాల్రెడ్డి మాధవరెడ్డి సార్, అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళా సంఘం అధ్యక్షురాలు పుష్ప సిసి గోపాల్ అయ్యవారిపల్లి దేశయిపల్లి ముస్తపేట గ్రామ పెద్దలు రైతులు పాల్గొని వరి కొనుగోలు కేంద్రానికి పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏఎంసీ చైర్మన్ సదాశివరెడ్డి మాట్లాడుతూ గ్రామంలో రైతులందరికీ ఇట్టి కొనుగోలు కేంద్రాలపై అవగాహన కల్పించాలని ప్రభుత్వం కేటాయిస్తున్నటువంటి మద్దతు ధరకు రైతులు కొనుగోలు సెంటర్ల దగ్గరనే తూకాలు చేసి మిల్లుకు పంపియాలని అదేవిధంగా కొనుగోలు సెంటర్లో అన్ని వసతులతో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సెంటర్ నిర్వాహకులు చూసుకోవాలని మాట్లాడడం జరిగింది.

# మరోసారి కొత్త ఓటర్ల నమోదుకు ఈసీ ఆదేశాలు...



**నేటి సాక్షి,నారాయణపేట, నవంబర్ 3 :** మరోసారి కొత్త ఓటర్ల నమోదుకు ఈసీ ఆదేశాలు తెలంగాణ : స్థానిక సంస్థల ఎన్నికల కసరత్తులో భాగంగా గ్రామ పంచాయతీ వార్డుల వారీ ఓటర్ల జాబితాలో కొత్త ఓటర్లను మరోసారి నమోదు చేయాలని ఎస్ఈసీ శనివారం అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించింది. గత నెల 1వ తేదీ నాటికి 18 ఏళ్లు నిండి, కేంద్ర ఎన్నికల సంఘం రూపొందించే శాసనసభ నియోజకవర్గాల ఓటర్ల జాబితాలో ఈ నెల 15 వరకు నమోదయ్యే గ్రామీణ ఓటర్లను 'స్థానిక' ఎన్నికల ఓటర్ల జాబితాలో చేర్చాలని సూచించింది. ఎన్నికలు వాయిదా పడినా, మళ్లీ నిర్వహించాల్సి వస్తే ముందు జాగ్రత్తగా ఈ చర్యలు తీసుకోవాలని నిర్ణయించింది.

# ప్రేరణ, ఆసక్తి విజయానికి మొదటి మెట్టు

పిన్నిబోయిన శ్రీమన్నారాయణ



**నేటి సాక్షి, బాపట్ల జిల్లా, (కర్లపాలెం) :** ప్రేరణ ఆసక్తి విజయానికి మొదటి మెట్టని మానసిక నిపుణులు పిన్నిబోయిన శ్రీమన్నారాయణ అన్నారు. కర్లపాలెం ఉన్నత పాఠశాల లో ప్రధానోపాధ్యాయులు టి విజయశ్రీ అధ్యక్షతన విద్యార్థిని,విద్యార్థులకు మోటివేషన్ క్లాసులు నిర్వహించడం అయినది. ఈ సందర్భంగా శ్రీమన్నారాయణ మాట్లాడుతూ నేటితర విద్యార్థులు అద్భుతమైన శక్తిసామర్థ్యాలను మరియు సాంకేతిక నైపుణ్యత కలిగి ఉన్నప్పటికీ అనవసరమైన వ్యాపకాలతో శక్తి సామర్థ్యాలను సాంకేతికతను మరుగున పడవేస్తున్నారని నేపథ్యంలోవారికి ఈ ప్రేరణ ఈ మోటివేషన్ క్లాసులు ఎంతో ఉపయోగకరమని ప్రధానోపాధ్యాయులు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఇనకొల్లు పోలీసు రావు, రాజేష్, ఉదయ్, ఎం వీర జ్యోతి, ఫ్రాన్సిస్, భవాని దేవి, ఎం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందించిన మాజీ సర్పంచ్

వేంపెంట గ్రామ నెత్తికొప్పుల.సురేష్ పార్థివ దేహానికి నివాళులు అర్పించి, ఆయన కుటుంబానికి 5వేలు ఆర్థిక సహాయం అందించిన మాజీ సర్పంచ్ టేకూరి.రామసుబ్బమ్మ



**నేటి సాక్షి : పాములపాడు నవంబర్ 03 :** పాములపాడు మండలంలోని, వేంపెంట గ్రామంలో తెలుగుదేశం కార్యకర్త నెత్తికొప్పుల సురేష్(40) అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకొని మాజీ సర్పంచ్ టేకూరి.రామసుబ్బమ్మ పూలమాల వేసి, నివాళులు అర్పించి, ఆయన కుటుంబానికి అంతర్జాతీయ సమాజ సేవకుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరరావు తరఫున 5000/-రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఇలాంటి సమ యాల్లోనే ధైర్యంగా ఉండాలని మీకు అన్ని విధాలుగా తోడుగా వుంటామని ఆయన కుటుంబానికి టేకూరి.రామసుబ్బమ్మ భరోసా ఇచ్చారు. ఈ విషయం తెలుసుకొని సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరావు ఆయనకు సంతాపాన్ని, ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ బోనపల్లె సత్యరాజు, బూత్ కన్వీనర్- బోనపల్లె వినయ్, సుబ్బారావు, రత్నాకర్, జీవన్న, సురేష్, స్వాములు, జనసేన సంపత్, స్వాములు, పటకారి సామెలు, శ్రీను, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# ఇన్సూరెన్స్ చెక్కు అందజేత

బెజ్జంకి మహిళా సంఘం నుండి మరణించిన సభ్యురాలి కుటుంబానికి



**నేటి సాక్షి, బెజ్జంకి:** మండల కేంద్రానికి చెందిన నార్ల సరోజన అనారోగ్యంతో మరణించగా, ఆమె కుమార్తె కొలిపాక ప్రసన్నకు బెజ్జంకి మహిళా పొదుపు సంఘం ఆధ్వర్యంలో రూ. 60 వేల ఇన్సూరెన్స్ చెక్కు సంఘ కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో సిద్ధిపేట మహిళా సమితి అధ్యక్షురాలు రాపోలు విజయ, బెజ్జంకి సంఘ అధ్యక్షురాలు బొనగం వినోద, ఉపాధ్యక్షురాలు సంఘ రవళి, పాలకవర్గ సభ్యులు యాంసాని అరుణ, ఒజపెల్లి సత్యలక్ష్మి, బూర్గుల శ్రీలత, మిద్దె దీపిక, బెజగం శ్రీవాణి, దాసరి మౌనిక, కత్తి లావణ్య, కుసుంబ మంజుల, ఘనకురాలు నార్ల అనురాధ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలం లో..కార్తీకమాసోత్సవాలు..

**నేటి సాక్షి: శ్రీశైల నవంబర్ 03 :** కార్తీకమాసంలో రెండవ సోమవారమైన ఈ రోజు ( 03.11.2025) భక్తులు వేకువజాము నుండే అధిక సంఖ్యలో ఆలయాన్ని సందర్శిస్తున్నారు. అలాగే వేకువజాము నుంచే భక్తులు పాతాళగంగలో పుణ్యస్నానాలాచరించుకుని శ్రీస్వామిఅమ్మవార్ల దర్శనార్థమై ఆలయానికి చేరుకుంటున్నారు. దర్శనం ఏర్పాట్లు కార్తీకమాసంలో ప్రభుత్వసెలవుదినాలు, కార్తీక సోమవారాలు మరియు కార్తీకపౌర్ణమి రోజులలో భక్తులు అధిక సంఖ్యలో క్షేత్రానికి చేరుకోవడం జరుగుతోంది. భక్తులందరు సంతృప్తికరంగా శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకునేందుకు వీలుగా దర్శన ఏర్పాట్లు చేయడం జరిగింది.



## దర్శనం ఏర్పాట్లు

వేకువజామున 3గంటలకు ఆలయ ద్వారాలు తెరచి ప్రాత:కాలసేవలను జరిపించిన అనంతరం వేకువజామున గం. 4.30ల నుంచి సాయంత్రం గం. 4.00ల వరకు దర్శనాలను కొనసాగించాలన్నారు. అదేవిధంగా తిరిగి సాయంత్రం గం. 5.30ల నుంచి రాత్రి గం. 10.30ల వరకు దర్శనాలు కొనసాగుతాయి. అదేవిధంగా కార్తీకమాస రద్దీరోజులలో అనగా శని,ఆది,సోమవారాలు శుద్ధఏకాదశి, కార్తీక పూర్ణిమ మొదలైన రోజులు ( కార్తీకమాసములో మొత్తం 16 రోజులు) స్వామివారి స్పర్శదర్శనం పూర్తిగా నిలుపుదల చేయబడింది. అదేవిధంగా ఈ రద్దీరోజులలో సామూహిక ఆర్జిత అభిషేకాలను కూడా నిలుపుదల చేయడం జరిగినది.

## సిబ్బందికి ప్రత్యేక విధులు

భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆయా సదుపాయాలను కల్పించేందుకై దేవస్థానం శాఖాధిపతులకు, పర్యవేక్షకులకు, ఇతర సిబ్బందికి ప్రత్యేక విధులు కేటాయించబడ్డాయి. దాదాపుగా కార్యాలయం సిబ్బంది అంతా కూడా ప్రత్యేక విధులను నిర్వర్తిస్తున్నారు. క్యూలైన్లలో అల్పాహారం కార్తీకమాసమంతా క్యూకాంప్లెక్స్‌లో వేచివుండే భక్తులకు అల్పాహారం మరియు మంచినీరు అందజేయ బడుతు న్నాయి. అలాగే ఈ ఉదయం నుంచే భక్తులకు వేడిపాలను కూడా అందజేయడం జరిగింది.

## కార్తీకదీపోత్సవం

భక్తులు కార్తికదీపారాధన చేసుకునేందుకు వీలుగా ఆలయ ఉత్తర మాడవీధి మరియు గంగాధరమండపం వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరిగింది. అన్నప్రసాద వితరణ భక్తులకు అన్నదాన భవనములో ఉదయం 10.30 నుండి అన్నప్రసాదాల వితరణ చేయబడుతున్నాయి. అలాగే సాయంత్రం గం. 6.30ల నుంచి భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేయబడుతుంది.

## లడ్డు ప్రసాదాలు

కార్తీకమాసంలో వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని అవసరమైన సంఖ్యలో లడ్డు ప్రసాదాలు సిద్ధం చేయబడ్డాయి. మొత్తం 10 కౌంటర్ల ద్వారా ప్రసాదాలు అందజేయబడుతున్నాయి.

# అర్జీలను విచారించి నిర్దిష్ట గడువు లాగా పరిష్కరిస్తాం



జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్

**నేటి సాక్షి, బాపట్ల జిల్లా ప్రతినిధి :** అర్జీలను చట్ట పరిధిలో విచారించి నిర్దిష్ట గడువులోగా పరిష్కరిస్తామని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఐపీఎస్ తెలిపారు. జిల్లా ఎస్పీ పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీ దారులు తమ సమస్యలను జిల్లా ఎస్పీ కి విన్నవించుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమ ంలో వచ్చే అర్జీలను నిర్ణీత గడువులోగా చట్ట పరిధిలో విచారించి పరిష్కరించాలని జిల్లా పోలీస్ అధికారులను ఎస్పీ ఆదేశించారు. అర్జీలు పదేపదే పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని తెలిపారు. మహిళలు, వృద్ధుల యొక్క ఫిర్యాదులను అత్యంత ప్రాధాన్యతతో పరిష్కరించాలన్నారు. అర్జీలను పరిష్కరించేందుకు తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికను జిల్లా పోలీస్ కార్యాలయానికి పంపాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు .భూ వివాదాలు, ఆస్తి తగాదాలు, కుటుంబ కలహాలు, ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన మోసాలు వంటి పలు సమస్యల పరిష్కారం కోసం జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి 83 మంది అర్జీ దారులు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి విచ్చేసి తమ సమస్యలను విన్నవించుకున్నారని, వారి అర్జీలను చట్టపరిధిలో విచారించి పరిష్కరిస్తామని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమ ంలో సిసిఎస్ డిఎస్పి పి.జగదీష్ నాయక్ , పిజిఆర్ఎస్ సెల్ ఇన్స్పెక్టర్ యు.శ్రీనివాసరావు ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పచ్చదనంతో ప్రకృతిని ఆరాధిద్దాం

అపోలో యూనివర్సిటీలో ఘనంగా కార్తీక వనసమారాధన

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) చిత్తూరు, నవంబర్ 3:** రాష్ట్ర ప్రభుత్వ అటవీ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న కార్తీక వనసమారాధన కార్యక్రమంలో భాగంగా, ది అపోలో యూనివర్సిటీ ఎకో క్లబ్, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు సంయుక్తంగా ప్లాంటేషన్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. యూనివర్సిటీ ప్రాంగణంలోని వివిధ గార్డెన్లో సోమవారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చిత్తూరు వెస్ట్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఎం. పట్టాభి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "ప్రకృతి పరిరక్షణకు, పచ్చదన విస్తరణకు ప్రతీకగా రాష్ట్ర ప్రభుత్వం వనసమారాధన కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. 2029 నాటికి రాష్ట్రంలో 50 శాతం గ్రీన్ కవర్ సాధించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం మొక్కల పెంపకాన్ని ఉద్యమంలా కొనసాగిస్తోంది. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ చురుకుగా పాల్గొని ప్రకృతిని కాపాడాలి," అని పిలుపునిచ్చారు. తరువాత అతిథులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా విద్యార్థులకు కార్తీక వనసమారాధనపై వక్తృత్వ పోటీలు నిర్వహించగా, విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో చిత్తూరు సెక్షన్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ సి. కరణ్సింగ్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ హేమాద్రి రెడ్డి, ఎకో క్లబ్ ఫ్యాకల్టీ కోఆర్డినేటర్ డా. ఎస్. ఫెరోజ్ బేగం, డీజీఎం (ఫెసిలిటీస్) అప్పారావు, అధ్యాపకులు, విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు




# కన్నుల పండుగగా శ్రీ సీతారామస్వామి ఆలయం శంకుస్థాపన



- ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే ఏలూరి
- ఆలయ అభివృద్ధి నా సంకల్పమని పునరుద్ఘాటన

**నేటి సాక్షి, బాపట్ల జిల్లా (పర్చూరు) :** చిన్నగంజాంలోని శ్రీ సీతారామస్వామి ఆలయం శంకుస్థాపన మహోత్సవం సోమవారం ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు హాజరై శాస్త్రోక్తంగా శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ సుమారు 40 ఏళ్లగా ధూప దీప నైవేద్యాలకు నోచుకోలేదన్నారు. స్థానికుల కోరిక మేరకు రామచంద్రుడి సంకల్పంతో ఈరోజు శంకుస్థాపన ప్రతిష్ట మహోత్సవంకు నాంది పలికామన్నారు. 200 ఏళ్ల క్రితం విగ్రహాలు సైతం చెక్కుచెదరకుండా దివ్య తేజస్సుతో ప్రకాశిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ ప్రాంతం ఆధ్యాత్మిక సంపదకు నిలయం కావాలని ఆకాంక్షించారు. సంస్కృతిక చారిత్రాత్మక సంపద పరిరక్షణకు కృషి చేయాలన్నారు. స్థానికుల అభిలాషను నెరవేర్చే దిశగా ఈ ఆలయ నిర్మాణం చేపట్టినట్లు ఎమ్మెల్యే ఏలూరి తెలిపారు. గత ఎన్నికల సమయంలో స్థానిక ప్రజలు కోరిక మేరకు తాను తీసుకున్న సంకల్పం ఈరోజు రూపుదిద్దుకుంటోంది. అన్ని ఆలయాలను అభివృద్ధి చేయడం తమ బాధ్యతగా భావిస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు. ప్రణాళిక బద్ధంగా ఆలయాల పునర్నిర్మాణం, మరమ్మతులు, సౌకర్యాల విస్తరణ చేపడుతామన్నారు. తొలుత ఎమ్మెల్యే ఏలూరికి వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. మంగళవాద్యాలు, వేదపఠనాలు, ప్రత్యేక పూజలు కార్యక్రమాన్ని కాంతులీనించాయి. ఈ కార్యక్రమంలో ధర్మకర్త రామ సుబ్బారావు కమిటీ అధ్యక్షుడు వెంకట రామానుజన్, ఎండోమెంట్ డి ఈ శ్రీనివాసరావు, నాయుడు హనుమంతరావు, పిఎసిఎస్ అధ్యక్షులు బత్తుల శ్రీనివాసరావు యార్లగడ్డ లక్ష్మి, డైరెక్టర్ శ్రీనివాసరావు, నాయకులు హరిప్రసాద్, ఆజాద్, శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
మంగళవారం
4 నవంబర్ 2025


# సెంట్రల్ అడాప్షన్ రిసోర్స్ అథారిటీ పోస్టర్ ను విడుదల

- సెంట్రల్ అడాప్షన్ రిసోర్స్ అథారిటీ (సి ఏ ఆర్ ఏ) పోస్టర్ ను విడుదల చేసిన జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్...



**నేటి సాక్షి తిరుపతి (బాదురు బాల) తిరుపతి, నవంబర్ 3 :** సెంట్రల్ అడాప్షన్ రిసోర్స్ అథారిటీ (సి ఎ ఆర్ ఎ) పోస్టర్ ను విడుదల చేసిన జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. పిల్లలు మనలో ఒక భాగం అని వారి చిన్న చిన్న చిరునవ్వులు, ఆటలు, కలలు మన జీవితాన్ని పూర్తి చేస్తాయని,కానీ, కొందరు పిల్లలు ప్రత్యేక అవసరాలతో జన్మించి, మన సమాజంలో సమాన అవకాశాలు లేకుండా ఉండటం బాధాకరం అన్నారు. అట్టి వారిని దత్తత తీసుకోవడం గురించి ఆలోచించాలన్నారు. సెంట్రల్ అడాప్షన్ రిసోర్స్ అథారిటీ (సి ఎ ఆర్ ఎ) ద్వారా, ఇలాంటి పిల్లలను చట్టబద్ధంగా, నైతికంగా మరియు సమగ్రంగా దత్తత తీసుకోవడం సాధ్యమేనన్నారు. సెంట్రల్ అడాప్షన్ రిసోర్స్ అథారిటీ (సి ఎ ఆర్ ఎ) చేత నవంబర్‌ను ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల అడాప్షన్ అవగాహన నెలగా ప్రకటించారన్నారు. ఈ సంవత్సరం (2025) జాతీయ అడాప్షన్ అవగాహన నెల ప్రచారం అక్టోబర్ 1న ప్రారంభమైందని, ముఖ్యంగా ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల అడాప్షన్‌పై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు సి ఏ ఆర్ ఏ ప్రకారం, ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలు (ఉదా: శారీరక అనారోగ్యాలు, మానసిక అవసరాలు లేదా అన్య వైకల్యాలు) కోసం ప్రత్యేక మార్గదర్శకాలు ఉన్నాయన్నారు. మీరు ఇప్పటికే ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ పిల్లలు ఉన్న దంపతులైతే, ఈ పిల్లలను దత్తత తీసుకోవడానికి మీరు అర్హులు అన్నారు.దత్తత ప్రక్రియలో, మీరు పిల్లల ప్రత్యేక అవసరాలు గురించి స్పష్టంగా చెప్పవచ్చునని,మరియు స్పెషలైజ్డ్ అడాప్షన్ ఏజెన్సీలు (సాస్) పిల్లల వైద్య చరిత్ర, ఆరోగ్య స్థితి గురించి పూర్తి సమాచారం అందిస్తాయన్నారు. దత్తత తీసుకున్న తర్వాత, మీ పిల్లలకు విద్య, ఆటలు, ఆరోగ్య సంరక్షణ మరియు దైనందిన జీవితంలో సమాన అవకాశాలు అందించడం మన బాధ్యత అని ఇది కేవలం ఒక చట్టపరమైన ప్రక్రియ కాదని, ఇది ప్రేమ, సానుభూతి మరియు ఓర్పుతో నిండిన ప్రయాణం అన్నారు. ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలు తరచుగా దేశీయ దత్తతలకు దూరంగా, విదేశీయ దత్తతలకు మార్గం పట్టుతారన్నారు.కానీ మనమే మార్పు తీసుకురావచ్చు అని https: / /missionvatsalya.wcd.gov.in వెబ్‌సైట్ లో దత్తత ప్రక్రియ, అర్హతలు మరియు మార్గదర్శకాలు గురించి వివరాలు ఉన్నాయన్నారు. మీరు సా తో సంప్రదించి మీ ఇంటికి ఒక కొత్త సభ్యుడు తీసుకురావచ్చనీ మీ జీవితానికి అపారమైన సంతోషంను కలిగించేలా ఆ పిల్లలును సంరక్షించుకోవాలన్నారు. పిల్లలకు ఒక కుటుంబం హక్కు! అని అన్నారు. ఈ కార్యక్రమములో ఎస్ వసంత బాయి ఐ.సి.డి.ఎస్ పి.డి , బాలల సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ వసంత డీసీపీఓ శివ శంకర్, మరియు మిషన్ వాత్సల్య సిబ్బంది పాల్గొన్నారు.

# వరద పాపం గత ప్రభుత్వానిదే...



- నిర్వహణలేకే... పంట పొలాల్లోకి వరద నీరు
- రైతాంగాన్ని అన్ని విధాలు ఆదుకుంటా...
- బకింగ్ హామ్ కెనాల్ గండ్లను పరిశీలించిన ఎమ్మెల్యే ఏలూరి
- డ్రోన్ తో కలుపు మందు స్ప్రే తీరును పరిశీలించిన ఎమ్మెల్యే ఏలూరి

**నేటి సాక్షి, బాపట్ల జిల్లా (పర్చూరు)**

గత పాలకుల నిర్లక్ష్యమే వరద విపత్తులకు కారణమని, గత ఐదేళ్లు వరద కాలువల నిర్వహణ లేక ఎలాంటి ఆధునికరణకు నోచుకోక వరద సమయంలో కట్టలు తెగి వరద పంట పొలాలను ముంచేత్తిందని,దీంతో రైతాంగం తీవ్ర నష్టాలు చవిచూసిందని పర్చూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు విమర్శించారు. వరద ప్రభావిత చిన్నగంజాం, ఇంకొల్లు, కారంచేడు మండలాల్లో ఆయన సోమవారం విస్తృత పర్యటన నిర్వహించి, నష్టాల వివరాలు, కాలువల పరిస్థితులను సమీక్షించారు. రైతుల శ్రేయస్సు కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని రైతులను ఆదుకునే బాధ్యత తీసుకుంటామన్నారు.పంట పొలాలు వరద ముంపుకు గురికాకుండా శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

### "నిర్వహణ లేకే వరద నీరు పంట పొలాల్లోకి"

బకింగ్‌హామ్ కెనాల్, వరద కాలువలు గత ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యమే ప్రదర్శించిందని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు.వరద కాలువలకు ఎలాంటి మరమ్మతులు చేయకుండా వదిలేయడంతో ఈసారి వరద నీరు నేరుగా పంట పొలాల్లోకి ప్రవహించిందన్నారు. రైతు ఎంత కష్టపడ్డా ప్రభుత్వ వ్యవస్థ పనిచేయకపోతే ఇలాంటివే పరిస్థితులు వస్తాయని వ్యాఖ్యానించారు. కొమ్మమూరు కెనాల్ గండ్లను పరిశీలించిన ఎమ్మెల్యే ఏలూరి తక్షణమే గండ్లు పూడ్చాలని అధికారులను ఆదేశించారు.

### బకింగ్ హామ్ కెనాల్ గండ్లు పరిశీలన

కారంచేడు ప్రాంతంలో బకింగ్‌హామ్ కెనాల్ (కొమ్మమూరు)లో ఏర్పడిన గండ్లను ఎమ్మెల్యే ప్రత్యక్షంగా పరిశీలించారు. ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడుతూ ఇలాంటి కీలక కాలువలు గండ్లు తక్షణమే పూడ్చాలని ఆదేశించారు.తక్షణ మరమ్మతుల కోసం సంబంధిత శాఖలకు ఆదేశాలు జారీ చేశారు.

### వచ్చే వేసవిలో ఆధునీకరణ

వచ్చే వేసవికల్లా వరద కాలువలను సంపూర్ణంగా ఆధునికరిస్తామని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు.ప్రధాన, ఉపకాలువలు, కెనాల్స్ అన్నింటినీ శాస్త్రీయంగా అభివృద్ధి చేస్తాం. ఇకపై వరదలతో రైతు నష్టపోకుండా శాశ్వత పరిష్కార చర్యలు తీసుకుంటాం" అని హామీ ఇచ్చారు.

### రైతులకు పూర్తి భరోసా...

వరద కారణంగా పంట నష్టాలను అంచనా వేయించి, తగిన పంటనష్ట పరిహారం అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే ఏలూరి తెలిపారు. రైతు కష్టం వృథా కాకుండా అన్ని విధాలుగా ఆదుకుంటాం. ప్రభుత్వం రైతాంగానికి అండగా నిలుస్తోందని భరోసా ఇచ్చారు.

తుండి వాగు పరిశీలన....

ఓడరేవు పిడుగురాళ్ల హైవేలో తిమ్మరాజుపాలెం సమీపంలో తుండి వాగును ఎమ్మెల్యే ఏలూరి పరిశీలించారు. కాలువ ఆధునికరణ, మరమ్మతులు లేక కాలువ పూడికతో నిండిపోవడం వరద నీరు ముందుకు సాగే పరిస్థితి లేకపోవడం వల్ల వరద నీరంతా పొలాల్లోకి చేరిందని స్థానిక రైతులు ఎమ్మెల్యే ఏలూరికి వివరించారు. తక్షణమే వాగు ఆక్రమణలను తొలగించి ఆధునికరించాలని కోరారు.

### డ్రోన్‌తో కలుపుమందు స్ప్రే పర్యవేక్షణ

కారంచేడు మండలం స్వర్ణ బిరంగప్ప నాయుడు వారి పాలెం పొలాల సరిహద్దులో యువరైతు నాగరాజు డ్రోన్‌ల ద్వారా కలుపు మందు స్ప్రే విధానాన్ని ఎమ్మెల్యే ఏలూరి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు ఆధునిక సాంకేతిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎప్పటికప్పుడు అందిపుచ్చుకోవాలన్నారు. సాంకేతికతను వినియోగించడంలో ప్రభుత్వం రైతులకు మరింత సహాయ పడుతుందన్నారు. సమర్ధవంతమైన సాగు పద్ధతులకు పూర్తి మద్దతు ఉంటుందన్నారు. ఆధునిక సాగుతో తక్కువ ఖర్చుతో అధిక లాభాలు సాధించవచ్చని పేర్కొన్నారు.

# శ్రీరామ్ క్లోరో కేం యజమాన్యాన్ని శిక్షించాలి

- కార్మిక వ్యతిరేక చర్యలు మానుకోవాలి...
- బదిలీలు, తీసివేత, సస్పెండ్లను ఎత్తివేయాలి ...
- పోరాటం ఉధృతం చేస్తాం ...
- citu రాష్ట్ర కమిటీ సభ్యులు కే రాజయ్య హెచ్చరిక..



**నేటి సాక్షి (జిన్నారం) :** కాజిపల్లి లోని శ్రీరామ్ క్లోరోకేం పరిశ్రమ యజమానినీ శిక్షించాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేకులోని డిఆర్ఓ పద్మజారాణి,కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు కే రాజయ్య మాట్లాడుతూ యూనియన్ పెట్టరానే కక్షతో జనరల్ సెక్రెటరీ తో సహా 13 మందిని ఏపీలోని ప్లాంటుకు బదిలీ చేయడం అన్యాయమని ఆయన అన్నారు, బదిలీలను వెంటనే ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు, అంతే కాకుండా యూనియన్ నాయకులందరినీ సస్పెండ్ చేయడము, టర్మినేట్ చేయడం జరిగిందని అన్నారు, ట్రేడ్ యూనియన్ చట్టం ప్రకారం యూనియన్ పెట్టుకుంటే తొలగించకూడదని ఆయన అన్నారు, పరిశ్రమ యజమాన్యం కార్మిక వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నందున వారిపైన కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.లేకపోతే పరిశ్రమ వద్ద పెద్దెత్తున ఆందోళన చేస్తామని ఆయన అన్నారు.పరిశ్రమలో ఒక యూనియన్ పట్ల ఒక వైఖరి మరో యూనియన్ పట్ల మరోవైఖరి ఎలా ఉంటుందని ఆయన అన్నారు. ఐడి యాక్టివ్ 1926 ప్రకారము యూనియన్ ఏర్పాటు చేసుకున్న తర్వాత కూడా కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని ఆయన అన్నారు కార్మిక చట్టాలు అంటే ఏమాత్రం గౌరవం లేదని, కార్మిక చట్టాలను అమలు చేయడం లేదని ఆయన అన్నారు, కార్మికులను రోజు బెదిరింపులు గురి చేస్తుందని, తొలగింపులు చేస్తుందని ఆయన అన్నారు, పరిశ్రమ వైఖరి మార్చుకోకపోతే ఆందోళన పెద్ద ఎత్తున చేస్తామని హెచ్చరించారు. తొలగింపులను, సస్పెండ్లను, బదిలీలను వెంటనే ఎత్తివేయాలని కార్మికులను వీధుల్లో తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు, లేకపోతే పెద్ద ఎత్తున అందరం చేస్తామని హెచ్చరించారు

# పెరికబండ ధాన్యం కేంద్రాన్ని పరిశీలించిన ఎంపీడీవో ప్రవీణ్



**నేటి సాక్షి, బెజ్జంకి:** బెజ్జంకి మండలంలోని పెరికబండ గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎంపీడీవో కడవెర్గు ప్రవీణ్ సోమవారం ఆకస్మికంగా సందర్శించారు.కేంద్రంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను ప్రత్యక్షంగా పరిశీలించి, రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ధాన్యం తడవకుండా నిల్వ సదుపాయాలు కల్పించాలని, తూకం, చెల్లింపులు పారదర్శకంగా ఉండేలా చూడాలని సూచించారు.అదే విధంగా నీటి, విద్యుత్ సదుపాయాలు, కేంద్రం పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచన చేశారు.

# ప్రతిరోజు వాహనాలు తనిఖీ చేస్తాం...

### చందోలు ఎస్ఐ శివకుమార్



**నేటి సాక్షి, బాపట్ల జిల్లా (చందోలు) :** వాహన దారులు నిబంధనలు పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ఎంతో కీలకంగా ఉంటుందని చందోలు ఎస్సై శివ కుమార్ తెలిపారు. రేపల్లె బాపట్ల జాతీయ రహదారిలోని రెడ్డిపాలెం టోల్ ప్లాజా జాగ్రత్త వాహనాలు తనిఖీ నిర్వహించారు. ఆటో డ్రైవర్లకు,బస్సు డ్రైవర్లకు, లారీ డ్రైవర్లకు, ద్విచక్ర వాహనదారులకు రోడ్డు ప్రమాదాల నివారణ పై అవగాహన కల్పించారు. ఆటోలలో ప్రయాణికులను నిబంధనల ప్రకారం తరలించాలని అధికారుల నిబంధనలు అతిక్రమించి అధికంగా ప్రయాణికులు ఎక్కించి ప్రమాదాలకు గురైతే అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని చందోలు ఎస్సై హెచ్చరించారు.

# బైక్ అదుపు తప్పి వ్యక్తి దుర్మరణం



**నేటి సాక్షి, బెజ్జంకి :** బెజ్జంకి మండలం వడ్లూరు గ్రామ శివారులో ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి దుర్మరణం చెందాడు. పోలీసుల వివరాల ప్రకారం గన్నేరువరం మండలం గునుకుల కొండాపూర్ గ్రామానికి చెందిన చొక్కల్ల లక్ష్మయ్య (55), ముదిరాజ్ వడ్లూరు గ్రామంలోని బంధువుల గృహప్రవేశానికి వెళ్తుండగా ప్రమాదం జరిగింది.సాయంత్రం ఏడు గంటల సమయంలో యమహా స్కూటీపై బయలుదేరిన లక్ష్మయ్య, వడ్లూరు శివారులో బైక్ అదుపు తప్పి పడిపోవడంతో అక్కడికక్కడే మృతి చెందినట్టు పోలీసులు తెలిపారు. మృతుని కుమారుడు చొక్కల్ల శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని ఎస్ఐ బోయిన సౌజన్య తెలిపారు.మృతుడు గ్రామపంచాయతీలో మల్టీ పర్పస్ వర్కర్ గా పనిచేస్తున్నట్టు తెలిసింది.

# మాజీ మంత్రి హరీశ్ రావును పరామర్శించిన విజయ్ భాస్కర్



**నేటి సాక్షి ఉప్పల్, నవంబర్ 3 :** సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ రావు ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకొని హైదరాబాద్ కోకాపేటలో క్రిస్ విల్లాలోని వారి నివాసంలో శనివారం పరామర్శించడం జరిగిందని తెలంగాణ ఉమకారుడు, హరీష్ రావు వీర అభిమాని, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు జేరిపోతుల విజయ్ భాస్కర్ తెలిపారు. అనంతరం సత్యనారాయణ రావు చిత్రపటానికి పూలమాలతో నివాళి అర్పించారు. వారి మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# రిజర్వేషన్ సాధన సమితి మెమొరాండం సమర్పణ

- ఇదిగో మీరు చెప్పిన సమాచారాన్ని ఆధారంగా పత్రికా శైలిలో పూర్తి వార్త రూపం ఇక్కడ ఉంది
- నర్సింలపేటలో బిసి 42% రిజర్వేషన్ సాధన సమితి మెమొరాండం సమర్పణ
- జెఎసి జిల్లా నిర్వాహకుడు రాంపాక సుధాకర్ మహారాజ్ ఆధ్వర్యంలో తాసిల్దార్‌కు నివేదన



**నేటి సాక్షి మహబూబా సాక్షి మహబూబాద్బా ద్ నరసింహుల పేట (బి. ఆర్. నాయక్) నవంబర్ 3 :** నర్సింలపేట మండల తాసిల్దార్ గారికి బిసి 42 శాతం రిజర్వేషన్ సాధన సమితి తరపున మెమొరాండం సమర్పించారు. ఈ కార్యక్రమం జెఎసి జిల్లా నిర్వాహకులు రాంపాక సుధాకర్ మహారాజ్ గారి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా గౌడ సంఘం అధ్యక్షులు దొనకేని రామన్నగౌడ్, యాదవ సంఘం అధ్యక్షులు కార్యదర్శి బీరి రమేష్ యాదవ్, మంచాల శ్రీశైలం యాదవ్, మాదిగ జాగ్రృతి సంఘం మండల అధ్యక్షులు హెచ్. రాజేష్ మహారాజ్, ధర్మ సమాజ పార్టీ మండల అధ్యక్షులు కొమ్ము ఎల్లయ్య మహారాజ్, సి హెచ్ నాగరాజులు పాల్గొన్నారు.

**డిమాండ్ అంశాలు:**

రాష్ట్ర ప్రభుత్వం బిల్ నంబర్ 3 మరియు 4 ద్వారా 2025 మార్చిలో విద్యా, ఉద్యోగాలు, మరియు స్థానిక సంస్థల్లో బిసి రిజర్వేషన్లను 42 శాతం వరకు పెంచుతూ ఆమోదించింది. ఈ బిల్లు గవర్నర్ ఆమోదం పొందిన తరువాత కేంద్రానికి పంపబడింది. అయితే గత ఏడు నెలలుగా కేంద్రంలో తొమ్మిదవ షెడ్యూల్‌లో చేర్చడానికి పెండింగ్లో ఉంది. రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశాలు నిర్వహించి, కేంద్రంపై ఒత్తిడి తీసుకువచ్చి తొమ్మిదవ షెడ్యూల్ అమలు చేయించే దిశగా చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా నేతలు డిమాండ్ చేశారు.

# గ్రీవెన్స్ డే సందర్భంగా పలు ఫిర్యాదులు

**పరిశీలించిన- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్**



**నేటి సాక్షి జగిత్యాల టౌన్ (పూరెళ్ల బాపు) :** ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 18 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని తెలిపారు.

# ప్రజా సమస్యలు పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తా

**ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే పులివర్తి నాని .**



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) తిరుపతి :** తిరుపతి రూరల్ మండలంలోని రఘునాథ రిసార్ట్స్ లోని చంద్రగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం ఎమ్మెల్యే పులివర్తి నాని ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి వచ్చిన ప్రజల నుండి అర్జీలు స్వీకరించి.....ఎదుర్కొంటున్న సమస్యను విన్న ఎమ్మెల్యే ప్రజల నుంచి స్వీకరించిన వినతి పత్రాలను ఆయా మండలాలకు సంబంధించిన అధికారులకు అందజేస్తా అని తెలిపారు. సాధ్యమైనంత త్వరగా సమస్యను పరిష్కరిస్తా అని తెలిపారు .ఈ కార్యక్రమంలో ప్రజలు ,కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాస్త వేగం తగ్గిస్తే మీకే మంచిది

**సిఐ హనుమంతప్ప**



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** కార్వేటినగరంలోని సిఐ కార్యాలయంలో మీడియాతో సిఐ హనుమంతప్ప మాట్లాడుతూ మితిమీరిన వేగంతో తనే పోయినా,ఎదుటివారి ప్రాణం పోయినా పర్వాలేదు అనే వేగంతో రోడ్డుపై దూసుకుపోయేలా వాహనాలు నడిపే యువతకు అలాగే చిన్న పిల్లలు వాహనాలు నడిపేందుకు అనుమతిస్తున్న తల్లిదండ్రులను హెచ్చరిస్తూ తప్పనిసరిగా వాహనాలను నడిపేందుకు అనుమతి పత్రాలు ఉండాలన్నారు. తమ పిల్లలు సమాజంలో ఎలాంటి పరిస్థితులకు అలవాటు పడుతున్నారో ఇంట బయట గమనిస్తూ తల్లిదండ్రులు బాధ్యతగా చూసుకోవాలన్నారు. చిన్నపిల్లలకు వాహనాలు నడిపేందుకు అనుమతి ఇచ్చిన తల్లిదండ్రులకు చట్టపరమైన చర్యలు ఉంటాయన్నారు. ట్రాక్టర్లకు ట్రాలీ లకు ముందు వెనుక రేడియం స్టిక్కర్ తప్పనిసరిగా ఉండాలన్నారు. వాహనాలను మితిమీరిన వేగంతో వెళుతున్న లేదా చిన్న పిల్లలు వాహనం నడుపుతున్న ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా ఎవ్వరైనా సరే ఫోటో తీసి పంపవచ్చని గోప్యంగా ఉంచి తగిన చర్యలు తీసుకుంటామన్నారు.

# శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో కార్తీక శోభ

నేటి సాకి శంకర్‌పల్లి: నవంబర్ 03: శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామంలో వెలసిన 11వ శతాబ్దానికి చెందిన శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో కార్తీక సోమవారం శోభ నెలకొంది. ఆలయానికి తెల్లవారుజామునుండే భక్తులు పోటెత్తారు. స్వామి వారిని దర్శించుకునేందుకు సుమారు పదివేల మంది భక్తులు క్యూలైన్లలో బారులు తీరారు. ఆలయాల ప్రాంగణంలో మహిళలు భక్తిశ్రద్ధలతో కార్తీక దీప పూజలు నిర్వహించారు. స్వామివారికి ఐదు మంది అర్చకులు విశేష అభిషేక పూజలు చేశారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని విధాలుగా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. పోలీసులు బందోబస్తు నిర్వహించారు. భక్తులకు నలుగురు అన్నదాతలు పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారస్తులు గండేటి శ్రీరాములు గౌడ్ స్వరూప, గోపులారం గ్రామానికి చెందిన లక్ష్మమ్మ నర్సింహారెడ్డి, వివంత దెవలపర్స్ నవ్య రమణయ్య వెంకటస్వామి, ఎన్కేపల్లి గ్రామానికి చెందిన మానస మాణిక్ రెడ్డి, అన్నదానం నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు అన్నదాతలను స్వామి వారి శేష వస్త్రంతో సత్కరించి స్వామివారి చిత్రపటాలను బహుకరించారు. ఆలయ గౌరవ అధ్యక్షుడు సదానందం గౌడ్, చైర్మన్ గోపాల్ రెడ్డి, అన్నదాత కమిటీ చైర్మన్ దర్శన్ గౌడ్ ఉన్నారు.

# సమ్మక్క సారలమ్మ జాతర గద్దెల పునర్నిర్మాణం



- రామగుండం ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజ్ ఠాకూర్ సంపూర్ణ సహకారంతో చురుకుగా నిర్మాణపు పనులు
- సమ్మక్క సారలమ్మ జాతర కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి
- సింగరేణి శ్రీనివాస్, దీటి బాలరాజు ల స్వీయ పరిశీలనలో
- 20 26 జనవరి 28 నుండి 31 వరకు సమ్మక్క సారలమ్మ 17వ జాతర
- మరో నెల రోజుల్లో గోదావరిఖని సమ్మక్క సారలమ్మ జాతర రూపురేఖలే మారుతున్నాయి.

**నేటి సాక్షి గోదావరిఖని (రమేష్) :** 20 26 జనవరి 28 నుంచి 31 వరకు జరిగే సమ్మక్క సారలమ్మ మహా జాతరలో మేడారం తర్వాత రెండవ అతిపెద్ద జాతరగా పేరుపొందిన గోదావరి నది ఒడ్డున ఉన్న సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లు యుద్ధ ప్రాతిపదికన చురుకుగా ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ నేతృత్వంలో జరుగుతున్నాయి పక్కనే గోదావరి నది ప్రవాహం ఉండడంతో ఆ నది నుండి బ్యాక్ వాటర్ జాతర గ్రౌండ్ లోకి రావడం బురదమయం కావడం లోతట్టు ప్రాంతంగా ఏర్పడడంతో ఆ జాతరను పూర్తిస్థాయిలో ఎంత వరద నీరు వచ్చినా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి బట్టి బట్టి విక్రమార్క మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు లతో ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ అసెంబ్లీలో ప్రస్తావన తీసుకురావడమే కాకుండా వ్యక్తిగతంగా కలిసి ఈ జాతరకు ఇక్కడే ఉన్నటువంటి సింగరేణి సంస్థ, ఎన్టీపీసీ సంస్థ, ఆర్ఎఫ్సిఎల్ సంస్థ, రామగుండం కార్పొరేషన్ పాలకులతో చర్చించి దాదాపు 5 కోట్ల రూపాయలతో నిర్మాణ పనులు యుద్ధ ప్రాతిపదికన కొనసాగుతున్నాయి. ఈ పనులపై ప్రత్యేకంగా పర్యవేక్షించి జాతర కమిటీ అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి ఉపాధ్యక్షులు మోహన్ రెడ్డి సింగరేణి సంస్థ తరఫున ఎమ్మెల్యే ప్రతినిధిగా సింగరేణి శ్రీనివాస్ ఏలియాస్ పోలసాని శ్రీనివాస్ ఎమ్మెల్యే ప్రతినిధిగా బాలరాజు సింగరేణి కాంట్రాక్టర్ జనగామ రవి ప్రైవేట్ కాంట్రాక్టర్ కే శ్రీనివాస్ సభ్యుడు సాయన్న నిర్మాణం పనుల ఇన్చార్జి రాష మల్ల కిరణ్ లతో సోమవారం ప్రత్యక్షంగా కలిసి మాట్లాడారు... ఈ విషయంలో వేరుగా మాట్లాడుతూ... సింగరేణి యాజమాన్యం మూడు కోట్లతో పూర్తిస్థాయి నిర్వహణ పనుల్లో బాధ్యత తీసుకుందని దాని ప్రతినిధులుగా సింగరేణి శ్రీనివాస్ కార్పొరేషన్ ప్రతినిధిగా దీటి బాలరాజు పర్యవేక్షిస్తున్నారు అలాగే ఈ నిర్మాణ పనులను చేపడుతున్న కాంట్రాక్టర్ కే శ్రీనివాస్ సింగరేణి సంస్థ లో పనిచేస్తున్న సివిల్ ఇంజనీర్ జనగామ రవి తో పాటుగా పనులను ఎమ్మెల్యే చురుగ్గా కొనసాగిస్తున్నారు ఎన్టిపిసి యాజమాన్యం 57 లక్షలతో తనకు అప్పగించే పనులను చేపడుతుంది ఆర్ ఎఫ్ సి ఎల్ యాజమాన్యం 35 లక్షలు కేటాయించగా నుండి నిధులు రావడం కొంత కొనసాగుతున్నాయి ఇక రామగుండం కార్పొరేషన్ ఒక ప్రత్యేక పెద్ద షెడ్డు తో పాటుగా మిగతా రోడ్లు, కరెంటు సైడ్ కాలువ నిర్మాణంలో పూర్తిస్థాయిలో పనులను అధికారుల కేటాయించి ఇన్చార్జి కమిషనర్ జె అరుణశ్రీ జిల్లా కలెక్టర్ కార్పొరేషన్ స్పెషల్ ఆఫీసర్ శ్రీహర్షతో చర్చిస్తూ పనులను చురుకుగా నిర్ణయిత సమయములో పూర్తయ్యేలా చేపడుతున్నారు ఈ పనుల విషయంలో ఈనెల 12న ఎన్టిపిసి గెస్ట్ హౌస్ లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ ముఖ్యఅతిథిగా హాజరై సంబంధిత అన్ని డిపార్ట్మెంట్ల అధికారులతో కోఆర్డినేషన్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించనున్నారు ఈ సమావేశంలో మరొకసారి ఏ యాజమాన్యం పూర్తిస్థాయి-ంలో పనులు చేపడుతలేదు నత్తనడకన నడుస్తున్నావో ఒకసారి మళ్ళీ అప్రమత్తం చేసి నిర్మాణ పనులను చేయించడంలో పూర్తిగా ఆదేశాలు జారీ చేయనున్నారు ఇది ఇలా ఉండగా ఎమ్మెల్యే ఈ పరిశ్రమలు ఇచ్చినటువంటి డబ్బులే కాకుండా ఇంకా ఎంత ఎక్కువ అయినా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి తప్పకుండా నిధులు తీసుకొచ్చి పూర్తిస్థాయిలో మేడారం సమ్మక్క సారలమ్మ జాతరను మరిపించేలా ఇక్కడ ఏర్పాట్లు విధిగా చేస్తానని హామీ ఇచ్చినట్లు జాతర కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి నొక్కి వక్కాణించారు గోదావరి నది ఒడ్డున జనవరి 28 నుండి జరిగే సమ్మక్క సారలమ్మ 17వ జాతర ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు ఉండవని పూర్తిస్థాయిలో దాదాపు ప్రతి జాతరకు హాజరయ్యే ఆరు లక్షల మంది కంటే ఎక్కువగా వచ్చేలాగా వారికి అన్ని రకాల సదు-పాయాలు కల్పించడంలో అహర్నిశలు కృషి చేస్తున్నామని శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈసారి ఈ నిర్మాణం వ్యవస్థలో ఇక్కడ ఉండే దేవతల గద్దెల నిర్మాణాలు కూడా మేడారం సమ్మక్క సారలమ్మ జాతరలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల ప్రకారం గా ఎలాగైతే కొనసాగుతున్నావో ఇక్కడ కూడా భక్తుల మెయిన్ గేట్ నుండి ప్రారంభం కావడంతోనే మొదటగా సమ్మక్క గద్దె దాని వెనుకనే సారలమ్మ గద్దె ఆ తరువాత గోవిందరాజులు గద్దె ఆ తరువాత పైడితరాజు గద్దెలను వరుసగా నిర్మాణం చేస్తూ కొత్త విధానాలకు ఎమ్మెల్యే సూచనల ప్రకారం శ్రీకారం చుట్టుతున్నారు. అలాగే ఈ జాతరకు పిఆర్ఓ గా ప్రత్యేక అనౌన్సర్ గా కొనసాగుతున్న సీనియర్ పాత్రికేయులు రాజలింగం కూడా మాతో ఎప్పుడు సహకరిస్తూ ఎప్పటికప్పుడు ఇక్కడి విషయాలను పాత్రికేయులకు తెలుపుతూ ప్రజలకు సమాచారం అందేలా తెలియ చేస్తున్నారని కూడా అన్నారు ఈ ప్రత్యేక సమావేశంలో జాతర కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షులు కే మోహన్ రెడ్డి ,ఎమ్మెల్యే ద్వారా ప్రతినిధులు వీటి బాలరాజు, పోలసాని శ్రీనివాస్ కే సాయన్న ఇన్చార్జి రాస మల్ల కిరణ్ సింగరేణి ఇంజనీర్ జనగామ రవి. ప్రస్తుత పనులు నిర్వహిస్తున్న కాంట్రాక్టర్ కె శ్రీనివాస్ పి ఆర్ ఓ పారుపల్లి రాజలింగంతో పాటు మరికొందరు పాల్గొంటూ సమ్మక్క జాతర ఏర్పాట్లలో ప్రధానమైన పాత్ర పోషిస్తున్న మా ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ సమ్మక్క సారలమ్మ ఆశీస్సులు ఎప్పటికి ఉండాలని రాజకీయంగా ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుకుం టున్నాట్లు జాతర కమిటీ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

# ఎరుకల యానాది పేదల కుటుంబాలను ఆదుకోవాలి

- జి. దేముడు కాలనీకి మౌలిక వసతులు కల్పించాలి
- సిపిఐ నగర కార్యదర్శి జె విశ్వనాథ్ డిమాండ్



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** తిరుపతి నగరం రెండవ డివిజన్ పరిధిలో ఉన్న జి దేముడు కాలనీ గిరిజనులకు తక్షణమే మౌలిక వసతులు కల్పించాలని సిపిఐ నగర కార్యదర్శి జే విశ్వనాథ్ డిమాండ్ చేశారు సోమవారం తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట కాలనీవాసులతో నిరసన ధర్నా కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిపిఐ నగర కార్యదర్శి జె విశ్వనాథ్ మాట్లాడుతూ తిరుపతి రెండవ డివిజన్లో ఉన్నటువంటి జి దేముడు కాలనీలో సుమారు 120 కుటుంబాలు గిరిజనులు 25 సంవత్సరాలుగా నివాసం ఉంటున్న వారికి కనీస మౌలిక వసతులు అయినటువంటి రోడ్లు త్రాగునీరు కరెంటు మీటర్లు వీధిలైట్లు ఏర్పాటు చేసి గిరిజనులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు తిరుపతి కార్పొరేషన్ నేడు గ్రేటర్ తిరుపతిగా మారుతున్న రోజుల్లో కూడా పేదల బతుకులు కనీస అవసరాలు తీర్చకపోవడం బాధాకరమన్నారు జి దేవుడు కాలనీ లో ఎక్కువ భాగం ముసలి వాళ్లు చిన్నపిల్లలు ఎక్కువగా ఉన్న రాత్రి పూట పాములు తేళ్లతో భయాందోళనకు గురవుతున్నారని అధికారులు తక్షణమే స్పందించి సరైన న్యాయం చేయకపోతే కాలనీవాసులే మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట నివాసాలు ఉండాల్సిన పరిస్థితి తీసుకురావద్దని ఆయన హెచ్చరిక చేశారు. ఎరుకల యానాది కులాలకు చెందిన వారు ప్రభుత్వ భూమిలోనే నివాసం ఉంటున్నారే తప్ప ప్రైవేటు వ్యక్తులకు సంబంధించిన భూమి కాదు కనుక ప్రభుత్వం చొరవ తీసుకొని వారందరికీ ఇంటి పట్టాలు , ఇంటి పన్నులు మంజూరు చేయాలని, కాలనీలో సీసీ రోడ్లు నిర్మాణం చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం మున్సిపల్ అడిషనల్ కమిషనర్ కు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు ఈ నిరసన కార్యక్రమంలో సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు ఎం శివ, కే వై రాజా , మహేంద్ర శాఖ కార్యదర్శి మునీశ్వర్ గిరిజన సంక్షేమ సంఘం నాయకులు నాగరాజు అలివేలమ్మ ఈశ్వరి తదితరులు పాల్గొన్నారు

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
మంగళవారం
4 నవంబర్ 2025


# యావర్ రోడ్డును విస్తరించాలని ప్రజావాణిలో వినతి

- ప్రమాదాలకు నెలవైన యావర్ రోడ్డును విస్తరించాలని ప్రజావాణిలో వినతి పత్రం
- జగిత్యాల అభివృద్ధి ప్రజా సేవా సంఘం



**నేటి సాక్షి (పూరెళ్ల బాపు)జగిత్యాల టౌన్ :** జగిత్యాల పట్టణంలో ప్రమాదాలకు నెలవైన యావర్ రోడ్డు విస్తరణ లేదా ఫ్లైఓవర్ బ్రిడ్జ్ నిర్మించాలని ప్రజావాణిలో కలెక్టర్ కు వినతి పత్రం అందించామని జగిత్యాల పట్టణ అభివృద్ధి ప్రజా సేవా సంఘం అధ్యక్షులు సూరజ్ శివ శంకర్ ఒక ప్రకటనలో తెలిపారు. సూరజ్ శివ శంకర్ ఆధ్వర్యంలో సభ్యులందరూ కలిసి ప్రజావాణిలో కలెక్టర్ వద్దకు వెళ్లి జగిత్యాల పట్టణంలోని కొత్త బస్టాండ్ నుంచి పాత బస్టాండ్ వరకు గల యావర్ రోడ్డు విస్తరించాలి లేదా ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మించాలని కలెక్టర్ వినతి పత్రం అందించారు. రోడ్డు నిత్యము రద్దీగా ఉండి పలు వాహనాలు రాకపోకల వల్ల ప్రమాదాలు జరిగి చాలామంది గాయపడటమే కాక మరణించుట జరుగుచున్నది అని కావున తక్షణమే యావరోడ్ విస్తరించాలని కోరినామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, చట్ట రాజేశ్వర్, వెంకటాద్రి, ఇరుగుల మల్లయ్య, ప్రభాకర్, రమేష్, అంజయ్య, నరేష్, పడాల శ్రీనివాస్, చిట్టి, సల్లూరి రాజు, చెట్టు రాజేశ్వర్,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# వరకట్న నిషేధ చట్టంను పటిష్టంగా అమలు చేయాలి



- జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి వసంత భాయి

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) తిరుపతి, నవంబర్ 3 :** జిల్లాలో వరకట్న నిషేధ చట్టం ను పటిష్టంగా అమలు చేయాలి అని మహిళ శిశు సంక్షేమ శాఖ అధికారి వసంత భాయి తెలిపారు.సోమవారం స్థానిక కలెక్టరేట్ లోని సమావేశ మందిరం నందు జిల్లా కలెక్టర్ ఆధర్వంలో వరకట్నం చట్ట నిషేధం అమలుపై జిల్లా స్థాయి అడ్వైజరీ బోర్డు సమావేశం మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారినీ వసంత బాయి నిర్వహించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని మాట్లాడుతూ.. జిల్లాలో వరకట్నం నిషేధ చట్టం ను పటిష్టంగా అమలు చేయాలని తెలిపారు. ఎక్కడైనా వరకట్న వేధింపులకు గురైన మహిళలకు ఈ కమిటీ సభ్యులు వారికి న్యాయ, ఆర్థిక సహాయం అందించగలరని తెలిపారు. ఈ చట్టం ప్రకారం కట్నం తీసుకోవడం, ఇవ్వడం కూడా నేరమని తెలిపారు. వరకట్నం కు సంబంధించి వస్తువు కానీ ఆస్తినీ గాని అగ్రిమెంట్ వంటివి కూడా తీసుకొని ఎడల ఇది నేరముగా పరిగణించబడుతుందని అన్నారు. మహిళలు ఎవరైనా వేధింపులకు గురి అయినప్పుడు టోల్ ఫ్రీ నెంబర్ 181 ఫోన్ చేసి ప్రభుత్వం ద్వారా సహాయం పొందగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీసు సిఐ తమీర్ అహ్మద్, డి ఎం సి క్రిష్ణ లీగల్ కౌన్సిలర్ రోజా రమణి, మంజరి, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అత్యాయత్నం చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలి

- మద్దెలబండ కురువ మురళిదర్.
- ప్రజా వానిలో న్యాయం చేయాలని, జిల్లా కలెక్టర్ గారికి వినతి



**నేటి సాక్షి జోగులంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం :** మద్దెలబండ గ్రామానికి చెందిన కురువ నరసింహులు గద్వాల కలెక్టరు కు వినతి పత్రం ఇచ్చిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ వివరాలు ఈ విధంగా నాకు మద్దెలబండ శివారులో 31 సర్వే నంబర్లు 8 ఎకరాల పొలం ఉంది, ఈ పొలం ఆక్రమించాలని కొందరు భూ కబ్జాదారులు నా పొలం పైకి వచ్చి,వాళ్ళకు ఇష్టం వచ్చినట్టు నన్ను దూసించారు, నేను వాళ్ళకు అడ్డం పోయినందుకు నాపై అకారణంగా అతి కిరాతకంగా ఒత్తింటి నారాయణ, పెద్దపల్లి అజయ్, చిన్న మల్లయ్య, పెద్ద మల్లయ్య, వెంకటేశు, పద్మమ్మ నాగరాజు, మహేష్, జయలక్ష్మి, సత్యమ్మ వీళ్ళందరూ నాపై దాడి చేసి అత్యాయత్నం చేయడం జరిగిందిలికావున వీళ్ళందరి పైన అటెంప్ట్ మర్డర్ కేస్ పెట్టి జైల్లో వెయ్యాలి కానీ ఇంతవరకు అయింది పోలీసు డిపార్ట్మెంట్ వాళ్ళు నాకు న్యాయం చేయలేదని జిల్లా జిల్లా కలెక్టర్ గారికి తన బాధని విన్నవించానని తెలియజేశారు

# బాపట్ల జిల్లా సత్యవతి పేట లో ఘోర రోడ్డు ప్రమాదం



- లారీ, కారు ఢీ నలుగురు మృతి
- ఇద్దరికి గాయాలు , చికిత్స కొరకు ఆసుపత్రికి తరలింపు

**నేటి సాక్షి,బాపట్ల జిల్లా (కర్లపాలెం) :** బాపట్ల జిల్లా బాపట్ల నియోజవర్గం కర్లపాలెం మండలంలో 219 జాతీయ రహదారి కర్లపాలెం మండలం పరిధిలో ఉన్న సత్యవతి పేట వద్ద ఆదివారం తెల్లారి జావున సుమారు రెండు గంటలకు కంటైనర్ లారీ కారు ఢీకొట్టుకోవడంతో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది.ఈ సంఘటన తెలుసుకున్న కర్లపాలెం పోలీసు వారు సంఘటన స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. ఈ ప్రమాదంలో కారులో ఆరుగురు ఉన్నారు . ఈ ఘటనలో నలుగురు వ్యక్తులు మరణించగా, మరో ఇద్దరికి ఈ ప్రమాదంలోగాయాలయ్యాయి. మరో ఇద్దరికీ వైద్యం కొరకు చీరాల ఐకాన్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్నారు. వివరాలు కెళ్తే మరణించిన వ్యక్తులు బాపట్ల నియోజకవర్గం కర్లపాలెం మండలం కర్లపాలెం గ్రామపంచాయతీకి చెందిన వారు అని గుర్తించారు. ఈ ప్రమాదంలో ఒక్కసారిగా కర్లపాలెం మండలం విషయ ఛాయిలు కమ్ముకున్నాయి. ఈ ప్రమాదానికి ముందు కర్లపాలెం కు చెందిన కుటుంబ సభ్యులు ఒక శుభకార్యానికి వెళ్లి వస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుందని తెలియజేశారు.ఈ సందర్భంగా కర్లపాలెం ఎస్సై రవీంద్ర ఈ ప్రమాదం గల కారణాలు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

**ప్రమాదం లోమృతిచెందిన వారి వివరాలు**

1.బేతాళం బలరామరాజు,S/o కోటంరాజు, 65 సంవత్సరాలు, 2.బేతాళం లక్ష్మి, w/o బలరామరాజు, 60 సంవత్సరాలు, 3.గాదిరాజు పుష్పవతి, w/o సుబ్బరాజు 60 సంవత్సరాలు,4.ముదుచారి శ్రీనివాసరాజు, S/o స్వామి రాజు ,54 సంవత్సరాలు,

**దెబ్బలు తగిన చికిత్స పొందుతున్న వారి వివరాలు**

1.గాదిరాజు వైష్ణవి D/o అనిల్ వర్మ, 11 సంవత్సరాలు ,(చీరాల ఐకాన్ హాస్పిటల్ లో ఉంది ప్రాణాపాయం ఏమీ లేదు) 2.గాదిరాజు జయంత్ వర్మ ,S/o అనిల్ వర్మ, 13 సంవత్సరాలు (గుంటూరు రమేష్ హాస్పటల్లో ఉన్నాడు ప్రస్తుతం ప్రాణాపాయం ఏమీ లేదు)

# ప్రజా సమస్యల పట్ల అంకితభావంతో పనిచేయాలి



**సాక్షి న్యూస్ చౌడేపల్లి నవంబర్ 3 :** ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల అంకితభావంతో పనిచేయాలని తహసిల్దార్ పార్వతి అన్నారు సోమవారం స్థానిక కార్యాలయంలో మండలంలోని విఆర్ఓ సర్వేర్లతో సమావేశం నిర్వహించారు జిల్లా కేంద్రంలో నుంచి ప్రజల ద్వారా వచ్చిన సమస్యలతో పాటు స్థానికంగా ఉన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కార దిశగా కృషి చేయాలని సూచించారు గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజల పట్ల మర్యాదపూర్వకంగా ప్రవర్తించి వారి సమస్యలపై దృష్టి సారించాలన్నారు భూ సమస్యలపై వెంటనే స్పందించాలని కోరారు ఈ సమావేశంలో డిటి రామ్మూర్తి మండలంలోని విఆర్వోలు సర్వేయర్లు పాల్గొన్నారు

# సాంప్రదాయబద్ధంగా కేదారి నోములు

**కార్తీక సోమవారాన్ని పురస్కరించుకొని**



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి :** మండల వ్యాప్తంగా కార్తీక సోమవారాన్ని పురస్కరించుకొని కేదారి నోములను సాంప్రదాయబద్ధంగా చేశారు మండల కేంద్రమైన చౌడేపల్లి లో గల శ్రీ అభీష్టత మృత్యుంజయ స్వామి ఆలయంలో కార్తీక సోమవారం సందర్భంగా ఉదయాన్నే ఆలయ ప్రధానార్చకులు రాజశేఖర్ దీక్షితులు మహేశ్వర్ కుమారస్వామి ఆధ్వర్యంలో అభిషేకము అలంకరణ నిర్వహించారు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చి కేదారి నోములు నోముకున్నారు ప్రధాన అర్చకుడు రాజశేఖర్ దీక్షితులు నోము యొక్క వ్రతాన్ని తెలిపి పాటించాల్సిన నియమ నిబంధనలను వివరించారు ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు పాల్గొన్నారు

# జీవన్ ప్రమాణ డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్

**సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులు**



**నేటి సాక్షి గోదావరిఖని (రమేష్) :** ఈ రోజుమేడ్చల్-జిల్లా పోచారం మున్సిపాలిటీలో ని సుప్రభాత్ టౌన్ షిప్ కమ్యూనిటీ హల్ నందు సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సింగరేణి విశ్రాంత ఉద్యోగుల పెన్షన్, సీపీఆర్ ఎం ఎస్ మెడికల్ కార్డు రెన్యూవల్ కొరకు జీవన్ ప్రమాణ డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ సమర్పించే అవసరం గుర్తించి రిటైర్డ్ ఉద్యోగులు, వారి జీవిత భాగస్వామి ఫేస్ అతేంటికేషన్"ద్వారా లైఫ్ సర్టిఫికెట్లను కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్, సింగరేణి కంపెనీకి సమర్పించడం జరిగింది. కార్యక్రమంలో సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ మాట్లాడుతూ సింగరేణి బొగ్గు గనులకు దూరంగా హైదరాబాద్, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా లో ఉన్న సింగరేణి రిటైర్డ్ ఉద్యోగుల సౌలభ్యం కై లైఫ్ సర్టిఫికెట్ సమర్పించే కార్యక్రమంలో నిర్వహిస్తున్నామని, ఇంటర్ నెట్ సెంటర్లలో రద్దీ ఉండటం ,జీవన్ ప్రమాణ వెబ్ సైట్ లో పొరబాటున సంస్థ పేరు నిర్ణయించడం వలన పెన్షన్ ఆగి పోయే ప్రమాదం గుర్తించి కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. కార్యక్రమం లో సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్, ఉపాధ్యక్షులు బంగారి రాజయ్య,సుద్దాల లక్ష్మి నారాయణ, రాజ నర్సు, ఏ.ప్రభాకర్, సత్యనారాయణ,టి.రాజ్ కుమార్, చుక్కల నర్సయ్య, కొట్టే మల్లయ్య , దాదాపు 60 మంది సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులు, వారి జీవిత భాగస్వామి లు పాల్గొన్నారు.ఆళవందార్ వేణు మాధవ్ ఉప ప్రధాన కార్యదర్శి సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ 8686052752

## మద్యం సేవించి వాహనం నడిపిన కేసులో ఒకరికి 10 రోజుల జైలు



**నేటి సాక్షి, జగిత్యాల ప్రతినిధి: ( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** మద్యం సేవించి వాహనా నడిపిన కేసులో ఒకరికి 10 రోజుల జైలు శిక్ష విధిస్తూ స్పెషల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ సెకండ్ క్లాస్ శ్రీ గంప కరుణాకర్ తీర్పునిచ్చారు గొల్లపల్లి మండల కేంద్రం లో ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఒల్లెపూ సమ్మయ్య వయస్సు 39 సంవత్సరాలు, జగదేవ్ పేట ,వెల్గటూర్ మండలానికి చెందిన వ్యక్తి అతిగా మద్యం సేవించి వాహనం నడిపినందుకు అతని పై కేసు నమోదుచేసి సంబంధిత కోర్టు లో హాజరు పరచగా న్యాయమూర్తి 10 రోజుల జైలు శిక్ష విధించడం జరిగింది. మద్యం సేవించి వాహనాలు నడపటం వలన రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోతున్నారు మీ అజాగ్రత్త చర్య వలన మీరే కాకుండా అవతలివారి ప్రాణాలు పోవటానికి కూడా భాద్యులు అవుతున్నారు కావున మద్యం సేవించి వాహనాలు నడపకూడదని ఎస్.ఐ సూచించారు.

## రాజీ మార్గమే రాజమార్గం



**నేటి సాక్షి, జగిత్యాల ప్రతినిధి: ( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** ఈ నెల 15న ప్రత్యేక లోక్ అదాలత్ ఉంటుందని ధర్మపురి కోర్టు న్యాయమూర్తి యేగి జానకి అన్నారు సోమవారం రోజున కోర్టు లో పోలీస్ అధికారులతో సమావేశమయ్యారు న్యాయమూర్తి జానకి మాట్లాడుతూ రాజీపడదగిన కేసులను రాజీమార్గమే రాజ మార్గం అని కక్షిధారులకు సూచించి ఈ నెల 15 శనివారం రోజున నిర్వహించే స్పెషల్ లోక్అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకునేల అధికారులు కృషి చేయాలని తెలిపారు ఈ సమావేశంలో సిఐ నర్సింహారెడ్డి ,ధర్మపురి వెల్గటూర్ బుగ్గారం, ఎస్ లు ఉదయ్ కుమార్ ఉమాసాగర్ సతీష్ రవీందర్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## శీతల పానీయం లో పురుగుల అవశేషాలు



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ నవంబర్ 03 (సందెల రాజు) :** శీతల పానీయం లో (పల్పి ఆరెంజ్) లో పురుగు అవశేషాలు ఉన్న విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మొరిపిరాల గ్రామానికి చెందిన తాళ్లపెల్లి సంతోష్ గౌడ్ మహబూబాద్ జిల్లా తొర్రూర్ పట్టణంలో పల్పి ఆరెంజ్ (మినిట్ మేడ్) 200 ఎంఎల్ కూల్ డ్రింక్ తీసుకున్నాడు. కూల్ డ్రింక్ త్రాగే సమయంలో బాటిల్లో నల్లటి రంగులో పురుగు వంటి అవశేషాలు ఉన్నట్లు గమనించాడు. ఇదేంటని షాపు యజమానిని అడగగా మాకేం తెలుసు అంటూ దాటి వేసే సమాధానాలు చెప్పినట్లు సంతోష్ తెలిపారు. ప్రతి రోజు చిన్న వయసు పిల్లలు నుండి మొదలు పెద్దల వరకు పాల్పి ఆరెంజ్ కూల్ డ్రింక్స్ తాగుతుంటారని వారు అనారోగ్యాలకు గురయ్యే ప్రమాదం ఉందని చెప్పారు. సంబంధిత అధికారులు స్పందించి పల్పి ఆరెంజ్ కూల్ డ్రింక్ కంపెనీ యజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కోరారు.

## నెల 9 న డ్రాయింగ్ పోటీలు



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ నవంబర్ 03 (సందెల రాజు) :** హనుమకొండ కు చెందిన సాగంటీస్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో ప్రతి నెల యజ్ఞం లా నిర్వహించే డ్రాయింగ్ పోటీల్లో భాగంగా బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 9 వ తేదీ ఆదివారం రోజున ఉదయం 9- 11 గంటల వరకు హనుమకొండ పబ్లిక్ లో డ్రాయింగ్ పోటీలు నిర్వహిస్తున్నట్టు సంస్థ డైరెక్టర్ డాక్టర్ మంజుల సాగంటి ఒక ప్రకటనలో తెలిపారు. 4 విభాగాలుగా పోటీ ఉంటుందని ప్రతి విభాగం లో మూడు బహుమతులు ఉంటాయని, పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ప్రశంసా పత్రం ఇవ్వబడుతుందని ఇతర వివరాలకు 81436 43337 లో సంప్రదించవచ్చని తెలిపారు.

# మాత శిశు హాస్పిటల్ ని సందర్శించిన ఎం ఎల్ ఏ

- **మాత శిశు హాస్పిటల్ ని సందర్శించిన - ఎం ఎల్ ఏ డాక్టర్ సంజయ్ కుమార్**



**నేటి సాక్షి జగిత్యాల టౌన్ పూరెళ్ల బాపు) :** జగిత్యాల జిల్లా కేంద్రంలో మాత శిశు హాస్పిటల్ ను, ఆక్సిజన్ ప్లాంట్ ను సందర్శించి అందుబాటు లో ఉన్న పడకలు,ఆక్సీజన్, డ్రగ్స్,స్టాఫ్ హాజరు రిజిస్టర్ పరిశీలించి సంబంధిత వివరాలు తెలుసుకొని వైద్య అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్.

### సమీక్షలో పలు అంశాలు పై పరిశీలన

ఆసుపత్రిలో మందులు పూర్తి వివరాలు, కొత్త ఆక్సీజన్ ప్లాంట్ ఏర్పాటు చేయటం జరిగింది అని ఆక్సిజన్ ఉపయోగించడం,డ్రగ్స్ విషయం లో కొంత నిధులు అవసరం ఎమ్మెల్యే దృష్టికి రాగా మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో మాట్లాడడం జరిగింది.స్పందించిన మంత్రి విషయాన్ని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు కృషి చేస్తానని అన్నారు.హాస్పిటల్ స్టాఫ్ హాజరు రిజిస్టర్ పరిశీలించి ఆసుపత్రిని తనిఖీ చేయటం జరిగింది.మాతా శిశు ఆసుపత్రిలో చుట్టూ పక్కన 4 జిల్లాల ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తుంది అని ఆసుపత్రిని విస్తరించే విధంగా 200 కోట్ల తో 230 పడకల ఆసుపత్రి రావడం జరిగింది అని టెండర్ ప్రక్రియ కూడా పూర్తి అయిందని అధికారులు తెలిపారని ఎమ్మెల్యే అన్నారు.క్రిటికల్ కేర్ యూనిట్ కూడా పూర్తి అయింది అని త్వరలోనే ప్రారంభిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డా. సునీల్, సూపరింటెండెంట్ కృష్ణమూర్తి,RMO లు డా. సుమన్ మోహన్ రావు,డా.గీతిక,డా.నవీన్,తదితరులు పాల్గొన్నారు.

# బండెక్కి పోదాం..రామునిబండ జాతరకు





- **కార్తీక పౌర్ణమికి ముస్తాబైన ఆలయం**
- **మూడు రోజుల పాటు జరగనున్న ఉత్సవాలు**
- **వెల సంఖ్యలో భక్తులు హజరయ్యే అవకాశం**
- **ఏర్పాట్లు పూర్తి చేశాం..మాజీ సర్పంచ్ కుమార్**

**నేటిసాక్షి : జగదేవపూర్ నవంబర్ 03 :** ండలంలోని జంగం రెడ్డిపల్లి సమీపంలోని బండమీద వెలసిన శ్రీ సీతారాముల(రామునిబండ) ఆలయం కార్తీక పౌర్ణమి ఉత్సవాలకు సిద్ధమైంది. వారు బండపై కొలువుదీరడంతో ప్రజలు బండమీది జాతరగా పిలుచుకుంటారు. కార్తీక పౌర్ణమి రోజు మూడు నుంచి నాలుగు రోజులపాటు ఈ జాతర కొనసాగుతుంది. ఉత్సవాలకు ఆలయాన్ని ప్రత్యేకంగా అలంకరించారు. జగదేవపూర్ , కొండపాక కుకునూరుపల్లి, ములుగు, మర్కూక్, వర్గల్, గజ్వేల్, చేర్యాల, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట, తుర్కపల్లి మండలాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామి వారిని దర్శించుకుంటారు. ఆలయం ఎదుట భాగంలో ఉన్న గుండంలో స్నానం చేసి స్వామివారిని దర్శించుకుంటే సర్వరోగాలు నయమవుతాయని భక్తుల నమ్మకం. పరిసర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తారు. కార్తీక పౌర్ణానికి ఒక రోజు ముందే భక్తులు ఆలయం వద్దకు చేరుకుంటారు. రాత్రికి అక్కడే బస చేసి సూర్యోదయానికి ముందే మేలుకొని గుండంలో స్నానాలు చేసి స్వామికి ప్రత్యేక పూజలు చేసి మొక్కలు తీర్చుకుంటారు.

### అధిక సంఖ్యలో రానున్న భక్తులు

కొండపోచమ్మ ఆలయానికి రెండు కిలోమీటర్ల దూరంలోనే రామునిబండ ఆలయం ఉండడంతో అక్కడికి వచ్చే భక్తులు ఆరోజు తప్పకుండా స్వామి అమ్మవార్లను దర్శించుకుంటారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేశామని ఆలయ అర్చకులు నరసింహచార్యులు తెలిపారు. మంగళవారం నుంచి గురువారం వరకు జాతర కొనసాగుతుందని ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని తెలిపారు. పౌర్ణమి రోజు ప్రారంభమయ్య బండమీద నిలయం ఆలయం వద్ద అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూస్తామని, మూడు రోజులపాటు వేలాది మంది భక్తులు తరలివస్తారని మాజీ సర్పంచ్ కుమార్ తెలిపారు.

# సీఎంఎస్ -3 ఉపగ్రహం విజయవంతం పట్ల సంబరాలు

- **ఇస్రో ప్రయోగించిన సీఎంఎస్-3 ఉపగ్రహం విజయవంతం పట్ల సంబరాలు - భారత్ సురక్ష సమితి నాయకులు**



**నేటి సాక్షి జగిత్యాల టౌన్ (పూరెళ్ల బాపు) :** అత్యంత బరువైన ఉపగ్రహాన్ని విజయవంతంగా ప్రయోగించిన ఇస్రో శాస్త్రవేత్తలకు అభినందనలు తెలిపిన భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఏసీఎస్ రాజు ఇస్రో సాధించిన విజయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ స్థానిక తహసిల్ చౌరస్తాలో ప్రధాని నరేంద్ర మోడీ ఇస్రో చైర్మన్ వి. నారాయణన్ చిత్రపటానికి పాలాభిషేకం , స్వీట్లు పంపిణీ చేసి CMS-3 ఉపగ్రహాన్ని విజయవంతంగా ప్రయోగించిన ఇస్రో శాస్త్రవేత్తలకు భారత్ సురక్ష సమితి నాయకులు అభినందనలు తెలియజేశారు. మొట్ట మొదటి సారిగా స్వదేశీ పరిజ్ఞానంతో తయారుచేసిన అత్యంత బరువైన సీఎంఎస్ -3 ఉపగ్రహాన్ని భరత భూమి పైనుంచి ప్రయోగించడం ఇది మొదటిసారి అని భారతదేశం సాధించిన గొప్ప ఘనత అని అన్నారు. 2013లో ప్రయోగించిన GSAT-7 స్థానంలో దీన్ని ప్రయోగించారని ఇది భారత భూభాగంతో పాటు సముద్ర తీర ప్రాంతంలో అన్నివేళలా సేవలు అందిస్తుందని ముఖ్యంగా ఇది మన నౌకాదళానికి తగిన సమాచారాన్ని అందిస్తుందని పేర్కొన్నారు .ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం సాధిస్తున్న సాంకేతిక ప్రగతికి ఇది నిదర్శనమని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కెనపల్లి కాశీనాథం,కార్యదర్శి సింగం గంగాధర్, ఉపాధ్యక్షుడు వేముల పోచమల్లు, సమరసత వేదిక జిల్లా అధ్యక్షుడు చిట్ల గంగాధర్,పట్టణ అధ్యక్షుడు బొందుకూరి శ్రీనివాస్,వేముల దేవరాజం,నరేందుల శ్రీనివాస్,గాదాసు భూమన్న,సిరిపురం గంగారం,చిలుక రాజన్న,తునికి అంజన్న,మాజీ కౌన్సిలర్ బందారు మల్లికార్జున్,భోగ దేవన్న తదితరులు పాల్గొన్నారు.

# భరత మహిళ క్రికెటర్స్ జట్టు చారిత్రాత్మక విజయం



**నేటి సాక్షి గోదావరిఖని (రమేష్) :** ఉమెన్ క్రికెట్ వరల్డ్ కప్-2025 ఫైనల్ విజయం సందర్భంగా గోదావరిఖనిలో బిజెపి ఆధ్వర్యంలో సంబరాలు. నిన్న ముంబైలో జరిగిన ఉమెన్ క్రికెట్ వరల్డ్ కప్-2025 ఫైనల్ మ్యాచ్లో సౌత్ ఆఫ్రికాపై భారత మహిళా క్రికెట్ జట్టు సాధించిన చారిత్రాత్మక విజయాన్ని పురస్కరించుకుని గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో బీజేపీ రామగుండం ఇంచార్జి కందుల సంధ్యారాణిఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. సంధ్యారాణి విద్యార్థులతో కలిసి జాతీయ పతాకాన్ని ప్రదర్శిస్తూ భారత జట్టు విజయం పట్ల ఆనందాన్ని వ్యక్తం చేశారు. సందర్భంగా కళాశాల ప్రాంగణం జై హింద్ భారత్ మాతా కి జై టీమ్ ఇండియా జిందాబాద్ నినాదాలతో మార్మోగింది. బిజెపి కందుల సంధ్యారాణి మాట్లాడుతూ ..... భారత మహిళా జట్టు ప్రదర్శన దేశానికి గర్వకారణం. ఈ విజయం కేవలం ఒక క్రీడా విజయం మాత్రమే కాదు, ప్రతి మహిళలో ఉన్న ప్రతిభకు ప్రతీక అన్నారు.సాహసంతో, పట్టుదలతో, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగితే ఏ రంగంలోనైనా మహిళలు అగ్రస్థానంలో నిలవగలరని ఈ విజయం నిరూపించింది అన్నారు.విద్యార్థులకు సందేశమిస్తూ మహిళా సాధికారతకు క్రీడలు గొప్ప వేదికగా ఉంటాయని, యువతీ యువకులు తమ ప్రతిభను ప్రపంచానికి చాటాలని పిలుపునిస్థూ విద్యారులకు స్వీట్స్ పంపిణీ చేసారు.కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షురాలు ఊరగొండ అపర్ణ,జక్కుల పద్మ, జక్కని బాల కిషన్ , శిలారపు కళ్యాణ్ ,ఉమర్,మంత్రి సురేష్ మరియు కాలేజీ అధ్యాపకులు, విద్యార్థులు, అభిమానులు పాల్గొని ఆనందోత్సాహాల మధ్య భారత జట్టు విజయాన్ని హర్షధ్వానాలతో స్వాగతించారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
మంగళవారం
4 నవంబర్ 2025


# గుట్ట రాజేశుని సన్నిధి లో వైభవంగా ద్వజస్థంభ ప్రతిష్ట

**మూడు రోజుల పాటు ఆధ్యాత్మిక కార్యక్రమాలు**



**నేటి సాక్షి జగిత్యాల టౌన్ (పూరెళ్ల బాపు) :**జగిత్యాల సమీపంలో కొలువై ఉన్న గుట్ట రాజేశ్వర స్వామి దేవస్థానంలో మూడు రోజుల పాటు దైవ కార్యక్రమాలతో ఆధ్యాత్మికత సంతరించకుంది.సోమవారం ఆలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమాన్ని వేద బ్రాహ్మణులూ అత్యంత వైభవంగా నిర్వహించారు.బలిహరణ, ఘనంగా జరిగింది.త్రి కుండాత్మక యజ్ఞం, పూర్ణాహుతి, ఉమామహేశ్వర వ్రతం భక్తి,శ్రద్ధలతో వేద బ్రహ్మనోత్తములు నిర్వహించారు. వైభవంగా మూడు రోజులపాటు జరిగిన కార్యక్రమాలు సోమవారంతో ముగిశాయి. జగిత్యాల న్యాయమూర్తి రత్నప్రభ, మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి గుంటి జగదీశ్వర్, ఊటూరి నాగభూషణం, పల్లెర్ల శంకర్రావు, నరేందుల అమర్, కొత్తపల్లి శ్రీనివాస్,ఊటురి లక్ష్మీనరసింహారావు, ఊటూరి భాస్కర్,ఉటూరి హరీష్, హరిత, ఉటూరి శ్రీనాథ్, తవుటు రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

# ఆన్‌లైన్ వ్యాపార మోసాలలో ఇద్దరు నిందితుల అరెస్ట్

- **జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఐపిఎస్**
- **2 మొబైల్ ఫోన్లు, డెబిట్, క్రెడిట్ కార్డులు,క్యాష్ బిల్ బుక్స్, కోటేషన్ బుక్, Maruthi Dezire కార్ స్వాదినం**

**నేటి సాక్షి జగిత్యాల టౌన్ (పూరెళ్ల బాపు) :** రాష్ట్ర వ్యాప్తంగా ఆన్‌లైన్ వ్యాపార మోసాలు చేస్తూ ప్రజలను మోసం చేస్తున్న ఇద్దరు నిందితులను పట్టుకొని నిందితులను రిమాండ్కు తరలించినట్లు జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపీఎస్ తెలిపారు. ఫిర్యాదుదారుడు ఎక్కల దేవి కృష్ణ (43) మార్కండేయ వీధి, జగిత్యాల టౌన్ నివాసి, ఇటీవల ఆన్‌లైన్ ద్వారా వ్యాపార లావాదేవీలలో మోసపోయినట్లు జగిత్యాల పట్టణ పోలిస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు. విచారణ లో బాగంగా ఈ క్రింది నిందితులను అరెస్ట్ చేయడం జరిగింది.

**నిందితుల వివరాలు**

A-1:పస్పూల శ్రీధర్ నిర్మల్ టౌన్.



A-2: కొత్వాక్ క్రిష్ణ ఇద్గం, నిర్మల్ టౌన్ పైన తెలిపిన నిందితులు సిమెంట్ మరియు ఇల్లుకు సంబంధించిన ఐరన్ ఇతర సామాన్లు మా దగ్గర ఉన్నాయని గూగుల్ క్రోమ్ ద్వార అడ్రస్సు లు వెతికి పెద్ద పెద్ద షాపుల వారి దగ్గర ఆర్డర్ చేసి చిన్న షాపుల వారికి పంపిస్తూ చిన్న షాప్ ల దగ్గర నుండి డబ్బులు పర్సనల్ ఫోన్ నెంబర్లకు మరియు అకౌంటు ల కు ఫోన్ పే చేయించుకుంటూ ఏపీ మరియు తెలంగాణలోని పలు షాపులలో మోసం చేసి దాదాపు 12,64,000/- రూపాయలు మోసగించి జగిత్యాల లోని RDO చౌరస్తా వద్ద గల అమూల్య ఆన్లైన్ సెంటర్లో పై విధంగా మోసగించిన డబ్బులను ఆన్లైన్ సెంటర్ యజమానికి పంపించి తీసుకునగా వెంటనే ఫిర్యాదుదారుడి యొక్క అకౌంట్ ఫ్రీజ్ కాగా ఫిర్యాదుదారుడి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ జరుపగా పైన నిందితులు ఇద్దరు చేసిన మోసాలను విచారణ చేయగా వీరిపై గతంలో పలు చోట్ల దాదాపు 15 కేసు ల కు పైగా నమోదైనవి మరియు ఈరోజు జగిత్యాల కొత్త బస్టాండ్ ఏరియాలో కారు TS-18-T-7507 లో వస్తుండగా వారిని పట్టుకుని తగు విచారణ జరిపి అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ తీసుకువచ్చి రిమాండ్కు తరలించడం జరిగినది .ఈ యొక్క నిందితులను పట్టుకోవడం లో కృషి చేసిన సైబర్ క్రైమ్ డిఎస్పి వెంకటరమణ ,టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్,సైబర్ క్రైమ్ ఎస్. ఐ కృష్ణ మరియు సిబ్బంది ని జిల్లా ఎస్పి గారు అభినదించారు.

# నిరుపయోగంగా ఉన్న సంపద కేంద్రం

**నేటి సాక్షి: నంద్యాల పాములపాడు నవంబర్ 03 :** నంద్యాల జిల్లా పాములపాడు మండలం మద్దూరు గ్రామంలో వినియోగంలో లేని సంపదతయారీ కేంద్రం శిథిలా వ్యవస్థకు గురవుతున్నాయి. సంపద కేంద్రం పై కప్పు రేకులు ధ్వంసం అయిపోతున్నాయి. ప్రతి గ్రామాల్లో సంపద తయారీ కేంద్రాలపై గత వైకాపా ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడంతో అవి నిరుపయోగంగా మారాయి. గత తెదేపా హయాంలో వాటిని సదుద్దేశంతో నిర్మించారు. అయితే గత ప్రభుత్వం వాటి గురించి పట్టించుకోలేదు. పాములపాడు మండలంలో ప్రతి గ్రామాలలో మొత్తం చెత్తతో సంపద తయారీ కేంద్రాలున్నాయి. వీటిలో చాలా కేంద్రాలు ఊరు బయట, నిర్మించడంతో వర్షాలకు అందులో నీరు చేరి దెబ్బతింటున్నాయి. గత ఐదేళ్ల వైకాపా పాలనలో వాటి మరమ్మతుల గురించి పట్టించు కోకపోవడంతో సుమారు 13 కేంద్రాలు నిరుపయోగంగా మారాయి .ఎన్డీఏ కూటమి ప్రభుత్వం చొరవ తీసుకుని వాటికి మర మ్మతులు చేసి ఉపయోగంలోకి తెస్తే రైతులకు సౌల్యు మైన సేంద్రియ ఎరువు తక్కువ ధరలో లభిస్తుంది.. ఆటు పంచాయతీలకూ ఆదాయం వస్తుంది. సంపద కేంద్రాలను పట్టించుకోవడంలో అధికారులు నిర్లక్ష్యపు బాటలో, సంపద కేంద్రంలో నిర్మించిన సిమెంటు తొట్టెలు బీటలు వారి శిథిలావస్థకు చేరుకున్నాయి. సంపద కేంద్రాలు మందు బాబులకు అడ్డగా మారింది. అందులో ఇప్పటి వరకు చెత్తను నింపి రైతుకు కిలో ఎరువు తయారు చేసి ఇచ్చిన దాఖలాలు లేవు. దీంతో ఆ కేంద్రం



శిథిలావస్తకు చేరుకుంది. అదే విధంగా సంపద కేంద్రం ఉపయోగించకపోవడంతో మట్టూ పిచ్చిమొక్కలు పెరిగాయి. ఆవరణంలో చెత్త సేకరణ సైకిళ్లను పడేశారు. సంపద కేంద్రాల్లో నిర్మించిన తొట్టెల్లోనే పాము పుట్ట పెరిగింది. దీంతో కేంద్రంలో ఎరువుల తయారీకి ఆటంకంగా మారింది. తయారీ కేంద్రం నిరుపయోగంగా ఉంది. కొన్ని గ్రామాలలో సంపద కేంద్రాలు ఉన్నాయి కానీ అక్కడ ఒక్క రోజు కూడా ఎరువులు తయారు చేయలేని పరిస్థితుల్లో సంపద కేంద్రాలు ఉన్నాయి.

**సేంద్రియ ఎరువులపై రైతులు చూపు :**

రైతులు పంట పొలాలకు సేంద్రియ ఎరువులు పై మొగ్గ చూపుతున్నారు. పిచికారి మందులు ప్రతి సంవత్సరం పంటలకు ఉపయోగించడం వల్ల , భూమి సాంద్రత తగ్గిపోయి దిగుబడి నాణ్యత తగ్గ తోంది. దీనితో రైతులు సంప్రద తయారీ కేంద్రాల్లో వర్మీ కంపోస్టు ఎరువులను తయారుచేసి అందిస్తే ఎంతో సౌకర్యంగా ఉ ంటుందిని ,రైతులు తెలియపరుస్తున్నారు. సేంద్రియ ఎరువుల ద్వారా ప్రజలకు అనారోగ్యాలకు గురికాకుండా కొంతవరకు అరికట్టవచ్చని వైద్య అధికారులు చెబుతున్నారు.

# గ్రామస్తులపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎంపీ ఓ కృష్ణవేణి





- **కోనాపూర్ గ్రామస్తులు గాడిదల అంటూ కించపరిచేలా దుర్బాష ఆడిన ఎంపీ ఓ**
- **గ్రామస్తులు గాడిదలట.. కోనాపూర్ గ్రామస్తులపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎంపీ ఓ కృష్ణవేణి**

**నేటి సాక్షి (భూమయ్య మెదక్ జిల్లా. కొల్చారం :** కోనాపూర్ గ్రామస్తులు గాడిదలు.. వాటిని మేపడానికే గ్రామానికి వచ్చా అంటూ కొల్చారం ఎంపీ ఓ కృష్ణవేణి గ్రామస్తులపై ఆగ్రహం వ్యక్తం చేసిన సంఘటన సోమవారం కొల్చారం మండలం కోనాపూర్లో చోటి. గ్రామంలో పంచాయతీ కార్యదర్శి ప్రత్యేక అధికారుల నిర్లక్ష్యం మూలంగా గ్రామంలో పారిశుద్ధ్య సమస్యతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు మూడు నెలలుగా పంచాయతీ కార్యదర్శి గ్రామానికి రావడం లేదు. గ్రామంలో పారిశుద్ధ్య కార్మికులు పని చేయడం లేదు. దీంతో గ్రామంలో మురుగు కాలువలు చెత్తతో నిండుకపోయి రోడ్లపై మురుగు నీరు ప్రవహిస్తూ ఇండ్లలోకి మురుగునీరు వస్తుంది. దీంతో గ్రామసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామంలో పారిశుద్ధ్య సమస్య ను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లిన సమస్య పరిష్కరించకపోవడంతో సోమవారంగ్రామస్తులు పంచాయతీ ముందు ఆందోళన చేపట్టారు. కార్యాలయంవిషయం తెలిసిన ఎంపీడీవో రఫిక్ ఉనిస్తా బేగం గ్రామానికి వెళ్లి సమస్య తెలుసుకోవాలని సమస్య పరిష్కరించాలని ఎంపీఓ కృష్ణవేణి ఆదేశించారు. దీంతో గ్రామానికి ఎంపీఓ కృష్ణవేణి వచ్చేసరికి మధ్యాహ్నం రెండు గంటలు అయింది అప్పటికి పంచాయతీ కార్యాలయాన్ని సిబ్బంది కానీ పంచాయతీ సెక్రటరీ గానీ తెరవలేదు. పంచాయతీ కార్యదర్శి మహేష్ గ్రామస్తులకు గాని అధికారులకు గాని ఫోన్లో అందుబాటులో లేడు. ఎవరికి అందుబాటులో లేని సెక్రటరీ తో ఎలా పని చేయిస్తారని గ్రామస్తులు ఎంపీ ఓను నిలదీయడంతో గ్రామస్తులపై ఎంపీ ఓ కృష్ణవేణి ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామస్తులు గాడిదలు వాటిని వేపడానికి నేను గ్రామానికి వచ్చా అని గ్రామస్తులపై ఎంపీఓ ఆగ్రహం వ్యక్తం చేయడంతో గ్రామస్తులు ఎంపీఓపై తిరగబడ్డారు.లు దీంతో సంగాయిపేట తుక్కాపూర్ పంచాయతీ కార్యదర్శులు పంచాయతీ కార్యదర్శులు కార్యదర్శులు సదాశివుడు ప్రశాంత్ జోక్యం చేసుకొని గ్రామస్తులను శాంతింప చేశారు. దీంతో గ్రామస్తులు ఆందోళన విరమించారు. వారం రోజుల్లో గ్రామంలో అన్ని సమస్యలు పరిష్కారమయ్యేలా చూడన ట్లు గ్రామస్తులకు అధికారులు హామీ ఇచ్చారు. అనంతరం గ్రామస్తులతో కలిసి ఎంపీఓ కృష్ణవేణి పంచాయతీ సంగయ్యపేట తుక్కాపూర్ సంగయ్యపేట తుక్కాపూర్ పంచాయతీ కార్యదర్శులు గ్రామంలో తిరిగి గ్రామంలో సమస్యలను పరిశీలించారు ఈ కార్యక్రమంలో రంగంపేట సహకార సంఘం ఉపాధ్యక్షులు మోత్కు మల్లేశం, మాజీ సర్పంచ్ రమేష్, బి ఆర్ఎస్ నాయకులు బండి ఆంజనేయులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండి మల్లేశం గ్రామస్తులు వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ తక్షణమే విడుదల చేయాలి.

**ప్రజాతంత్ర విద్యార్థి సంఘం డిమాండ్.**

**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ నవంబర్ 03 (సందెల రాజు) :**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత కొన్ని సంవత్సరాలుగా డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్, ఫార్మసీ, ఎంబిబిఎస్ తదితర విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బాకాయిలు సుమారు 8600 కోట్ల రూపాయల వరకు బకాయిలుగా ఉన్నాయని, ప్రభుత్వం వెంటనే ఈ బాకాయిలను విడుదల చేయాలని ప్రజాతంత్ర విద్యార్థి సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కళ్ళి శివిన్ డిమాండ్ చేశారు. ఇది సంబంధించి సోమవారం ఒక ప్రకటనలో మాట్లాడుతూ, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా కళాశాలలు కూడా తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉన్నాయని తెలంగాణ రాష్ట్రం లోని ప్రైవేట్ ఇంజనీరింగ్, డిగ్రీ, పీజీ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం విడుదల చేయకపోవడం తో, విద్యార్థులు మరియు కళాశాలలు ఇబ్బందులు పడుతున్నాయని తెలిపారు. ప్రభుత్వం తక్షణమే 8600 కోట్ల రూపాయల బకాయిలను విడుదల చేయాలని, బడ్జెట్ లో సరిపడా నిధులు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు.

# డయల్ యువర్ ఎస్పీ కార్యక్రమానికి ప్రజల అనూహ్య స్పందన



**నేటి సాక్షి నారాయణపేట, నవంబర్ 3 :** నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఈరోజు నారాయణపేట జిల్లా ఎస్పీ శ్రీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన "డయల్ యువర్ ఎస్పీ" కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభించింది. మొత్తం 17 మంది ప్రజలు ఫోన్ల ద్వారా ఎస్పీ గారిని నేరుగా సంప్రదించి, వివిధ సమస్యలు, ఫిర్యాదులు, సలహాలు మరియు సూచనలు అందించారు.వచ్చిన కాల్స్ లో ఎక్కువగా భూ తగాదాలకు సంబంధించినవి కాగా మరియు ట్రాఫిక్ సమస్యలు, రాత్రిపూట పెట్రోలింగ్ పెంచాలని, గంజాయి పై ఉక్కు పాదం మోపాలని, ఆరుబయట మద్యం సేవించటం ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయని, రోడ్లపై వాహనాలను పార్కింగ్ చేస్తున్నారని అట్టి ఫిర్యాదులను ఎస్పీ గారు విని వాటినీ చట్ట ప్రకారం తప్పకుండా పరిష్కరిస్తామని వెంటనే సంబంధిత అధికారులకు స్వయంగా తెలియచేసి, అట్టి సమస్యలను సంబంధిత అధికారులు దర్యాప్తు చేస్తూ వాటిని పరిష్కరిస్తూ ఎస్పీ కార్యాలయానికి రిపోర్టు పంపాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. అలాగే, కొన్ని సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకున్నారు.డయల్ యువర్ ఎస్పీ కార్యక్రమం ద్వారా ప్రజలకు పోలీస్ వ్యవస్థకు మరింత చేరువ అవ్వడానికి అవకాశం కలుగుతోందని, ప్రజల నమ్మకం పెరుగుతోందని ఎస్పీ గారు తెలిపారు.జిల్లా ప్రజలు ఏవైనా సమస్యలు, ఫిర్యాదులు ఉంటే నేరుగా పోలీస్ అధికారులను సంప్రదించవచ్చని, పారదర్శకంగా పని చేయడం పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని ఎస్పీ పేర్కొన్నారు.

# యూరియా కోసం బారులు



# తీరిన రైతులు..

**అధికారుల తీరుపై ఆగ్రహం - ఏవో ను నిలదీసిన రైతులు**

**నేటి సాక్షి మహబూబాబా ద్ నర్సింహులపేట (బి. ఆర్. నాయక్) నవంబర్ 3 :** నరసింహుల పేట మండల కేంద్రంలో రైతు వేదిక దగ్గర రైతులు ఆందోళన కాంగ్రెస్ పాలనలో రైతులు ఒక్క యూరియా బస్తా కోసం అష్టకష్టాలు పడుతున్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యంపై అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద సోమవారం యూరియా కూపన్లు కోసం రైతుల బారులు తీరారు. ప్రైవేట్ దుకాణాల్లో యూరియా బస్తాలు వచ్చాయన్న సమాచారంతో రైతులు అక్కడికి చేరుకున్నారు. దీంతో రైతులు ఎక్కువగా రావడంతో తోపులాట చోటు చేసుకుంది.పలువురికి కూపన్లు అందించడంతో యూరియా అందని రైతులు నిస్సాయంగా వెనుదిరిగాడు. కూపన్లు ఇవ్వడం అయిపోవడంతో రైతులకు ఎలాంటి సమాధానం చెప్పకుండా అధికారులు అక్కడ నుండి వెళ్లిపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేసిన రైతులు ఏఈవోలతో వాగ్వివాదానికి దిగారు. కాగా, యూరియా కొరత లేదని మరోవైపు అధికారులు పేర్కొనడం గమనార్హం.